PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 268 | విజయవాడ, శుక్రవారం 3 మే 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 3 May 2024 | Rs

ఎన్నికల్లో నిరుద్యోగ ఎజెండా

- పదేళ్ల మోడీ పాలనలో అన్‌ఎంప్లాయిమెంట్ గ్రాఫ్ పైపైకి
- ప్రభుత్వ ఉద్యోగాలకు కోత
- భర్తీ నిలిపివేత

4

ఒక్క పరుగుతో సన్‌రైజర్స్ గెలుపు

- చివరి బంతికి ఓడిన రాజస్తాన్
- భువనేశ్వర్ మ్యాజిక్ బౌలింగ్

8

పింఛను కోసం వెళ్తే ప్రాణాలు పోయాయి

• బ్యాంకుల ముందు పడిగాపులు • వడగాడ్పులకు ఉక్కిరి బిక్కిరి

ప్రజాశక్తి- యంత్రాంగం

- చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం కార్వేటినగరం మండలం పద్మ సరస్సు గిరిజన కాలనీకి చెందిన గోపాలయ్య (68) మామిడి తోటకు కాపలా ఉంటున్నారు. పింఛను డబ్బుల కోసం గ్రామంలోకి వస్తూ ఎండవేడికి తాళలేక మార్గమధ్యంలో పడిపోయారు. ఆ చుట్టుపక్కల జనసంచారం లేకపోవడంతో దీన్ని వెంటనే గుర్తించలేదు. దీంతో, ఆయన ప్రాణాలు కోల్పోయారు.

- అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం కాకుళాపురం గ్రామం పిచ్చిగుంటపల్లెకు చెందిన ముద్రగడ సుబ్బన్న (80) పింఛను డబ్బుల కోసం రాయచోటిలోని కెనరా బ్యాంకుకు వెళ్లారు. బ్యాంకు ఎదుట నిలబడి ఉన్న ఆయన వడదెబ్బకు గురై స్పృహ తప్పిపడిపోయారు. స్థానికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో సుబ్బన్న మృతి చెందారు.
- ఏలూరు జిల్లా ముసునూరు మండలం చింతలవల్లి గ్రామానికి చెందిన పల్లిపాము చెంచయ్య (85) పింఛను సొమ్ము తీసుకోవడానికి బ్యాంకుకు వస్తుండడగా వడగాల్పులకు రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయమైంది. స్థానికులు ఆయనను సమీప ఆర్ఎంపి వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించారు.

అల్లూరి జిల్లా హుకుంపేటలోని బ్యాంక్ ఆఫ్ బరోడాలో పింఛనుదారులు

ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే! పింఛను కోసం బ్యాంకుల వద్దకు వెళ్లిన లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇద్దరు మృతి చెందగా, ఎందరో ప్రాణల మీదకు తెచ్చుకున్నారు. మరోవైపు గురువారం సాయంత్రం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63,31,470 (96.67శాతం) మందికి పింఛన్లు అందించినట్లు అధికారులు ప్రకటించారు. పింఛన్ల పంపిణీ సందర్భంగా అనేకచోట్ల బ్యాంకులు ముందు లబ్ధిదారులు బారులు తీరికనిపించారు. ఎన్‌టిఆర్ జిల్లా మైలవరంలో కొందరికి డబ్బులు జమకాలేదు. డబ్బులు విత్‌డ్రా చేసుకోవడానికి వచ్చి క్యూలైన్లో తన వంతు వచ్చే వరకూ వేచి చూసిన తర్వాత బ్యాంకు సిబ్బంది ద్వారా ఈ విషయం తెలుసుకొని ఆవేదనతో వెనుదిగిరారు. తూర్పుగోదావరి జిల్లా రౌతులపూడిలోని సెంట్రల్ బ్యాంకు వద్ద వృద్ధులు బ్యాంకు బయట మెట్లపై కూర్చొని పడిగాపులు కాశారు. ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో ఏ బ్యాంకులో చూసినా వృద్ధులే ఎక్కువగా కనిపించారు. బ్యాంక్ అధికారులు వృద్ధుల పింఛను డబ్బులు ఇచ్చేందుకు ప్రాధాన్యత ఇచ్చారు. వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు బ్యాంకుల వద్ద పడిగాపులు కాశారు.

కొండ కోనలు దాటుకుని...

పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో ఇరవై కిలోమీటర్ల దూరంలో ఉన్న గిరిశిఖర గ్రామాల నుంచి పింఛను డబ్బుల కోసం మండల కేంద్రంలోని బ్యాంకులకు రావడానికి పింఛనుదారులు అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. ఉదయం 8 గంటల నుంచే వృద్ధులు, వితంతువులు మండుటెండలో బారులు తీరారు. రామభద్రపురం మండల కేంద్రంతో పాటు ఆరికతోట, కొట్టక్కిల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. సాలూరు మండలం మామిడిపల్లిలో కొందరి అకౌంట్లలో డబ్బులు పడకపోవడంతో నిరాశతో వెనుతిరిగారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్రాంచుకు సుమారు వంద గ్రామాలకు చెందిన వారు రావడంతో బ్యాంకు ఆవరణంతా కిక్కిరిసింది. బ్యాంకులో సరిపడా సిబ్బంది లేక చెల్లింపుల్లో జాప్యం జరిగింది. ఆకలికి, ఎండ వేడికి తాళలేక వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 15 కిలోమీటర్ల దూరం నుంచి ఆటోలో వచ్చి ఉదయం తొమ్మిది గంటల నుంచి బ్యాంకు వద్ద నిరీక్షించామని, ఎండ వేడికి తీవ్ర ఇబ్బంది పడ్డామని చింతూరు మండలం సూరన్నగొంది గ్రామానికి చెందిన సోడి బుచ్చమ్మ, కట్టం పెద్ద సీతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. రంపచోడవరం యూనియన్ బ్యాంకుకు, డుంబ్రిగుడలోని యూనియన్ బ్యాంకుకు, కించుమండలోని స్టేట్ బ్యాంకుకు పెద్ద సంఖ్యలో పింఛనుదారులు సుమారు 20 నుంచి 30 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చారు. . ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలంలో మారుమూల గిరిజన ప్రాంతాలైన దండిపూడి, అలివేరు, ముంజులూరు, దొరమామిడి, చిన్నజీడిపూడి, కామవరం, పులిరామన్నగూడెం, సీతప్పగూడెం వంటి గ్రామాల వృద్ధులు కూడా పింఛను కోసం కిలోమీటర్ల కొద్దీ వెళ్లాల్సివచ్చింది.

కస్టమర్ ఛార్జీల పేరుతో కోత

అక్కడక్కడ ఖాతాల్లో డబ్బులు పడలేదని బ్యాంకు సిబ్బంది చెప్పడంతో సచివాలయాలకు వెళ్లి ఏ ఖాతాలో పడిందోనని తెలుసుకున్నారు. కొన్ని చోట్ల వాడుకలో లేని ఖాతాలను పునరుద్ధరించాల్సివచ్చింది. దీనికి బ్యాంకు సిబ్బంది కస్టమర్ చార్జీల పేరుతో మూడొందల నుంచి ఐదొందలు వసూలు చేశారు.

సిబ్బందితో కలిసి మీడియాతో మాట్లాడుతున్న ఆప్ నేత స్వాతి

ఢిల్లీ మహిళా కమిషన్‌పై కక్ష సాధింపు

- 223 మందిని తొలగిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ ఉత్తర్వులు

న్యూఢిల్లీ : ఢిల్లీ మహిళా కమిషన్ (డిసిడబ్ల్యు)లో కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ తొలగించి మొత్తంగా మహిళా కమిషన్ కార్యాలయానికే తాళాలు వేయాలని లెఫ్టినెంట్ గవర్నర్ యత్నిస్తున్నారని ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్, ఆప్ రాజ్యసభ ఎంపి స్వాతి మలివాల్ విమర్శించారు. "ఈ వ్యక్తులు ఎందుకు ఇలా చేయాలనుకుంటున్నారు? ప్రజల స్వేదం, రక్తంతో ఈ సంస్థ రూపుదిద్దుకుంది. ఈ సిబ్బందికి రక్షణ, భద్రత కల్పించాల్సింది పోయి దీనిని మూసేయాలని చూస్తున్నారు. " కావాలంటే నన్ను జైల్లో పెట్టండి, అంతేకానీ మహిళలను అణగదొక్కద్దు." అని స్వాతి మలివాల్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. మహిళా కమిషన్‌లో మొత్తంగా 90మంది సిబ్బంది వున్నారు. వారిలో కేవలం ఎనిమిది మందినే ప్రభుత్వం ఇచ్చింది. మిగిలిన వారందరూ మూడేసి మాసాల చొప్పున కాంట్రాక్టుపై వున్నారు. మహిళా కమిషన్‌లో కాంట్రాక్ట్ సిబ్బంది అందరినీ తొలగించాలంటూ లెఫ్టినెంట్ గవర్నర్ ఒక తుగ్లక్ ఆదేశం జారీ చేశారని ఆమె ఆ పోస్టులో పేర్కొన్నారు. తక్షణమే అమల్లోకి వచ్చేలా ఢిల్లీ మహిళా కమిషన్‌లోని 223మంది ఉద్యోగులను తొలగించాలంటూ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా గురువారం ఏకపక్షంగా ఆదేశాలు జారీ చేశారు. లెఫ్టినెంట్ గవర్నరు తానే సర్వ స్వతంత్రుడిని అన్నటుగా వ్యవహరిస్తున్నారు. విధి విధానాలను తుంగలో తొక్కారని ఆమె విమర్శించారు.

లైంగిక వేధింపుల కేసులో బెంగాల్ గవర్నర్

- రాజ్‌భవన్ ఉద్యోగిని ఫిర్యాదు

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ గవర్నర్ సివి ఆనంద బోస్ లైంగిక వేధింపుల కేసులో ఇరుక్కున్నారు. గవర్నరు తనను లైంగికంగా వేధించినట్లు రాజ్‌భవన్‌లో పని చేస్తున్న ఉద్యోగిని కోల్‌కతాలోని హేర్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో ప్రధాని మోడీ శుక్రవారం ఎన్నికల పర్యటనకు రానున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం ప్రకారం బాధిత మహిళ 2019 నుంచి రాజ్‌భవన్‌లో కాంట్రాక్టు ఉద్యోగిగా పని చేస్తోంది. రెండు సందర్భాల్లో గవర్నర్ ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. గత నెల 24న గవర్నర్ ముందుకు వెళ్ళినప్పుడు లైంగికంగా వేధించారని, మళ్లీ గురువారం కూడా ఇదే పరిస్థితులు ఎదురుకావడంతో ఆమె తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసుల్ని ఆశ్రయించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 361 ప్రకారం క్రిమినల్ ప్రొసీడింగ్‌ల నుంచి గవర్నర్‌కు మినహాయింపు ఉండటంతో ఈ అంశంపై న్యాయపరమైన అభిప్రాయం తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. మాజీ బ్యూరోక్రాట్ అయిన బోస్ గత ఏడాది నవంబర్‌లో పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమితులయ్యారు. తనపై వచ్చిన ఆరోపణలు ఓ కట్టు కథ అని కొట్టిపారేశారు. ఎవరైనా తనను అవమానపర్చడం ద్వారా ఎన్నికల లబ్ధి పొందాలనుకుంటే దేవుడు వారిని ఆశీర్వదిస్తాడు అని వ్యాఖ్యానించారు.

మోడీని గద్దె దింపాలి

- టిడిపి, వైసిపిలను ఓడించాలి
- ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి
- మంగళగిరి రోడ్‌షోలో రామకృష్ణ, మధు

రోడ్‌షోలో పాల్గొన్న రామకృష్ణ, మధు, అభ్యర్థులు, నాయకులు

ప్రజాశక్తి- మంగళగిరి (గుంటూరు జిల్లా)

కేంద్రంలో మతోన్మాద బిజెపిని, రాష్ట్రంలో టిడిపి కూటమిని, వైసిపిని ఓడించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధు పిలుపునిచ్చారు. ఇండియా వేదిక తరపున పోటీ చేస్తున్న గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్, మంగళగిరి అసెంబ్లీ సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావులను గెలిపించాలని కోరుతూ మంగళగిరిలో గురువారం రాత్రి రోడ్ షో నిర్వహించారు. మంగళగిరి ప్రభుత్వాస్పత్రి నుంచి ప్రారంభమైన ఈ రోడ్ షో ద్వారకా నగర్, వడ్లపూడి సెంటర్, మిద్ది సెంటర్ మీదగా పాత కూరగాయల మార్కెట్ వద్దగల గాంధీ విగ్రహం వరకు నిర్వహించారు. తీన్మార్, ప్రజానాట్యమండలి కళాకారుల వాయిద్యాల పాటలతో, ఎర్రజెండా రెపరెపలాడుతూ రోడ్ షో సాగింది. గాంధీ బొమ్మ సెంటర్లో జరిగిన సభలో రామకృష్ణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ 2014 ఎన్నికల్లో దేశ ప్రజలకు అనేక వాగ్దానాలు చేశారని, అధికారంలోకి వచ్చాక ఒక్క హామీనీ అమలు చేయలేదని వివరించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారని, కొత్తగా ఉద్యోగాలు ఇవ్వకపోగా, పరిశ్రమలను మూసివేసి ఉన్న ఉద్యోగులను తొలగించారని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించకపోగా విపరీతంగా పెంచారని అన్నారు. ప్రజలపై పన్నుల భారం మోపారని తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి గెలవాలని మోడీ చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదని, విభజన హామీల్లో ఒక్కటీ అమలు చేయలేదని తెలిపారు. ఎన్నికల్లో టిడిపి, వైసిపి వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ అభ్యర్థులను రంగంలోకి దించాయన్నారు. వీళ్లంతా ఏనాడూ ప్రజల కోసం పనిచేసిన వారు కాదని తెలిపారు. అలాంటి పార్టీలను ఓడించాలని, ఇండియా వేదిక తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పి మధు మాట్లాడుతూ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బిజెపితో

మిగతా2లో

నిప్పుల కొలిమిలా రాష్ట్రం

- మార్కాపురంలో 47.1 డిగ్రీలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

భానుడి భగభగలతో రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. ప్రకాశం జిల్లా మార్కాపురంలో గురువారం రికార్డుస్థాయిలో 47.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మూడేళ్లలో రాష్ట్రంలోనే ఇదే గరిష్ట ఉష్ణోగ్రత కావడం విశేషం. నంద్యాల జిల్లా బనగానపల్లెలో 46.7, నెల్లూరు జిల్లా వేపివాపి అక్కమాంబపురంలో 46.6, చిత్తూరు జిల్లా తవణంపల్లె, కడప జిల్లా జమ్మలమడుగులో 46.4, అనంతపురం జిల్లా తెరన్నపల్లి, కర్నూలు జిల్లా గూడూరు, పల్నాడు జిల్లా విజయపురిలో 45.3, తిరుపతి జిల్లా చియ్యవరంలో 44.8, ఎన్‌టిఆర్ జిల్లా చిలకల్లులో 44.6 డిగ్రీల చొప్పున గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 33 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 188 మండలాల్లో వడగాడ్పులు వీచాయి. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం పరిధిలో 28 మండలాల్లో శుక్రవారం తీవ్ర వడగాడ్పులు వీచేవీలుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ఈ నేరం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలదే

- ల్యాండ్ టైట్లింగ్ యాక్టుపై వి శ్రీనివాసరావు
- బిజెపి సూచన మేరకే జగన్ ఆమోదం
- కమలాన్ని నెత్తినెత్తుకున్న చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రమాదకరమైన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట తీసుకొచ్చిన నేరం కేంద్రంలోని, రాష్ట్రంలోని ఉన్న వైసిపి, టిడిపిలదేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. ఈ చట్టంతో భూములపై సొంత హక్కులు ప్రశ్నార్ధకం అవుతాయని, తాత ముత్తాతల రికార్డులు చూపించి నిరూపించుకోకపోతే భూములను పెండింగ్‌లో పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తనను కలిసిన మీడియాతో శ్రీనివాసరావు మాట్లాడారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్టుతో భూములు లాగేసుకుంటారని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారని, ఆ చట్టాన్ని తీసుకొచ్చిన బిజెపితో కలిసి ఎందుకు ఎన్నికల్లోకి వెళుతున్నారో చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలోని నీతి అయోగ్ తయారు చేసిన ఈ చట్టాన్ని అన్ని రాష్ట్రాలకు పంపించి ఆమోదించాలని కోరితే జగన్మోహన్‌రెడ్డి గులాంగిరీ చేస్తూ అసెంబ్లీలో వెంటనే ఆమోదించి పంపించారని తెలిపారు. ఈ చట్టానికి బాధితులు ప్రజలయితే బిజెపి, వైసిపి నాయకులు నేరస్తులేనని తెలిపారు. బిజెపిని పట్టుకుని వేలాడుతున్న చంద్రబాబు దీనిపై కేంద్రాన్ని ఎందుకు అడగడం లేదో చెప్పాలని కోరారు. రాష్ట్ర విభజన అనంతరం ఐదేళ్లు టిడిపి, ఐదేళ్లు వైసిపి అధికారంలో ఉన్నాయని, ఈ పదేళ్లలో ఏమి చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. అమరావతి కడగండ్ల దుస్థితికి ఎవరు కారణమో చెప్పాలని అన్నారు. రాజధాని లేకుండా చేసిన ఘనత చంద్రబాబుది అయితే మూడు రాజధానుల పేరు చెప్పి ఎక్కడా అభివృద్ధి చేయని ఘనత జగన్మోహన్‌రెడ్డిదని

మిగతా2లో



అమెరికా యూనివర్శిటీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు, మోహరించిన పోలీసులు

గాజా సంఘీభావ శిబిరాలపై ఉక్కుపాదం

వందలాది మంది విద్యార్థులు, ప్రొఫెసర్ల అరెస్టు

కాలిఫోర్నియా వర్సిటీ కేంపస్‌లో పోలీసుల క్రౌర్యం

లాస్‌ఏంజెల్స్ : గాజాకు సంఘీభావంగా అమెరికాలోని డజనుకుపైగా విశ్వవిద్యాలయాల్లో గుడారాలు వేసుకుని గత రెండు వారాలుగా శాంతియుతంగా ఉద్యమిస్తున్న విద్యార్థులపై బైడెన్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. మొన్న కొలంబియా యూనివర్సిటీ, నిన్న న్యూయార్క్ యూనివర్సిటీ సిటీ కాలేజి, నేడు కాలిఫోర్నియా యూనివర్సిటీతో సహా పలు వర్శిటీ కేంపస్‌లపై పోలీసులు దాడి చేసి వందలాది మంది విద్యార్థులను, ప్రొఫెసర్లను, అకడమిక్ కమ్యూనిటీ సిబ్బందిని అరెస్టు చేశారు. కొంత మందిని యూనివర్సిటీ యాజమాన్యాలు సస్పెండ్ చేశాయి. కేంపస్‌లలో పూర్తి లాక్‌డౌన్ ప్రకటించాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకే యూనివర్సిటీ

మిగతా2లో

నిర్వాసితులు బిచ్చమెత్తుకోవాలా?

• జనం నెత్తిన పోలవరం సెస్ • పవన్‌కల్యాణ్ ప్రతిపాదన హానికరం

గిరిపుత్ర

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణ చట్టం (విభజన చట్టం) సెక్షన్ 90(1) ప్రకారం పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించబడింది కనుక అన్ని విధాలా దాని నిర్మాణ బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నది నిర్వివాదాంశం. అయినప్పటికీ నిర్వాసితుల పునరావాసం, పరిహారం చెల్లించడం కోసం రాష్ట్ర ప్రజలపై రూ.33 వేల కోట్ల సెస్సు విధిస్తామని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఓ ఘనకార్యంలా ప్రతిపాదించడంపై ప్రజల్లో తీవ్రమైన చర్చ జరుగుతోంది. కేంద్రం నుంచి రాష్ట్రానికి చట్టబద్ధంగా రావాల్సిన హక్కులను, పొందాల్సిన నిధులను సాధించుకోవాల్సింది పోయి కేంద్ర బిజెపి పాలకులకు లొంగిపోవడం దారుణం.

జాతీయ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రజలపై సెస్సా?

పోలవరం ప్రాజెక్టు పునరావాస పునర్నిర్మాణ వ్యయంతోసహా మొత్తం నిర్మాణానికయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరించాలి. కానీ గత పదేళ్లుగా బిజెపి ప్రభుత్వం రూపాయి విదల్చడంలేదు. అంతేగాక తొలుత టిడిపి, అటుతరువాత వైసిపి రెండు ప్రభుత్వాలూ డ్యామ్ నిర్మాణం గురించి తప్ప నిర్వాసితులఓను పూర్తిగా గాలికొదిలేశారు. పోలవారం అంటూ ప్రతి వారం సమీక్షించిన చంద్రబాబు డ్యాం గురించేతప్ప పునరావాసం ఊసెత్తలేదు. నిర్వాసితులకు 2019 ఎన్నికల్లో ఎన్నో హామీలిచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి గద్దెనెక్కాక కేంద్రం నిధులిస్తే మీకు చెల్లిస్తాను అని చేతులెత్తేశారు. ఏతావాతా తేలేదేమంటే కాంట్రాక్టర్లకు త్వరగా డబ్బు చెల్లించాలన్నదే ఇద్దరు ముఖ్యమంత్రుల యావ తప్ప నిర్వాసితులు వారికి పట్టలేదు. ఇద్దరూ ఇంత హడావుడి చేసినా డ్యాం నిర్మాణం మాత్రం ప్రమాదంలో పడింది. వరదలొస్తే గ్రామాలకు గ్రామాలు గోదాట్లో నెలల తరబడి మునిగిపోయిన దుస్థితి నెలకొంది. పునరావాస కాలనీలు సైతం వరదకే మునిగిపోయాయంటే నిజంగా డ్యాం పూర్తయ్యాక ఇలాంటి వరదలొస్తే ఎవరైనా మిగుల్తారా అనిపిస్తుంది. తప్పులతడకల కాంటూరు లెక్కలతో పాలకులు జనాన్ని నిలువునా ముంచేశారు. కాంట్రాక్టర్లకు కేంద్రప్రభుత్వం నుండి డబ్బు చెల్లించి, సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు రాష్ట్ర ప్రజల నుండి సెస్ వసూలు చేసి చెల్లిస్తామనడం ఎవరిని కాపాడడానికి? కేంద్ర ఖజానానుండి రాబట్టకుండా జనాన్ని బాదడమేమిటి?

బిచ్చమెత్తి పునరావాసమా?

తమ సర్వస్వాన్ని త్యాగం చేస్తున్న నిర్వాసితులకు తొలుత పూర్తిస్థాయి పరిహారం చెల్లించి పునరావాసం కల్పించాకే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలన్నది అంతర్జాతీయ నీతి సూత్రం. కానీ జనసేనాని అందుకు జనంపైన సెస్ విధిస్తామనీ, అంతేగాక అవసరమైతే బిచ్చమెత్తి(క్రౌడ్ ఫండింగ్) నిధులు సేకరిస్తామని చెప్పడం సిగ్గుచేటు. ఇది రాష్ట్రానికి జీవధారగా చెప్పబడే పోలవరం ప్రాజెక్టు కోసం మహోన్నత త్యాగం చేస్తున్న నిర్వాసితులను అవమానించడమే! సెస్ రూపంలో రూ.33 వేల కోట్ల వసూలు సాధ్యమేనా? ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్ 2022-23లో ఖజానాకు వచ్చిన రాష్ట్ర సొంత పన్ను ఆదాయం రూ.78,08,901 కోట్లు. అంటే రాష్ట్రం ప్రభుత్వం విధించే అన్ని రకాల పన్నుల ద్వారా ఏడాదిలో వచ్చిన మొత్తమది. అలాంటిది కేవలం సెస్ రూపంలో ఆరు నెలల్లోనే అంత భారీ మొత్తాన్ని వసూలు చేయడం సాధ్యమా? అది కూడా జనం కొనే ఒక్కో వస్తువు మీద (కొనే ప్రతి రూపాయి మీద కాదట) కేవలం ఒక్క పైసా మాత్రమే సెస్‌గా! ఎంత హాస్యాస్పదం? ఎంతో అనుభవజ్ఞుడిగా పేర్కొనబడే చంద్రబాబు నాయుడు ఈ ప్రతిపాదనపై నోరు మెదపలేదెందుకా అని జనం ముక్కున వేలేసుకుంటున్నారు. మాటాడితే దత్తపుత్రుడని విమర్శించే జగన్‌మోహన్‌రెడ్డికి ఇది ఎందుకు తప్పనిపించడం లేదో మరి! వీరందరికీ నిర్వాసితులంటే లెక్కలేదు... బిజెపి అంటే వల్లమాలిన భయం. అసలు సంగతి ఇదే!

పోలవరం నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ చట్టం(2013) ప్రకారం అన్ని సౌకర్యాలతో పునరావాసం కల్పించాకే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలి. కేంద్ర ప్రభుత్వమే నిధులు చెల్లించాలి తప్ప ప్రజల నుండి సెస్సు వసూలు చేస్తాం, బిచ్చమెత్తి పరిహారం చెల్లిస్తాం అన్న జనసేన అధినేత ప్రతిపాదనను ప్రజలు నిర్ద్వందంగా తిరస్కరిస్తారు. నిర్వాసితుల పక్షాన మరింత పట్టుదలగా బలమైన ఉద్యమాలు నిర్మించి పూర్తి పరిహారం, పునరావాసం సాధించుకోవాలి. తద్వారానే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సుగమం కాగలదు.

96.67 శాతం పింఛను పంపిణీ పూర్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో తొలి రెండు రోజుల్లో 96.67 శాతం పింఛను పంపిణీ పూర్తయిందని, గురువారం సాయంత్రం వరకు మొత్తం 63,31,470 మందికి పింఛను అందించామని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ వెల్లడించారు. మే ఒకటినే డైరెక్టు బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) ద్వారా 48,17,718 మందికి పింఛను పంపిణీ జరిగిందని, వీరందరికీ నేరుగా నగదును బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఇక 15,13,752 మందికి ఇంటి వద్దే పంపిణీ చేశామని, మిగిలిన వారందరికీ మే 4 లోపు పంపిణీ పూర్తి చేస్తామని ఆయన వివరించారు. డిబిటిలో 74,399 మందికి నగదు ట్రాన్స్‌ఫర్ కాలేదని, వారందరికీ ఇళ్లవద్దే పంపిణీ ఉంటుందని తెలిపారు. పింఛన్లకు సంబంధించి ప్రభుత్వం మొత్తం రూ.1,954.39 కోట్లను విడుదల చేసిందని వెల్లడించారు.

ఆశలకు అనుగుణంగా మానిఫెస్టో

- కూటమి నేతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజల ఆశలకు అనుగుణంగా మానిఫెస్టో ఉందనికూటమి నేతలు అన్నారు. ప్రజాగళం మానిఫెస్టోను నూటికి నూరుశాతం అమలు చేస్తామని చెప్పారు. టిడిపి కార్యాలయంలో టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, బిజెపి అధికార ప్రతినిధి లంకా దినకర్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శివశంకర్ గురువారం విలేకరులతో మాట్లాడుతూ బాబు ష్యూరిటీకి మోడీ గ్యారెంటీ తోడుగా ఉందన్నారు. ఈ నెల 8వ తేదిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విజయవాడలో నిర్వహించనున్న రోడ్‌షో కార్యక్రమంపై కూటమి నేతలు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ఎన్నికల వ్యవహారాల ఇన్‌చార్జి సిద్ధార్ధనాథ్ సింగ్, టిడిపి నేతలు వర్ల రామయ్య, నెట్టెం రఘురాం, కేశినేని చిన్ని, గద్దె రామ్మోహన్, కొనకళ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

దొంగ నోట్లు, గోల్డ్ కాయిన్స్ స్వాధీనం

ప్రజాశక్తి - ఆనందపురం (విశాఖపట్నం)

రూ.50 లక్షల దొంగనోట్లు, గోల్డ్ కాయిన్స్‌ను విశాఖలోని భీమిలి క్రాస్‌రోడ్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఫేక్ కరెన్సీ రవాణా జరుగుతుందని అందిన సమాచారం మేరకు ఆనందపురం సిఐ టివి.తిరుపతిరావు పోలీసు సిబ్బందితో కలిసి భీమిలి చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు.

తగరపువలస నుంచి విశాఖపట్నం వైపుగా వెళ్తున్న కారు డ్రైవరు పోలీసులను చూపి కారును వెనక్కి మళ్లించేందుకు ప్రయత్నించారు. గమనించిన పోలీసులు కారును వెంబడించి పట్టుకున్నారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. కారులోని ఫేక్ కరెన్సీ, ఫేక్ గోల్డ్ కాయిన్స్, రెండు కత్తులు, ఒక రాడ్డును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు పట్టుబడ్డ వారిలో హేమచంద్రరావు, సునీల్, హరి శ్రీను, హేమంత్ కుమార్, ఎం.సుబ్బారెడ్డి, ధనాల శ్రీనివాస్ ఉన్నారు.

మోడీని గద్దె దింపాలి

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని టిడిపి ప్రత్యక్షంగా, వైసిపి పరోక్షంగా పొత్తుపెట్టుకున్నాయని తెలిపారు. ఇక్కడ ఈ రెండు పార్టీల వారు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటారని, ఢిల్లీకి వెళ్లేసరికి మోడీకి విధేయులుగా చంద్రబాబు, జగన్ ఉంటున్నారని అన్నారు. ఎలాంటి అవినీతిలేని ఢిల్లీ ముఖ్యమంత్రిని మద్యం కుంభకోణం పేరుతో అరెస్ట్ చేసి జైలుకు పంపడం దారుణమని తెలిపారు. ఇద్దరు ముఖ్యమంత్రులను, శాస్త్రవేత్తలను, ప్రశ్నించే వారందరిని ప్రధాని మోడీ జైల్లో పెట్టించారని విమర్శించారు. చంద్రబాబును మోడీయే అరెస్టు చేయించారన్నారు. అలాంటి వ్యక్తితో నేడు చంద్రబాబు జతకట్టడం సిగ్గు చేటన్నారు. చేనేత కార్మికుల కోసం పోరాడుతున్నది కమ్యూనిస్టులేనని వివరించారు. చేనేత కార్మికుల కోసం పనిచేయని వారి ఓట్లు అడగడం సిగ్గుచేటన్నారు. కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. గుంటూరు ఎంపి అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి జొన్నా శివశంకరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకుందాం

- దాచూరి ఆశయాలను కొనసాగిద్దాం : ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-బాపట్ల

దాచూరి ఆశయాలను కొనసాగిస్తూ.. ప్రభుత్వ విద్యా విధానాన్ని కాపాడుకుందామని ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు అన్నారు. యుటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు దాచూరి రామిరెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా బాపట్లలోని ఎంఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్లో స్మారకోపన్యాస సభ, రాష్ట్ర విద్యా సదస్సు గురువారం జరిగింది. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య, మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు. తొలుత రామిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ.. దాచూరి ఉద్యమ స్ఫూర్తి ఉపాధ్యాయ లోకానికి దిక్సూచి లాంటిదని అన్నారు. జోజయ్య మాట్లాడుతూ రామిరెడ్డి అంకిత భావాన్ని, సమయస్ఫూర్తిని, త్యాగనిరతిని కొనియాడారు. దాచూరితో తమకున్న అనుభవాలను తెలియజేశారు. సంఘం నిర్మాణంలో కీలకంగా వ్యవహరించి కార్యకర్తలను గుర్తించడం, తయారు చేయడంలో ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. వృత్తితోపాటు సమాజంతో కలిసి పని చేయాలని, అందుకు పనిచేసే చోటే నివాసం ఉండి సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా మనకు ఆదర్శనీయుడిగా ఉన్నారని తెలిపారు. నేటి తరం ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. రామిరెడ్డి పోరాట పటిమను గురించి ఎంవిఎస్.శర్మ తెలియజేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

జగన్ నేటి ఎన్నికల ప్రచార సభల షెడ్యూల్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారానికి సంబంధించిన ఎన్నికల ప్రచార సభల షెడ్యూల్‌ను పార్టీ ప్రధాన కార్యదర్శి తలశిల రఘురామ్ విడుదల చేశారు. మూడు నియోజకవర్గాల్లో సిఎం ప్రచారాన్ని నిర్వహించనున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు నరసాపురం పార్లమెంట్ పరిధిలోని నరసాపురం స్టీమర్ సెంటర్‌లో జరిగే ప్రచార సభలో పాల్గొంటారు.అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోని పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరు సెంటర్‌లో జరిగే సభలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని కనిగిరిలో పామురు బస్ స్టాండ్ సెంటర్లో జరిగే ప్రచార సభలో పాల్గొంటారు.

సూరి హత్య కేసులో భానుకిరణ్‌కు యావజ్జీవ ఖైదు

- సమర్ధించిన హైకోర్టు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మద్దెలచెర్వు సూరి హత్య కేసులో భానుకిరణ్‌కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. నాంపల్లి కోర్టు గతంలో విధించిన యావజ్జీవ కారాగార శిక్షను ఉన్నత న్యాయస్థానం సమర్థించింది. కింది కోర్టు తీర్పును సవాల్ చేస్తూ భానుకిరణ్ హైకోర్టులో చేసిన పిటిషన్‌పై హైకోర్టు గురువారం తీర్పు వెల్లడించింది. భానుకిరణ్ పిటిషన్‌ను కొట్టివేస్తూ.. యావజ్జీవ శిక్ష అమలుకు ఆదేశాలు జారీ చేసింది. 2011 జనవరి 4న హైదరాబాద్ సనత్‌నగర్‌లోని నవోదయ కాలనీలో రివాల్వర్‌తో సూరిని కాల్చి చంపగా.. 2018 డిసెంబర్‌లో భానుకిరణ్‌కు నాంపల్లి కోర్టు జీవితఖైదు విధించింది. పరిటాల రవి హత్య కేసులో నిందితుడిగా ఉన్న మద్దెలచెర్వు సూరి ప్రధాన అనుచరుడే భానుకిరణ్. జనవరి 4, 2011న సూరి.. భానుకిరణ్‌తో కలిసి సనత్‌గర్ వెళ్తుండగా.. వెనక సీట్లో ఉన్న భాను.. సూరిపైకి మూడు రౌండ్ల కాల్పులు జరిపి అక్కడ నుంచి పరారయ్యాడు.

కేంద్రం సిఫార్సులతోనే తెచ్చాం

- ల్యాండ్ టైటిల్‌యాక్ట్‌పై సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం సిఫార్సులతోనే రాష్ట్రంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను తీసుకువచ్చామనివైసిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన ఈ చట్టాన్ని విమర్శిస్తున్న టిడిపి. జనసేనలకు చిత్తశుద్ధి ఉంటే దీనిపై బిజెపిని నిలేయాలని సవాల్ చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మీద విపరీతంగా అబద్దాలను ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఆ చట్టం మీద అనుమానాలు ఉంటే బిజెపినుండే చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు నివృత్తి చేసుకోవాలి తప్ప వైసిపిపై దుష్ప్రచారం తగని అన్నారు. తెలుగుదేశం, జనసేనలు విడుదల చేసిన మేనిఫెస్టో పెద్ద అబద్దాల పుట్ట అని అన్నారు. కూటమి అన్ని సాధ్యం కాని హామీలనే ప్రకటించిందని అన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ప్రజలకు చేయగలిగినవి మాత్రమే మేనిఫెస్టోలో పెట్టారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను ఏమాత్రం అర్థం చేసుకోకుండా ఇష్టారాజ్యంగా హామీలను టిడిపి. జనసేనలు ప్రకటించాయని తెలిపారు. 2014లో రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ అని చెప్పి నిలువునా మోసం చేశారన్నారు. రాష్ట్రంలో వృద్దులకు ఇబ్బంది లేకుండా వలంటీర్ల ద్వారా అందుతున్న పెన్షన్లను అడ్డుకోవడంతో ఇపుడు బ్యాంకుల వద్ద పెన్షన్ లబ్ధి దారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు పొరపాటున అధికారంలోకి వస్తే ఎలాంటి నరకం ఉంటుందో ముందే కనపడుతోందని అన్నారు. వద్దులు, వికలాంగుల కష్టాలకు పూర్తి భాద్యత చంద్రబాబుదేనని విమర్శించారు. కూటమి మేనిఫెస్టోలో బిజెపి ఫోటోలు ఎందుకు లేవని, అదే బిజెపి సిక్కిం, అరుణాచలప్రదేశ్ రాష్ట్రాలలో కూటమితో కలిసి మేనిఫెస్టో ఎలా ఇచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు.

'జగన్ కోసం సిద్దం' ప్రచార రథాలు ప్రారంభం

జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంతో లబ్దిపొందిన లబ్దిదారులే స్టార్ క్యాంపెయినర్‌లుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహించేందుకు 'జగన్ కోసం సిద్ధం' ప్రచార రథాలను సజ్జల రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి ఈ ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు.

ముస్లిముల రిజర్వేషన్‌కు కోర్టులో పోరాడుతా

- కడప, విజయవాడల్లో హజ్‌హౌస్‌ను ఏర్పాటు చేస్తా : చంద్రబాబు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/రాయచోటి

తాము అధికారంలోకి వస్తే ఖరీదైన లాయర్లను పెట్టి ముస్లిముల రిజర్వేషన్ కోసం కోర్టులో పోరాటం చేస్తామని టిడిపి అధ్యక్షులు చంద్రబాబు తెలిపారు. మైనార్టీల రక్షణ బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కడప, విజయవాడల్లో హజ్‌హౌస్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి, కడప జిల్లా కేంద్రాల్లో గురువారం నిర్వహించిన ప్రజాగళంలో సభల్లో ఆయన ప్రసంగించారు. హజ్‌యాత్రకు వెళ్లే వారికి రూ.లక్ష చొప్పున అందిస్తామని తెలిపారు. దుల్హన్, రంజాన్‌తోఫా వంటి పథకాలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. రూ.100 కోట్లతో నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేసి, మైనార్టీ కార్పొరేషన్ కింద రూ.ఐదు లక్షలు వడ్డీలేని రుణాలు ఇస్తామన్నారు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచడమే తమ విధానమని తెలిపారు. అలా చేయకుండా బటన్ నొక్కుతున్నామని చెప్పడం సరికాదన్నారు. రాయచోటి, చిత్తూరు బైపాస్ రోడ్లలో రూ.200 కోట్ల విలువైన స్థలాలు కబ్జా చేశారని, రాయచోటి డ్రెయినేజీ పనుల పేరుతో రూ.200 కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. వైసిపి ఎంపి పి.మిధున్‌రెడ్డి పార్లమెంట్‌లో ఎన్‌ఆర్‌సి, సిఎఎ చట్టాలపై ఓటు వేశారని, ఇటువంటి నాయకులను నమ్మొద్దని కోరారు. రాయచోటి జిల్లా కేంద్రంగానే ఉంటుందని హామీ ఇచ్చారు. రాయచోటి నియోజకవర్గ పరిధిలోని వెలిగల్లు, శ్రీనివాసపురం, ఝరికోన రిజర్వాయర్లు పూర్తి చేస్తామన్నారు. చిన్నమండెంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి పాలిటెక్నికల్ కళాశాలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. వైఎస్ వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్ అవినాష్‌రెడ్డిని పక్కన బెట్టుకుని చిన్నపిల్లోడని జగన్ అంటున్నారని, చిన్నపిల్లోడిని బడికి పంపాలిగానీ, పార్లమెంట్‌కు పంపిస్తారా? అని ప్రశ్నించారు.

సిఎం సొంత జిల్లాలో కరువు ఉందని అధికారులు చెప్పినా జగన్ పట్టించుకోలేదన్నారు. రాష్ట్రాన్ని గంజాయి కేంద్రంగా మార్చారని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, మద్యం, విద్యుత్ బిల్లులు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకొస్తే బిపి, సుగర్ మందులకు ఇంటింటికీ ఉచితంగా సరఫరా చేస్తామని, ప్రతి మండల కేంద్రంలో జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రూ.1.50 లక్షల కోట్లతో బిసి సబ్‌ప్లాన్ తెస్తామని, 50 ఏళ్లకే బిసిలకు, మైనార్టీలకు పింఛను ఇస్తామన్నారు. చంద్రన్న బీమా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రాజపేట పార్లమెంట్ అధ్యక్షులు చమ్మర్తి జగన్మోహన్‌రాజు, పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

రాయచోటి సభలో మాట్లాడుతున్న చంద్రబాబు, హాజరైన జనం

నదులను అనుసంధానిస్తాం

- ఎపిలో అవినీతి, పేదరికం పెరిగింది : కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో, పార్వతీపురం రూరల్

దేశంలోని నదులను అనుసంధానిస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. రాష్ట్రంలో అవినీతి, పేదరికం పెరిగిందని విమర్శించారు. బిజెపి అరకు ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీతకు మద్దతుగా పార్వతీపురంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలోనూ, విశాఖ జిల్లా పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధి వేపగుంట మీనాక్షి కన్వెన్షన్ సెంటర్‌లో బిజెపి, టిడిపి, జనసేన కూటమి ఆధ్వర్యాన వివిధ రంగాలకు చెందిన వ్యక్తులతో నిర్వహించిన 'ఎలైట్ మీట్'లోనూ గురువారం ఆయన ప్రసంగించారు. నదుల అనుసంధానంతో సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ఎక్కువ కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అవలంభించిన అనాలోచిత విధానాల వల్ల దేశంలో సాగునీటి రంగం అంతగా అభివృద్ధి చెందలేదన్నారు. నీటి వనరులను సంరక్షించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, వర్షం నీటిని భూమిలో ఇంకించేందుకు, సముద్రాల్లో వృథాగా కలిసిపోతున్న వందల క్యూసెక్కుల నీటిని నదుల అనుసంధానం ద్వారా ఒడిసిపట్టేందుకు రాబోయే ఐదేళ్ల కాలంలో కృషి చేస్తామన్నారు. సంప్రదాయ ఇంధన వనరుల ఉత్పత్తిని వ్యవసాయ రంగానికి అనుసంధానించడం ద్వారా రైతుల పంటలకు అధిక విలువ కల్పించే అవకాశాలున్నాయని తెలిపారు. రాష్ట్రంలో జలవనరుల కొరత లేదన్నారు. సరైన ప్రణాళికలు లేకపోవడమే సమస్యని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరం పనులను ఆపేసిందని విమర్శించారు. రాష్ట్రంలోని జలవనరులపై ప్రభుత్వానికి సరైన ప్రణాళిక లేనందున 1,300 టిఎంసిల నీళ్లు వృథాగా సముద్రంలోకి పోతున్నాయన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి సరైన ప్రణాళిక లేదని విమర్శించారు. విశాఖ నుంచి రాయపూర్ వరకు నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డు జాతీయ రహదారి వల్ల విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లా ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు వస్తుందన్నారు. రాష్ట్రానికి జీవనాడియైన పోలవరం ప్రాజెక్టును రాజకీయ కారణాల వల్ల ఆలస్యం చేశారని, ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఇతర రాష్ట్రాలకూ మేలు చేకూరుతుందన్నారు. వ్యయంతో కూడిన ఇటువంటి పనులన్నీ చేయడానికి కేంద్రంలో బలమైన, స్థిరమైన ప్రభుత్వం అవసరమని పేర్కొన్నారు.

వడదెబ్బతో గర్భిణి మృతి

ప్రజాశక్తి -కే వి బి పురం (తిరుపతి జిల్లా)

వడదెబ్బతో గర్భిణీ మృతి చెందిన సంఘటన తిరుపతి జిల్లా కెవిబి పురం మండలంలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగయ్యగుంట పంచాయతీ పరిధిలోని తిమ్మినాయుడు గుంట గిరిజన కాలనీకి చెందిన ఎ.చెల్లమ్మ (29) ఎనిమిదో నెల గర్భవతి. ఎండలకు తట్టుకోలేక తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వాంతులు కావడంతో 108 సాయంతో శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. ఈతాకు తేవడం, చుట్టుపక్కల పొలాల్లో పనులకు వెళ్లడం వల్ల వడదెబ్బతో చెల్లమ్మ చనిపోయిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

గాజా సంఘీభావ శిబిరాలపై ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి

యాజమాన్యాలు ఈ దమనకాండకు పూనుకున్నాయనేది స్పష్టం. .విద్యార్థుల నిరసన శిబిరాలను పోలీసులు ధ్వంసం చేశారు. మాడిసన్‌లోని విస్కాన్సిన్ యూనివర్శిటీలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గత రెండు రోజుల్లో 400 మందిని అరెస్టు చేశారు. మన్‌హటన్‌లోని రెండు యూనివర్సిటీలపై పోలీసులు బుధవారం అర్ధ రాత్రి దాడి చేసి నానా బీభత్సం సృష్టించారు. కొలంబియా యూనివర్సిటీపై దాడి చేసిన 24 గంటల్లోనే మిగతా యూనివర్సిటీలపై పెద్దయెత్తున పోలీసులు విరుచుకుపడ్డారు. గేట్ల పై నుంచి దూకి,, పెప్పర్ స్ప్రేను ప్రయోగించి విద్యార్థులను ఈడ్చుకెళ్లారు. కొలంబియా వర్సిటీలో శిబిరాలను పోలీసులు తొలగించడంతో విద్యార్థులు నిచ్చెనల ద్వారా పైకెక్కి కేంపస్‌లోని హామిల్టన్ హాల్ రెండో అంతస్తును ఆక్రమించుకున్నారు. ఆ హాలుకు గాజాలో ఇజ్రాయిలీ దళాల చేతిలో హతుడైన బాలుని స్మృతి చిహ్నంగా హింద్ హాలు అని నామకరణం చేశారు. గాజాలోమారణ హోమం ఆపాలని, ఈ మారణ కాండతో ప్రమేయమున్న ఆయుధ కంపెనీల పరిశోధనలకు అమెరికన్ యూనివర్సిటీ నిధుల మళ్లింపును తక్షణమే నిలిపివేయాలన్న తమ డిమాండ్లపై చర్చల్లో యాజమాన్యం మోసపూరితంగా వ్యవహరించి నందుకు సమాధానమే ఈ హాలు ఆక్రమణ అని వారు ప్రకటించారు..సిటీ కాలేజీలోనూ పోలీసులకు విద్యార్థులు, ప్రొఫెసర్ల నుంచి గట్టి ప్రతిఘటన ఎదురైంది. విద్యార్థులపై దాడిని నిరసిస్తూ కేంపస్ వెలుపల పౌర సమాజం ప్రదర్శనలు నిర్వహించింది. న్యూయార్క్ సిటీ కాలేజీలో విద్యార్థులకు సంఘీభావంగా జరిగిన ప్రదర్శనలో నిర్వాహకులు మాట్లాడుతూ మిస్టర్ మేయర్ ఎరిక్ ఆడమ్స్ మీరు ఎంతగా నిర్బంధాన్ని ప్రయోగించినా పాలస్తీనాకు సంఘీభావంగా సాగిస్తున్న ఈ పోరాటాన్ని ఆపడం మీ తరం కాదు అని హెచ్చరించారు. మేడే రోజున అమెరికాలోని చాలా నగరాల్లో కార్మికులు వీధుల్లోకి వచ్చి గాజాకు సంఘీభావం ప్రకటించారు.. మరో వైపు కాలిఫోర్నియా, లాస్ ఏంజెల్స్ యూనివర్సిటీల్లో యూదు దురహంకారులు కొందరు ఎదురు దాడికి దిగారు.

గాజాకు సంఘీభావం తెలుపుతున్న విద్యార్థులపై కర్రలతో దాడి చేశారు. బాణ సంచాలను విసిరారు. ఈ దాడిలో కొందరు విద్యార్థులకు గాయాలయ్యాయి. గతంలో ఎన్నడూ ఇటువంటి పరిస్థితులను చూడలేదని పలువురు వ్యాఖ్యానించారు. కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్, లాస్‌ఏంజెల్స్ మేయర్ కరేన్ బాస్‌లిరువురూ ఈ సంఘటనలపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అమెరికా యూనివర్సిటీల్లో మొదలైన ఈ గాజా సంఘీభావ ఉద్యమం ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్స్, బ్రిటన్, లెబనాన్, ట్యునీసియా తదితర దేశాలకు కూడా విస్తరించింది.

'ఉక్కు'పై కుట్రలు సాగనివ్వం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు సాగుతున్న కుట్రలను సాగనిచ్చేది లేదని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డిసిహెచ్.వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1176వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ డబ్ల్యుఎండి, యుటిలిటీస్, జనరల్ అండ్ టౌన్ అడ్మినిస్ట్రేషన్, ట్రైనింగ్ విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్లాంట్‌ను అమ్మడానికి వీలుపడదని భావించి మూసివేసేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. లాభాల్లో ఉన్న ప్లాంట్‌ను రూ.4 వేల కోట్ల నష్టాల వైపునకు అంచెలంచెలుగా నెట్టి దాని ఊపిరి తీయడానికి కుట్ర పన్నారని వివరించారు. అదానీ గంగవరం పోర్టును అడ్డంపెట్టుకొని ఉక్కు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం కల్పిస్తున్నారని మండిపడ్డారు. సుమారు 5 లక్షల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా విశాఖ ఉక్కుపై ఆధారపడి బతుకుతున్నారని, వారంతా ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయం తరువాత నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని తెలిపారు. ఉక్కు కర్మాగార పరిరక్షణ కోసం కేంద్రంతో వైసిపి, టిడిపిలు పోట్లాడకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, కె.దినేష్, కామేశ్వరరావు, డి.శ్రీనివాస్, విళ్లా రామ్మోహన్ కుమార్. గుమ్మడి నరేంద్ర, రమణ, రెడ్డి పాల్గొన్నారు.

'స్త్రీల సమాన హక్కుల కోసం' బుక్‌లెట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర బిజెపి ప్రభుత్వం పదేళ్ల పాలనలో స్త్రీల సమాన హక్కులను భంగపరిచిందని, స్త్రీల సమానత సాధన రాజ్యాంగ లక్ష్యమని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి అన్నారు. గురువారం ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో 'స్త్రీల సమాన హక్కుల కోసం' అనే బుక్‌లెట్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ జరుగుతున్నటువంటి పరిణామాలన్నింటినీ ఒక్కసారి సమీక్షించుకోవాల్సిన అవసరముందని, స్త్రీలకు సంక్షేమ చర్యల పేరిట అమలు చేస్తున్నటువంటి పథకాలకు అవసరమైన కేటాయింపులు లేవని అన్నారు. ఇచ్చేదానికంటే ప్రజల నుంచి అదనంగా వసూలు చేస్తున్నారని విమర్శించారు. 2014లో రూ.414గా ఉన్న గ్యాస్ సిలిండర్ ఇప్పుడు రూ.900 దాటుతోందని చెప్పారు. మహిళా రిజర్వేషన్ కోసం చట్టం తెచ్చామని చెప్పి, ఆ చట్టం అమలును వాయిదా వేశారని, ఇది మహిళలను ఘోరంగా అవమానించటమేనని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో మద్యం, గంజాయి విపరీతంగా పెరిగిపోయాయని చెప్పారు. మార్పు కోసం ఇండియా వేదికను బలపరిచి, ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సభ్యులు శారద, అమల, శ్రీదేవి పాల్గొన్నారు.

'హలో లోకేష్' కార్యక్రమంలో మాట్లాడుతున్న నారా లోకేష్

ఒకే రాష్ట్రం...ఒకే రాజధాని..!

- అభివృద్ధి వికేంద్రీకరణే టిడిపి లక్ష్యం
- చంద్రగిరిలో 'హలో లోకేష్'

ప్రజాశక్తి -తిరుపతి బ్యూరో, రామచంద్రపురం (చంద్రగిరి)

'ఒకే రాష్ట్రం ఒకే రాజధాని... అభివృద్ధి వీకేంద్రీకరణే టిడిపి లక్ష్యం' అని నారా లోకేష్ అన్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరిలో 'హలో లోకేష్' కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. చంద్రబాబు హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్‌గా ఉండేదని, ప్రస్తుతం జగన్‌రెడ్డి పాలనలో గంజాయి, కోడికత్తి, గులకరాయి, కంపెనీలను తరమడం, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడంలో నంబర్ వన్ స్థానంలో ఉందని విమర్శించారు. రాజధాని లేని అనాధ రాష్ట్రంగా మారిందన్నారు. సెల్‌కాన్, బ్లూస్టార్ ఎసిలు మేడిన్ చిత్తూరు జిల్లా అని, టిసిఎల్, డిక్సిన్, సెల్‌కాన్ పరిశ్రమల్లో 50 వేల మంది పని చేస్తున్నారని తెలిపారు. అమరరాజా పరిశ్రమ ఉండి ఉంటే 20 వేల మందికి ఉద్యోగాలు వచ్చి ఉండేవన్నారు. 2019లో ఒక్క కుప్పం మినహా అన్ని స్థానాల్లోనూ వైసిపిని గెలిపించారని, ఒక్క కంపెనీ, ఒక్క ఉద్యోగం ఇచ్చారా? అని నిలదీశారు. చిత్తూరు జిల్లాలో పాపాల పెద్దిరెడ్డి ఉన్నారని, ల్యాండ్, మైన్, వైన్ దేన్నీ వదలరని ఆరోపించారు. టిడిపి, జనసేన, బిజెపి తొలి సంతకం మెగా డిఎస్‌సిపైనేనని అన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తామని, నిరుద్యోగ భృతి మూడు వేలు ఇస్తామన్నారు. చంద్రగిరిలో ఓడిపోతానని తెలిసే ఒంగోలుకు చెవిరెడ్డి పారిపోయారని విమర్శించారు. చిత్తూరు ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్, అసెంబ్లీ అభ్యర్థి పులివర్తి నానిలను గెలిపించాలని కోరారు.

6న గాజు గ్లాసు వివాదంపై విచారణ

ప్రజాశక్తి-అమరావతి

జనసేన ఎన్నికల చిహ్నం గాజు గ్లాసును ఆ పార్టీ పోటీ ప్రభావం లేని చోట్ల ఆ చిహ్నాన్ని ఫ్రీ సింబల్ చేయడాన్ని సవాల్ చేస్తూ టిడిపి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ ఈ నెల 6వ తేదీకి వాయిదా పడింది. బుధవారమే బ్యాలెట్ల ముద్రణ ప్రారంభమైందని, ఇప్పటికే భద్రతా దళాలకు ఎలక్ట్రానిక్ బ్యాలెట్లు పంపామని కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ చెప్పారు. ఎన్నికల ప్రక్రియ మొదలైన దశలో కోర్టు జోక్యం చేసుకుంటే ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలుగుతుందని చెప్పారు. రాజ్యాంగంలోని 329(బి) అధికరణం ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ్డాక కోర్టులు జోక్యానికి వీల్లేదన్నారు. మరిన్ని వివరాలు అందించేందుకు కొంత గడువు కావాలని పిటిషనర్ తరపున సీనియర్ అడ్వకేట్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు. దీంతో విచారణను ఈ నెల 6కు వాయిదా వేస్తూ జస్టిస్ బి కృష్ణమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా పోటీ చేస్తున్నాయని, జనసేన పోటీ ప్రభావం లేని నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులకు, గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తును కేటాయిస్తే కూటమి అభ్యర్థులకు తీరని అన్యాయం జరుగుతుందని టిడిపి జనరల్ సెక్రెటరీ వర్ల రామయ్య పిటిషన్‌లో పేర్కొన్నారు.

ఈ నేరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే

మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. విశాఖను అభివృద్ధి చేస్తానని చెప్పిన జగన్ అది కూడా చేయలేదని పేర్కొన్నారు. జగన్ ప్రకటన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు

ఉపయోగపడింది తప్ప రాష్ట్రానికి ఎటువంటి ప్రయోజనమూ లేదని పేర్కొన్నారు. విశాఖను ఉద్ధరించే ప్రయత్నమూ ఏమీ లేదని ముఖ్యమంత్రి మాత్రం విశాఖలో రూ.500 కోట్లు పెట్టి భవంతి కట్టుకున్నారని, అదే ఆయన సాధించిన ఘనతని తెలిపారు. కొండను తొలచి సిఎం ఇళ్లు కట్టుకున్నారని, రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో పోరంబోకు, కొండ పోరంబోకు, కాలువకట్టలు, కొండలపై పేదలు ఇళ్లేసుకుని దశాబ్దాల తరబడి ఉంటుంటే వారికి పట్టాలు ఇవ్వలేదు సరికదా ఖాళీ చేయాలని బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహించారు. పేదల కోసం ఉన్నామని చెప్పుకునే వారు వేలాది మంది గుడిసెవాసులకు ఎందుకు పట్టాలు ఇవ్వలేదని ప్రశ్నించారు.

జగనన్న కాలనీ పేరుతో సెంటు స్థలం ఇస్తామని వైసిపి అంటే రెండు సెంట్లు ఇస్తామని టిడిపి వాళ్లు వస్తున్నారని, ఇప్పటికే ఇళ్లు వేసుకున్న వారికి పట్టాలు ఎందుకు ఇవ్వరని నిలదీశారు. జగన్ గెలిచినా, టిడిపి గెలిచినా బిజెపి గెలిచినట్లేనని, ఢిల్లీ పాలన, అమిత్‌షా పెత్తనం వస్తుందని అన్నారు. బిజెపి నాయకులు ఢిల్లీ పాలనతో రాష్ట్రాన్ని కబ్జా చేసేందుకు కుట్ర చేస్తున్నారని, దాన్ని అనుమతించాలా అని ప్రశ్నించారు. ఇప్పటికే చంద్రబాబు, జగన్ అదానీ, అంబానీ భజన చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా, అభివృద్ధికి అడ్డుపడ్డ బిజెపితో కలిసి వెళ్లడం సిగ్గుచేటు, తలవంపులు కాదా అని ప్రశ్నించారు. ఎవరిని ఉద్ధరించడానికి బిజెపితో కలిశారో సమాధానం చెప్పాలన్నారు. ముస్లిములకు నేనే రక్షణని చెబుతున్న చంద్రబాబు ఒకవైపు సిఎఎ చట్టాన్ని బిజెపి అమలు చేస్తుంటే తల ఊపుతున్నారని, రిజర్వేషన్లు వద్దంటే తల ఊపుతున్నారని అన్నారు. ముస్లిం రిజర్వేషన్లు తీసేస్తే తరువాత దళితులు, మహిళలు అన్ని రకాల రిజర్వేషన్లు రద్దు చేయడానికి ఆర్‌ఎస్ఎస్ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో బిజెపికి తొత్తుగా ఉన్న వైసిపి, టిడిపిని ఓడించాలని శ్రీనివాసరావు కోరారు.

ఇజ్రాయిల్‌తో దౌత్య సంబంధాలు తెంచుకున్న కొలంబియా

బొగోటా : గాజాపై ఇజ్రాయిల్ దురాక్రమణకు పాల్పడుతూ, పెద్దయెత్తున మారణహోమం సృష్టిస్తున్నందుకు నిరసనగా ఆ దేశంతో దౌత్య సంబంధాలు తెంచుకున్నట్లు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో గురువారం ప్రకటించారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని చెప్పారు. మే దినోత్సవం సందర్భంగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇజ్రాయిల్ నుండి ఆయుధాల కొనుగోలును ఇంతకుముందే నిలుపుచేసిన అధ్యక్షుడు గాజాపై నెతన్యాహు చర్యలను నాజీ చర్యలతో పోల్చారు. పాలస్తీనాను నిర్మూలించబడిందంటే మానవాళిని నిర్మూలించడమేనని, అలా జరిగేందుకు తాను ఎన్నడూ అనుమతించబోనని స్పష్టం చేశారు. పెట్రో వ్యాఖ్యలపై ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. హంతకుల పక్షాన పెట్రో వుండాలనుకున్నారన్న విషయాన్ని చరిత్ర మర్చిపోదని వ్యాఖ్యానించారు. లాటిన్ అమెరికాలో ఇజ్రాయిల్‌కు అత్యంత సన్నిహితులైన భాగస్వాముల్లో కొలంబియా ఒకటి. తాజా పరిణామాల నేపథ్యంలో పెట్రో ఈ నిర్ణయం తీసుకున్నారు.

రామకుప్పంలో నేలవాలిన అరటిచెట్లు

'వాన'జల్లు.. ఊరడిల్లు..!

- మండు వేసవిలో కురిసింది వాన
- ఉక్కబోత నుంచి ఊపిరి పీల్చుకున్న జనం
- చిత్తూరు జిల్లాలో ఈదురుగాలులు, వడగళ్లు

ప్రజాశక్తి - రామచంద్రాపురం, తవణంపల్లి, రామకుప్పం

మండు వేసవి.. ఉష్ణోగ్రత 46 డిగ్రీలకు చేరుకుంది. రికార్డులను బద్దలు కొడుతోందన్న వార్తలు.. భరించలేని ఉక్కపోత.. వడగాలులు.. రోడ్డుపై నడవలేని పరిస్థితి.. అలాగని ఇంట్లోనూ ఉక్కపోత భయంకరం.. 'వర్షసూచన' జిల్లాకు ఇన్నాళ్లు లేకపోవడంతో జనం బెంబేలెత్తిపోయారు.. వాన కోసం ఎదురు చూశారు. ఈ తరుణంలో గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా వర్షం కురిసింది. దీంతో పిల్లలు వానా వానా వల్లప్ప.. అంటూ రోడ్లపై చిందులేశారు. తొలకరి జల్లుగా ప్రారంభమై ఓ మోస్తరుగా కురిసింది. ఎండ తీవ్రతలో కొంతమేర ఉపశమనం లభించింది. బంగారుపాళ్యం మండలంలోనూ గురువారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో తేలికపాటి చిరుజల్లులు పడ్డాయి. వేసవి తాపానికి ఉపశమనం కలిగిందని జనం ఆనందం వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లాలో ఈదురుగాలులకు ఇళ్ల రేకులు ఎగిరిపోయాయి. అరటిచెట్లు నేలకూలాయి. తవణంపల్లిలో చింతచెట్టు మాను రోడ్డుపై పడి కొంతసేపు వాహనాలకు అంతరాయం కలిగింది. వడగళ్ల వాన మామిడిపంటను ఇబ్బందులకు గురిచేసింది.

తవణంపల్లి మండలంలో అకస్మాత్తుగా కురిసిన వర్షానికి చిత్తూరు అరగొండ ప్రధాన రహదారి రోడ్డు మార్గాన ముత్తరపల్లి క్రాస్ రోడ్డు పక్కన భారీ చింతచెట్టు కూలి విద్యుత్ తీగలపై పడి రోడ్డు మీద అడ్డంగా పడింది. ఎవరికి ఎలాంటి ప్రమాదమూ జరగలేదు. అక్కడున్న స్థానికులు ఊపిరి పీల్చుకొని వెంటనే స్పందించి సంబంధిత విద్యుత్ కార్యాలయ సిబ్బందికి ఫోను ద్వారా తెలిపారు. వెంటనే సిబ్బంది కరెంటు తీగలను తొలగించారు. చింతచెట్టు మాను రోడ్డుపైనే ఉండడంతో వాహన ప్రయాణికులు ఒకింత ఇబ్బంది పడ్డారు.

రామకుప్పంలో ఈదురుగాలుల వర్షం కురిసింది. వడగళ్లు పడ్డాయి. వ్యవసాయ పంటలను పెనుగాలుల బీభత్సం వల్ల లక్షలాది రూపాయల నష్టం వాటిల్లింది. లింగాపురం, సాగినేకుప్పం, గోరివిమాకులపల్లి తదితర పరిసరాల్లో ఈదురుగాలుల వల్ల అరటి తోటలు నేల కూలాయి. వడగండ్లు వల్ల అరకొరగా కాసిన మామిడి కాయలు నేలరాలి, దెబ్బతినే పరిస్థితి నెలకొంది. పలు చోట్ల చెట్ల కొమ్మలు విరిగి పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. బగల నతం గ్రామంలో రామచంద్ర రెడ్డి కి చెందిన ఇంటి పైకప్పు కు వేసిన సిమెంట్ రేకులు పెనుగాలులకు ఎగిరి పడ్డాయి.

తిరుమలలో గురువారం కురిసిన వాన తీవ్ర వేడిని తగ్గించింది. అడపాదడపా మెరుపులు, ఉరుములతో దాదాపు 30 నిమిషాల పాటు వర్షం కురుస్తుండగా, కొండలు మొత్తం మబ్బులతో కూడిన ఆకాశంతో చల్లగా మారాయి. వేడిగాలులు వీస్తున్న యాత్రికులు వాతావరణం చల్లగా మారడంతో సంతోషం వ్యక్తం చేశారు. కొండల దిగువన కూడా పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసింది. తిరుపతిలో ఉష్ణోగ్రత 45 డిగ్రీలకు పెరగడం గమనార్హం. ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోన్న సమయంలో వర్షాలు అధిక ఉష్ణోగ్రత నుండి చాలా ఉపశమనం ప్రజలకు అందించింది.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

ఇ-టెండరు ఆహ్వాన ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/0399

భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ సిఇఇ/జిఎస్/ఎస్‌సి, సికింద్రాబాద్ వారు టెండరింగ్ యొక్క సింగిల్ ప్యాకెట్ సిస్టం ద్వారా దిగువ పనుల కోసం ఇ-టెండరును ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 నిట్ నెం.: CE29GSUTRD012024-25, టెండరు నెం: CE29GSUTRD012024-25 Dt.30.04.2024. **పని పేరు: 1)** సికింద్రాబాద్ ఎండ్‌వైపున సనత్‌నగర్ స్టేషన్ యార్డు అప్రోచ్‌ల వద్ద ఆర్‌యుబి (4-లేన్) కిమీ.175/39-176-1 ప్రతిపాదిత నిర్మాణంతో కలుపుతూ ప్రస్తుతమున్న ఓహెచ్‌ఇ అరెంజ్‌మెంట్లకు మార్పులనుచేయుట. 2) ఎన్‌సి-వాడి సెక్షన్: జేమ్స్ స్ట్రీట్ మరియు సికింద్రాబాద్ స్టేషన్స్ (డిపాజిట్ పని)-టిఆర్‌డి మాడిఫికేషన్స్ మధ్య రాణిగంజ్ దగ్గర కిమీ.192/31-33 వద్ద స్పాన్ 1×11.99 మీ(ఎస్‌కె)యొక్క ప్రస్తుతమ్ను ఆర్‌యుబి నెం.244 లియూలో ఎంజి రోడ్‌వైపున 2 నెం.ల 1×11.0మీ × 5.50మీ (మిన్ వి.సీ) క్లియర్ హైట్ ఆర్‌సిసి బాక్స్ పుషింగ్ బాక్స్ (33.495మీ (ఎన్‌కె) మరియు కాస్ట్ ఇన్-సిటు(7.605మీ (ఎస్‌కె) స్క్యూ 15'గా బ్రిడ్జి నెం.244 యొక్క రోడ్ అండర్ బ్రిడ్జిల ప్రతిపాదిత రీబిల్డింగ్. **టెండరు విలువ:** రూ.10187649.22/-, **పూర్తిచేయు కాలవ్యవధి:** 6 నెలలు, **ముగింపు తేది:** 23.05.24న 15.00గం.లు.

1. బిడ్ పత్రం మరియు ఇతర వివరాలకు దయచేసి వెబ్‌సైట్: https://ireps.gov.in కు లాగిన్ అవ్వండి.
2. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు ఏలాంటి మ్యానువల్ ఆఫర్లు అనుమతించబడవు.
3. అందరు నిర్ణీత టెండరుదారులను కోరడమేమనగా ధరావత్తు ధరను ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా మాత్రమే చెల్లించాలి.
4. అందరు నిర్ణీత టెండరుదారులను కోరడమేమనగా జిఎస్‌టిఐఎన్ గుర్తింపు నెం.లను పొందాలి మరియు వారి ఆఫర్లతోపాటుగా సమర్పించాలి.
5. టెండరు సమర్పించు కాలవ్యవధి ప్రారంభ తేది వరకు ఏదేని సవరణ (ఆన్‌లైన్ ద్వారా జారీచేయబడు)ను టెండరుదారులు గమనించాలి.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, గతిశక్తి, సికింద్రాబాద్

ఇ-టెండరు ప్రకటన నెం.06-2024, తేది.30.04.2024 PUB/0402

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఇంజనీరు/ కో-ఆర్డినేషన్/ గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం. 01 **టెండరు నెం.:** ఇంజనీరింగ్-జిటిఎల్- బ్రిడ్జిలు-1586, **పని వివరణ:** గూటీ-వాడీ సెక్షన్: పిఎస్‌సి స్లాబ్స్ (పోస్ట్ టెన్షన్డ్) బ్రిడ్జి నెం.1198డౌన్, 1243 డౌన్, 1248బి డౌన్, 1121డౌన్, 1227డౌన్, 1230డౌన్, 1247డౌన్, 1180 డౌన్, 1186డౌన్, 1187 డౌన్ మరియు బ్రిడ్జి నెం.1115 అప్ కొరకు ఆర్‌సిసి బాక్స్‌తో ఎస్టీసి. **ప్రకటిత విలువ:** రూ.5,55,56,883.42పైసలు, **ధరావత్తు రూ.**4,27,800.00పైసలు.

క్ర.సం. 02 **టెండరు నెం.:** ఇంజనీరింగ్-జిటిఎల్-కోఆర్డి-1587, **పని వివరణ:** గుంతకల్-రైల్వే కమ్యూనిటి హాల్ మరియు వైట్‌హౌజ్‌కు రినోవేషన్స్. **ప్రకటిత విలువ:** రూ.1,69,71,606.34 పైసలు, **ధరావత్తు రూ.**2,34,900.00పైసలు.

క్ర.సం. 03 **టెండరు నెం.:** ఇంజనీరింగ్-జిటిఎల్-కోఆర్డి-1588, **పని వివరణ:** గుంతకల్-డిఆర్‌ఎం ఆఫీసులో బ్రాంచ్ ఆఫీసర్ చాంబర్లు మరియు & అన్ని టాయిలెట్స్ బ్లాకులకు రినోవేషన్, రూఫ్‌కు సంబంధించిన రూఫ్ లీకెజీలకు మరమ్మత్తులు. **ప్రకటిత విలువ:** రూ.1,18,44,181.81 పైసలు, **ధరావత్తు రూ.**2,09,200.00పైసలు.

క్ర.సం. 04 **టెండరు నెం.:** ఇంజనీరింగ్-జిటిఎల్-వెస్ట్-1589, **పని వివరణ:** ఎస్‌డబ్ల్యు-1: సిఆర్‌ఎస్/టిపిటివై: రైల్వే బోర్డు సూచలను అనుసరిస్తూ స్ప్రింగ్ షాప్‌లో ఎక్సలెంట్ సెంటర్ ఏర్పాటుకు నిర్వహణ వసతులు. ఎస్‌డబ్ల్యు-2: సిఆర్‌ఎస్/టిపిటివై: పవర్‌కార్స్ (ఎల్‌హెచ్‌బి స్టాక్ & ఆల్టర్నేటర్స్‌కు డీజిల్ జనరేటర్ సెట్ కోసం నిర్వహణ వసతులు. **ప్రకటిత విలువ:** రూ.3,74,69,622.17 పైసలు, **ధరావత్తు రూ.**3,37,700.00పైసలు.

క్ర.సం. 05 **టెండరు నెం.:** ఇంజనీరింగ్-జిటిఎల్-సౌత్-1590, **పని వివరణ:** ఎస్‌డబ్ల్యు-1: జిడిఆర్-ఆర్‌యు సెక్షన్-రేణిగుంట, వెంకటగిరి, శ్రీకాళహస్తి స్టేషన్ల వద్ద హోల్డ్ 24/26/ఎల్‌హెచ్‌బి కోచ్‌లకు పిఎఫ్‌ల ప్రతిపాదిత పొడగింపు. ఎస్‌డబ్ల్యు-2: రేణిగుంట వద్ద ఎయిర్ కంప్రెసర్, రేక్‌టెస్ట్ రిగ్ మరియు వివిఎస్ఎస్ నిర్వహణ ఇక్విప్‌మెంట్స్/ స్పేర్ల రూమ్‌లను ఏర్పాటుచేయుట. **ప్రకటిత విలువ:** రూ.1,44,74,182.32 పైసలు, **ధరావత్తు రూ.**2,22,400.00పైసలు.

క్ర.సం. 06 **టెండరు నెం.:** ఇంజనీరింగ్-జిటిఎల్-నార్త్-1591, **పని వివరణ:** ఎస్‌డబ్ల్యు-1: 07 స్టేషన్ల (ఎన్‌ఎస్‌జి-2 నుండి ఎన్‌ఎస్‌జి-5) వద్ద టెక్టాల్ టైల్స్ ఏర్పాటు. ఎస్‌డబ్ల్యు-2: సీనియర్ డిఇఎన్/ నార్త్/జిటిఎల్ పరిధి (అనుబంధం క్రింద స్టేషన్ల జాబితా)లోని 23 స్టేషన్ల వద్ద ఇంటర్ ప్లాట్‌ఫామ్ పాత్‌వేలను ఏర్పాటుచేయుట. **ప్రకటిత విలువ:** రూ.2,75,82,103.62 పైసలు, **ధరావత్తు రూ.**2,87,900 .00పైసలు.

క్ర.సం.07 **టెండరు నెం.:** ఇంజనీరింగ్-జిటిఎల్-సౌత్-1592, **పని వివరణ:** వైపి-ఎన్‌డిఎల్ సెక్షన్: యర్రగుంట్ల-ప్రొద్దుటూరు స్టేషన్ల మధ్య రైల్వే కిమీ.111/5-6 వద్ద రోడ్ అండర్ బ్రిడ్జి నెం.447 ద్వారా ట్రాఫిక్ మళ్ళింపు మరియు యర్రగుంట్ల-ప్రొద్దుటూరు స్టేషన్ల మధ్య రైల్వే కిమీ.111/9-10 వద్ద లెవెల్ క్రాసింగ్ నెం.18 ఎలిమినేషన్. **ప్రకటిత విలువ:** రూ.1,27,66,281.20 పైసలు, **ధరావత్తు రూ.**2,13,800.00పైసలు.

క్ర.సం. 08 **టెండరు నెం.:** ఇంజనీరింగ్-జిటిఎల్-సౌత్-1593, **పని వివరణ:** వై గుంతకల్ డివిజన్-డిఇఎన్/సౌత్/జిటిఎల్ పరిధిలోని ఎల్‌సి రోడ్ సర్ఫేస్, గేట్ లాడ్జీలు, టాయిలెట్స్, బారికేడింగ్ హైట్ గేజ్‌లు మరియు ఇంటికేటర్ బోర్డులకు అభివృద్ధి పనులు. **ప్రకటిత విలువ:** రూ.2,51,65,501.51 పైసలు, **ధరావత్తు రూ.**2,75,800.00పైసలు.

క్ర.సం. 09 **టెండరు నెం.:** ఇంజనీరింగ్-జిటిఎల్-కోఆర్డి-1594, **పని వివరణ:** ఆర్‌యు-జివై, జివై-డబ్ల్యుడి మరియు బిపివై-జిటిఎల్ సెక్షన్: పాతకొత్తచెరువు (పిఎల్‌యు), చెగుంట (సిజిటిఏ), బంతనహోల్లి (బిఎల్‌ఎల్), నందరరు (ఎన్‌ఆర్‌ఇ)& కలమల్ల (కెఎంహెచ్) స్టేషన్ల వద్ద లాంగర్ టూప్ లైన్ ఏర్పాటుచేయుట.. **ప్రకటిత విలువ:** రూ.12,10,12,300.52 పైసలు, **ధరావత్తు రూ.**7,55,100 .00పైసలు.

ముగింపు తేది& సమయం: 27.05.2024న 15.0గం.లు.

ఏదేని సవరణ ఉన్నచో ఆన్‌లైన్ ద్వారా జారీచేయబడును.

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), గుంతకల్

టెండరు ప్రకటన నెం.సిఆర్‌ఎస్-ఇ-08-24-25 PUB/0404

భారత రాష్ట్రపతి తరపున **ఎడిఇఇ/సిఆర్‌ఎస్/టిపిటివై** వారు దిగువ పేర్కొన్న ముగింపు తేది క్రింద టెండరు నెం.కు ఎదురుగా పేర్కొన తేదిన ఇ-టెండర్లను 15.00గం.ల వరకు ఆహ్వానిస్తున్నారు. బిడ్డరుదారులు వారి ఒరిజినల్/సవరించిన బిడ్లను ముగింపు తేది మరియు సమయం వరకు వారి బిడ్లను సమర్పించాలి. ఈ టెండరుపై మ్యానువల్ ఆఫర్లు అనుతించబడవు. మరియు ఏదేని సదరు మ్యానువల్ స్వీకరించిన ఆఫర్లు ఇగ్నోర్ చేయబడును.

క్ర.సం.01, టెండరు నెం: సిఆర్‌ఎస్-08-24-25. **పని వివరణ:** సిఆర్‌ఎస్/టిపిటివై పరిధిలోని 53 యూనిట్లు (టైప్ 1/2-50 యూనిట్లు& టైప్-3-03యూనిట్లు)యొక్క పాత & పాతపడిన రైల్వే క్వార్టర్ల రీవైరింగ్. **సుమారు విలువ: రూ.**51,68,607, **బిడ్ సెక్యూరిటీ:** రూ.1,03,400, **పూర్తిచేయు కాలవ్యవధి:** 180 రోజులు, **ముగింపు తేది:** 20.05.2024న 15.0గం.లు.

వెబ్‌సైట్ వివరాలు: నోటీసు బోర్డు లొకేషన్‌కు సంబంధించి టెండరు పూర్తి వివరాలు www.ireps.gov.in లో చూడవచ్చును.
అసిస్టెంట్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, సిఆర్‌ఎస్, తిరుపతి

డిప్యూటీ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, సి ఆర్ యస్. తిరుపతి

ఒపెన్ ఇ-టెండరు ప్రకటన నెం.సిఎస్ఆర్-బిజెడ్‌ఏ-ఎస్‌ఎన్‌టి-ఇ01, ఇ02-ఓటి-24-25, తేది.30.04.2024 PUB/0405

భారత రాష్ట్రపతి తరపున, దిగువ సంతకందారులు దిగువ తెలిపిన పనుల కొరకు **తేది.24.05.2024న 15.30గం.ల వరకు** ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.01, టెండరు నెం.& తేది: ఎస్‌సిఆర్-బిజెడ్‌ఏ-ఎస్ఎన్‌టి-ఇ01-ఓటి-24-25. తేది.30.04.2024. **పని పేరు:** విజయవాడ డివిజన్: దిగువ వాటితో ఎస్& ఇ పనులు, 1) డిఇఎన్/సెంట్రల్/బిజెడ్‌ఏ సెక్షన్‌లో టిటిఆర్ (టిడబ్ల్యుఎస్+ డబ్ల్యుసిఎంఎస్‌సి-25 సెట్స్. 2) విజయవాడ సెక్షన్: సీనియర్ డిఇఎన్/నార్త్/బిజెడ్‌ఏ సెక్షన్‌లో టిటిఆర్ (టిడబ్ల్యుఎస్+ డబ్ల్యుసిఎంఎస్‌సి-7సెట్స్, టిటిఆర్ (ఎఫ్ఎస్+ టిడబ్ల్యుఎస్+డబ్ల్యుసిఎంఎస్‌సి)-12. 3) విజయవాడడివిజన్: సీనియర్ డిఇఎన్/సౌత్/బిజెడ్‌ఏ సెక్షన్‌లో టిటిఆర్ (టిడబ్ల్యుఎస్+ టిడబ్ల్యుఎస్+డబ్ల్యుసిఎంఎస్‌సి)18సెట్లు, టిటిఆర్(డిఎస్)-4 సెట్లతో కలుపుతూ ఎస్&టి పనులు. 4) విజయవాడ డివిజన్: బిజెడ్‌ఏ-బిఆర్ఆర్ఎం-ఎస్‌డిడి సెక్షన్ మధ్య టిటిఆర్ఆర్(ఎఫ్ఎస్+టిడబ్ల్యుఎస్)-4 సెట్స్ బిజెడ్ యార్డు,టిటిఆర్ఆర్ (ఎఫ్ఎస్+టిడబ్ల్యుఎస్+ డబ్ల్యుసిఎంఎస్‌సి)తో కలుపుతై ఎస్& టిపనులు. **టెండరు విలువ:** రూ.17401315.84, **ఈఎండి:** రూ.237000.00ను ఆన్‌లైన్ ద్వారా లేదా బిడ్ సెక్యూరిటి ద్వారా, **సిటిబి:** రూ.నిల్, **పూర్తిచేయు కాలవ్యవధి:** 180 రోజులు.

క్ర.సం.02, టెండరు నెం.& తేది: ఎస్‌సిఆర్-బిజెడ్‌ఏ-ఎస్ఎన్‌టి-ఇ02-ఓటి-24-25. తేది.30.04.2024. **పని పేరు:** విజయవాడ డివిజన్: దిగువ వాటితో కలుపుతూ సిగ్నల్ మరియు టెలికం పనులు. 1) బిజెడ్‌ఏ-వివిఎస్‌కెపి సెక్షన్: వైఎల్ఎం-ఎన్‌ఏఎస్‌ఫి స్టేషన్స్ (ఒపెన్‌కట్ మెథడ్‌చే) మధ్య కిమీ.725/2-4 వద్ద ఎల్‌సి నెం.476 లియూలోని రబ్ యొక్క ప్రతిపాదిత నిర్మాణం. 2) జిడిఆర్-బిజెడ్‌ఏ సెక్షన్: ఎయిర్ పూషింగ్ మెథడ్‌చే కావలి-శ్రీవెంకటేశ్వర పాలెం స్టేషన్ల మధ్య కిమీ. 221/16-18 వద్ద ఎల్‌సి నెం.115 లియూలో లిమిటెడ్ హైట్ సబ్‌వే (ఎల్‌హెచ్ఎస్) ప్రతిపాదిత నిర్మాణం. **టెండరు విలువ:** రూ.8518028.35, **ఈఎండి:** రూ.170400.00ను ఆన్‌లైన్ ద్వారా లేదా బిడ్ సెక్యూరిటి ద్వారా, **సిటిబి:** రూ.నిల్, **పూర్తిచేయు కాలవ్యవధి:** 180 రోజులు.

క్ర.సం.: 01, వివరణ: ముగింపు తేది మరియు సమయం: 24.05.2024న 15.30గం.లు.

నిర్ణీత టెండరుదారులను ఏదేని టెండరుకు ఏదేని సవరణ/ మార్పులు గమనించుటకు టెండరు ముగింపు తేదిగా ముందుగా వెబ్‌సైట్ :www.ireps.gov.in దర్శించగలరు.

మా వెబ్‌సైట్ దర్శించండి: www.ireps.gov.in

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎస్&టి), విజయవాడ

ఇ-టెండరు ప్రకటన నెం.బి/సి.79/కెటిగిరి/01/2024, తేది.01.05.2024 PUB/0406

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే వారు విజయవాడడివిజన్‌పైగల వివిధ ఏ-1, ఎ&బి కెటగిరి స్టేషన్ వద్ద **జనరల్ మైనర్ యూనిట్లు మరియు మిల్క్ బార్ల ఇన్‌స్టాలేషన్ మరియు నిర్వహణకు** ఇ-టెండరింగ్ సిస్టం అనగా www.ireps.gov.in ద్వారా ఒపెన్ ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

జనరల్ మైనర్ యూనిట్లు(జిఎంయులు): నెల్లూరు, ఒంగోలు, చీరాల, బాపట్ల, తెనాలి, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, కాకినాడ టౌన్, కాకినాడ పోర్టు, తుని, మచిలీపట్నం, భీమవరం జంక్షన్, తణుకు & నర్సాపూర్.
మిల్క్ బార్‌లు: సామల్‌కోట్ & తుని
ముఖ్యమైన గమనికలు:
1. ఈ టెండరు యొక్క పూర్తి వివరాలు ఇ-టెండరింగ్ పోర్టల్ ఆఫ్ ఇండియన్ రైల్వేస్ అనగా www.ireps.gov.in లో అందుబాటులో వున్నాయి.
2. టెండర్ల స్వీకరణ ముగింపు: 31.05.2024న 15.00గం.ల.వరకు (ముప్పైఒకటవ రోడజు మే, రెండువేల ఇరవైనాలుగు). స్వీకరించబడిన టెండర్లు అదేరోజు అనగా 31.05.2024న 15.30గం.ల తరువాత తెరువబడును.

A0508 **సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ.**

తదుపరి టెండర్ నియమాలు/వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం దయచేసి వెబ్‌సైట్ https:www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inని సందర్శించండి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయము, మచిలీపట్నం.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపిననూ తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **ది. 10-05-2024, శుక్రవారం, సా॥ 4.00 గంటలకు బ్రాంచి ఆవరణలో బహిరంగవేలం వేయబడును.** వేలం వేసినా బకాయి రద్దు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

వ. సం.	ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు	స్థూల బరువు (గ్రాములలో)
		చిన్నాపురం బ్రాంచి	
1.	078316540004730	**ఒడుగు నాంచారమ్మ,** భర్త : సుబ్రహ్మణ్యం, వెంకటదుర్గాంబపురం, పెదయాదర, ఎపి-521001	33.00
2.	078316540004729		8.00
		డోకిపర్రు బ్రాంచి	
1.	059216540000772	**మోతుకూరి రూప,** భర్త : నరసింహారావు, డి.నెం. 6 94, తుర్రైపాలెం, గుడ్లవల్లేరు మం, కృష్ణా జిల్లా, ఎపి - 521332	7.40
		పోరంకి బ్రాంచి	
1.	330006540215033	**మాదల జగన్‌మోహన్‌రావు,** తండ్రి : వెంకటప్పయ్య, 5 222, పోరంకి, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా, ఎపి - 521137	139.00
		కాటూరు రోడ్డు, ఉయ్యూరు బ్రాంచి	
1.	639606540012330	**నీరుసు సుబ్రహ్మణ్యేశ్వరరావు,** తండ్రి : ఎన్. లక్ష్మయ్య, 1వ వార్డు, ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఎపి - 521165	4.00
2.	639606540011165	**యండమూరి శివ,** తండ్రి:వెంకటేశ్వరరావు, 17 6, మెయిన్ రోడ్డు, యం.పి.పి. స్కూల్, బొల్లపాడు, ఎపి - 521621	13.00
3.	639606540012312	**కవలకుంట్ల జ్యోతి,** భర్త :దాసుబాబు, సాయి మహల్ సెంటర్, ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఎపి - 521165	13.00
4.	639606540011638	**మహమ్మద్ బాజీబీ,** భర్త :గౌస్, హెచ్.నెం. 7 182, ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఎపి - 521165	9.00

షరతులు : 1) వేలంలో పాల్గొనువారు **రూ. 5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే)** ధరావత్తు చెల్లించవలెను. **2)** వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. **3)** ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. **4)** వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. **5)** వేలంలో పాల్గొను వారు ఆధార్ మరియు పాన్‌కార్డు కాపీలను సమకూర్చవలెను.

ది. 02-05-2024 — **సం/- అధీకృత అధికారి**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చల్లపల్లి బ్రాంచి : చల్లపల్లి, కృష్ణా జిల్లా.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చల్లపల్లి బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : 1) శ్రీ రఘుపట్ల కిషోర్ కుమార్,** తండ్రి : ఆర్. సాయి బాబు, డి.నెం. 61-7/13-5, వి. ఫణిబాబు వీధి, బాలాజీనగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి - 520013. **2) శ్రీమతి రఘుపట్ల విజయలక్ష్మి,** భర్త : ఆర్. కిషోర్ కుమార్, డి.నెం. 61-7/13-5, వి. ఫణిబాబు వీధి, బాలాజీనగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి - 520013. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 60,84,516.22/- (అక్షరాలా అరవై లక్షల ఎనభై నాలుగు వేల ఐదు వందల పదహారు రూపాయల ఇరవై రెండు పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి వడ్డీతోపాటు 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 07-02-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 9 ప్రకారము **తేది. 29-04-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 60,84,516.22/-** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఎ-షెడ్యూల్ : కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికార పరిధి, పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయితీ, కానూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 218/2ఎ వద్ద 3630 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము. **హద్దులు : తూర్పు :** రోడ్డు & వాటర్ ఛానల్, **దక్షిణం :** కొత్తపల్లి రమాదేవి & కొత్తపల్లి రామమోహనరావు మరియు ఇతరుల ఆస్తి మరియు పంచాయితీ రోడ్డు, **పడమర :** శ్రీ విఘ్నేశ్వర రైస్ మిల్‌కి చెందిన ఆస్తి, **దక్షిణం :** శ్రీ విఘ్నేశ్వర రైస్ మిల్‌కి చెందిన ఆస్తి,

బి-షెడ్యూల్ : పైన తెలిపిన ఎ-షెడ్యూల్ ఆస్తి నందు నిర్మించిన అపార్ట్‌మెంట్ దాని పేరు రామసాయి అపార్ట్‌మెంట్స్ నందు బ్లాక్ నెం. 4, అపార్ట్‌మెంట్ నెం. 4 నందు గ్రౌండ్ ఫ్లోర్. దాని అసిస్‌మెంట్ నెం. 5564, డోర్ నెం. 12-65/83. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** అపార్ట్‌మెంట్ నెం. 3, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము. పైన తెలిపిన నాలుగు సరిహద్దుల మధ్య 530 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, సెల్లార్ నందు టూ వీలర్ పార్కింగ్ ఏరియా 20 చ॥అ॥లతో ఒక ఫ్లాట్. మరియు దానికి చెందిన అన్ని సౌలభ్య హక్కులు మరియు అన్ని ఎక్విప్‌మెంట్‌తో సహా.

తేది : 29-04-2024
స్థలం : చల్లపల్లి
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ
(రోడ్డు రవాణా & రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
BHARATMALA

ఆర్.సి. జి1ఎ/G1A/1673/2021 — O/o కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, తేదీ : 30.04.2024

బహిరంగ ప్రకటన

జాతీయ రహదారి నిర్మాణం కోసం భూసేకరణ చేయుట కొరకు భూయజమానులు/ఆసక్తి గల వ్యక్తులకు పరిహారము చెల్లించుటకు గాను అవార్డును ప్రకటించడం.

ఖమ్మం నుండి విజయవాడ సెక్షన్-NH -163G నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ అలైన్మెంట్ కొరకు ఎన్టీఆర్ జిల్లా జి. కొండూరు మండలం గంగినేనిపాలెం గ్రామంలోని R.S.No.45/A1B. మొదలైన సర్వే నెంబర్లలో 88728 చదరపు మీటర్ల విస్తీర్ణమును సేకరించుట కొరకు, జాతీయ రహదారుల చట్టం1956 లోని సెక్షన్ 3A క్రింద జారీచేయబడిన నోటిఫికేషన్ కు జి. కొండూరు మండలం గంగినేనిపాలెం గ్రామములోని భూయజమానులు/ఆసక్తి గల వ్యక్తులను ఆహ్వానిస్తూ గెజిట్ ఆఫ్ ఇండియా సంచిక S.O.No.3180(E), తేదీ: 09.08.2021 లో. ప్రచురించబడినది తదనుగుణంగా, జాతీయ రహదారుల చట్టం1956లోని సెక్షన్ 3D (1) క్రింద నోటిఫికేషన్ ను గెజిట్ ఆఫ్ ఇండియా సంచిక S.O.3683(E) తేదీ 04.08.2022 ద్వారా జారీ చేయబడినది మరియు కింది వార్తాపత్రికలలో ప్రచురించబడింది:

క్రమ సంఖ్య	నోటిఫికేషన్	ప్రచురించబడిన వార్తాపత్రికల పేర్లు	వార్తా పత్రికల తేదీ
1	సెక్షన్ 3A	ది హిందూ , ఆంధ్ర జ్యోతి	18.08.2021
2	సెక్షన్ 3G	ది హిందూ , ఆంధ్ర జ్యోతి	23.06.2023

ఎన్టీఆర్ జిల్లా జి. కొండూరు మండలం చే గంగినేనిపాలెం గ్రామంలోని పైన పేర్కొన్న భూమికి సంబంధించి కాంపిటెంట్ అథారిటీ (LA.) & జాయింట్ కలెక్టర్, NTR జిల్లా, విజయవాడ వారు జాతీయ రహదారుల చట్టం1956లోని సెక్షన్ 3 G క్రింద అవార్డు నం.14/2023, తేదీ: 30.11.2023 ద్వారా అవార్డును జారీ చేసినారని తెలియచేయడమైనది.

భూసేకరణ ఏజెన్సీ (MORTH/NHAI/NHIDCL) వారు, అవసరమైన పరిహారం మొత్తాన్ని ఈ క్రింద సంతకం చేసిన వారి వద్ద ఉంచినారు. NH చట్టం 1956 సెక్షన్ 3E ప్రకారం అవసరమైన నోటీసులను కూడా సంబంధిత భూ యజమానులకు/ఆసక్తిగల వ్యక్తులకు జారీ చేయబడినాయి.

తదనుగుణంగా, సంబంధిత భూయజమానులందరికీ/ఆసక్తిగల వ్యక్తులందరికీ ఈ అదనపు పబ్లిక్ నోటీసు ద్వారా తెలియజేయబడింది/ప్రకటించబడింది ఏమనగా పరిహారం మొత్తం భూయజమానులందరికీ అందించబడుతుంది. ఇంకా, ఇది గమనించవచ్చు:

1. తమ బ్యాంక్ ఖాతా వివరాలను ఇప్పటికే సమర్పించినటువంటి భూ యజమానులందరికీ సంబంధించి పరిహారం మొత్తం భూమిరాశి పోర్టల్ ద్వారా వారి సంబంధిత బ్యాంకు ఖాతాలకు జమ చేయబడుతోంది.
2. తమ బ్యాంకు ఖాతాల వివరాలను సమర్పించని భూ యజమానులు, క్రింద సంతకం చేసిన వారి కార్యాలయంలో వెంటనే వివరాలు అందించి అలా చేయవచ్చు మరియు అటువంటి బ్యాంకు ఖాతా వివరాలు అందిన వారంలోపు మొత్తం వారి ఖాతాలకు జమ చేయబడుతుంది:
3. పరిహారం మొత్తాన్ని స్వీకరంచడానికి అర్హులైన ఇతర హక్కుదారులందరూ 60 రోజుల వ్యవధిలో ఏదైనా పని దినం ఉదయం 10.30 నుండి సాయంత్రం 5:00 గంటల మధ్య భూమిపై హక్కును రుజువు చేయవచ్చు.

ఈ అదనపు పబ్లిక్ నోటీసు ద్వారా పరిహారం మొత్తాన్ని నిర్ణయించి, సంబంధిత భూ యజమానులు/ అందులో ఆసక్తి ఉన్న వ్యక్తులకు టెండర్ చేసినందున, పరిహారం మొత్తాన్ని సేకరించడంలో విఫలమైతే వారి ఖాతాకు జమ అవుతుందని మరియు ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి అరవై రోజుల వ్యవధి ముగిసిన తర్వాత మొత్తం చెల్లించినట్లు పరిగణించబడుతుంది అని గమనించాలి.

భూమి యజమానులు / దానిపై ఆసక్తి ఉన్న వ్యక్తులు దిగువ సంతకం చేసిన వారికి సబ్జెక్ట్ భూమిని స్వాధీనం చేసుకోవడానికి అప్పగించాలని పిలువబడతారు , లేని పక్షంలో 60 రోజుల వ్యవధి ముగిసిన తర్వాత పోలీసు సహాయంతో సబ్జెక్ట్ భూమిని స్వాధీనం చేసుకుంటారు.

కాంపిటెంట్ అథారిటీ (L.A) & జాయింట్ కలెక్టర్, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది
CIN: U65923K12010PIC039179
రిజిష్టర్డు ఆఫీస్: IV/470A (OLD)W/ 638A (NEW)**మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ-680567 కార్పొరేట్ ఆఫీస్: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నెం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై 400093, మహారాష్ట్ర.**
ఫోన్ నెంబర్. 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("MAHOFIN") యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ * [యాక్ట్] 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో తెలిపిన విధంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సదరు రూల్స్ యొక్క 9తో చదువబడే సదరు * [చట్టం] లోని సెక్షన్ 13(4) క్రింద అతను సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకున్నారని ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, దిగువ సంబంధిత ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మొత్తం **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

క్ర. సం	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు/ లాన్/ బ్రాంచ్	సృష్టించబడిన వడ్డీకి సంబంధించి సెక్యూర్డ్ అస్సెట్ యొక్క వివరణ	పంపబడిన డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం	స్వాధీనతా తేది
1	మందా జక్రధరరావు మందా జయలక్ష్మి /SVIJA0003389/విజయవాడ	డోర్ నెం.1/3, ఆర్.ఎస్.నెం.81/2బి, అసిస్ట్ నెం.237, కందులపాడు, జి.కొండూరు మండలం, కృష్ణ, పి.ఓ. చేరవు మాధవరం, కృష్ణ, ఆంధ్రప్రదేశ్, పిన్: 521229	12-02-2024 & Rs. 4,62,843/-	27-04-2024
2	సవలం ధన లక్ష్మి సవలం మహేష్ /MHL00310009055/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.460/5, డోర్ నెం.14/51, అసిస్ట్ నెం.2651, బుద్దవరం గ్రామ పంచాయతీ, గన్నవరం మండలం కృష్ణ, మెయిన్ రోడ్, గన్నవరం, పి.ఓ.గన్నవరం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్, పిన్: 521101	08-02-2024 & Rs. 4,30,679/-	27-04-2024

తేది: 3 మే, 2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆయుర్వేద శాస్త్రాలలో పరిశోధన కోసం సెంట్రల్ కౌన్సిల్
(ఆయుష్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
జె.ఎల్.ఎన్.బి.సి.ఎ.హెచ్.అనుసంధానం భవన్,
నం.61-65, ఇన్స్టిట్యూషినల్ ఏరియా, 'డి' బ్లాక్ ఎదురు, జనక్‌పురి, న్యూ ఢిల్లీ-110058.

ప్రకటన 2024 (జూన్ బ్యాచ్)

సిసిఆర్‌ఎఎస్ పోస్ట్ డాక్టొరల్ ఫెలోషిప్ పథకం
(సిసిఆర్‌ఎఎస్ పిడిఎఫ్ పథకం)

భారత ప్రభుత్వంలోని ఆయుష్ మంత్రిత్వ శాఖ యొక్క స్వయం ప్రతిపత్త సంస్థ అయిన సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద సైన్సెస్ (సిసిఆర్‌ఎఎస్), వినూత్న ఆలోచనలు మరియు ఆశాజనకమైన యువ పరిశోధకులను గుర్తించడానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆమోదంతో **"సిసిఆర్‌ఎఎస్ పోస్ట్ డాక్టొరల్ ఫెలోషిప్ స్కీము"**ను ప్రారంభించింది. వారికి ఆయుర్వేద రంగంలో వివిధ బహుళ విభాగాలలో శిక్షణ మరియు పరిశోధన అవకాశాలను అందించబడుతుంది. మార్గదర్శి నుండి స్వతంత్ర పరిశోధనా వృత్తికి వారి పరివర్తనను సులభతరం చేయడం ఈ పథకం లక్ష్యం. సిసిఆర్‌ఎఎస్ ఆయుర్వేదం మరియు పిహెచ్.డి. యొక్క తాజా పిహెచ్‌డి/పిజి డిగ్రీ హోల్డర్లకు, సిఎస్‌ఐఆర్, ఐసిఎంఆర్, డిబిటి, నేషనల్ ఇన్సిట్యూట్లు గురింపు పొందిన విశ్వవిద్యాలయాలు మరియు ఆయుష్ జాతీయ సంస్థలు మొదలైన ప్రముఖ సంస్థలలో సంబంధింత సైన్స్ విభాగాలను కలి ఉన్నవారికి ప్రతి సంవత్సరం పది (10) ఫెలోషిప్‌లను అందించాలని భావిస్తోంది. ఈ ఫెలోషిప్‌లను ఇన్సిట్యూట్/సెంటర్ అవసరాలను బట్టి డైరెక్టర్ జనరల్, సిసిఆర్‌ఎఎస్ కేటాయిస్తారు. **జూన్ 2024 బ్యాచ్ కొరకు దరఖాస్తు చేయడానికి చివరి తేది 30 జూన్, 2024.**

సిసిఆర్‌ఎఎస్ పిడిఎఫ్ స్కీము, దరఖాస్తు ఫారం, అండర్‌టేకింగ్ మరియు అర్హత, వయోపరిమితి, పదవీకాలం, వేతనం, ఎలా దరఖాస్తు చేసుకోవాలి మరియు మోడ్, ఎంపిక మొదలైనవాటితో పాటు పూర్తి ప్రకటనల కొరకు అర్హత కలిగిన అభ్యర్థులు సిసిఆర్‌ఎఎస్ పిడిఎఫ్ పోర్టల్ (అంటే **pdf.ccras.org.in**) సందర్శించవచ్చును.

CBC 17216/12/0002/2425 — **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఆర్‌ఇటిటి.)**

HINDUJA HOUSING FINANCE
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సాయిదాపేట, చెన్నై-600015.
సిఐఎన్: U65922TN2015PLC10093, www.hindujahousingfinance.com
మరియు దీని ఒక శాఖ : హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 54-20-10/1ఎ, ప్లాట్ నం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురు, మెయిన్ రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008.

అనుబంధం-IV (రూల్ 8(1)) స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, (2002 యొక్క యాక్ట్ నం.54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(2) క్రింద అందించిన అధికారాలను ఉపయోగించుకుంటూ డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. రుణగ్రహీతలు/హామీదారులకు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తాన్ని చెల్లించాలని సదరు నోటీసులో పేర్కొనడం జరిగింది. రుణగ్రహీతలు/హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు, దిగువసంతకందారుడు క్రింద వివరించిన ఆస్తిని సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువుతూ సెక్షన్ 13 (4) కింద భౌతికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది.

క్ర సం.	లోన్ నం. రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతల పేరు మరియు చిరునామా	బకాయి మొత్తం	మొత్తం ఓటీఎస్ నాటికి	డిమాండ్ నోటీసు తేది	భౌతిక స్వాధీనతా తేది
1	**1. శ్రీ. మణి ప్రసాద్ కోడె, తండ్రి. హనుమంతరావు (రుణగ్రహీత) 2. శ్రీ.స్వాతి కోడె, భర్త. మణి ప్రసాద్ కోడె (సహ రుణగ్రహీత) నివాసం :** డో.నం.7-119, కావూరు, చిలకలూరిపేట, పురుషోత్తపట్నం, గుంటూరు జిల్లా, ఎపి-522611. **లోన్ ఎకౌంట్ నం.: AP/VWD/BENZ/A000000534**	**రూ.44,17,369/-** (నలభై నాలుగు లక్షల పదిహేడు వేల మూడు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)	15-06-2023	24/11/2022	28/04/2024
	ఆస్తి వివరణ : ఎపి-522611, గుంటూరు జిల్లా, చిలకలూరిపేట పరిదిలోని చిలకలూరిపేట మున్సిపాలిటీ, పసుమర్రు గ్రామం వద్ద ఉన్న డో.నం.790/జె3బి1ఎ, మూల్యాంకనం నం.1020023952, బేరింగ్ డో.నం.31-253/6సి, ఆ స్థలం మొత్తం మరియు ఆర్.సి.సి. భవనంతో స్థలం యొక్క గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణ పరిధి 175.78 చ.గ.లు. క్రింది విధమైన హద్దులు : తూర్పు : వాగు పోరంబోకు, పడమర : కార్యనిర్వాహకుల ఆస్తి. దక్షిణం : బజారు, ఉత్తరం : ఎస్.కోటేశ్వరరావుకు చెందిన సైట్.				
2	**1. శ్రీ.జానకి రాము గుమ్మ, తండ్రి. చలమయ్య (రుణగ్రహీత), 2. శ్రీ.భాగ్యశ్రీ గుమ్మ, భర్త. శ్రీ.జానకి రాము గుమ్మ (సహ రుణగ్రహీత)** నివాసం : డో.నం.37-35, యడవుల వీధి, పురుషోత్తమ పట్నం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఎపి-522616. **లోన్ ఎకౌంట్ నం.లు. : AP/VWD/BENZ/A000000539 & AP/VWD/VJDA/A000000205**	**రూ.42,87,009/-** (నలభై రెండు లక్షల ఎనభై ఏడు వేల తొమ్మిది రూపాయలు మాత్రమే)	15-06-2023	30-11-2022	28/04/2024
	ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా, ఎస్.ఆర్.ఓ. చిలకలూరిపేట, చిలకలూరిపేట మున్సిపాలిటీ, పసుమర్రు గ్రామం వద్ద ఉన్న డో.నం.790/జె3బిఐఎ లో మూల్యాంకనం నం.1020023951, బేరింగ్ డో.నం.31-253/6బి, ఆ స్థలం మొత్తం మరియు ఆర్.సి.సి. భవనంతో స్థలం గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణ పరిధి 175.12 చ.గ.లు. మరియు క్రింది విధమైన హద్దులు : తూర్పు : కార్యనిర్వాహకుల ఆస్తి (తన్నీరు శ్రీనివాసరావు), దక్షిణం : బజారు, పడమర : ఎస్కె. మహబూబ్ కు చెందిన ఆస్తి, ఉత్తరం : ఎస్.కోటేశ్వరరావుకు చెందిన సైట్.				

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఆస్తితో వ్యవహరించవద్దని హెచ్చరిస్తూ, మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు దానిపై వడ్డీతో పాటు ఇక్కడ పేర్కొన్న మొత్తానికి హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ చార్జీకి లోబడి ఉంటాయని తెలియజేస్తున్నారు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 03.05.2024 — **సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున**

ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCE ADVISING
Aditya Birla Finance Limited
Registered Office:- Indian Rayon Compound,Veraval,Gujarat-362266
Branch address -"3rd Floor, Kanuru Bapaiah Constructions and Leasing Building(KBCL), D. No. 40-1-52C, Acharya Ranga Nagar, Beside KFC, MG ROAD, Near Benz Circle, Vijayawada 520010"

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు క్రింద పేర్కొన్న రుణగ్రహీత షెడ్యూల్ పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందారు మరియు మీరు ఈ క్రింది ప్రస్తావన రుణ ఒప్పందానికి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత హామీదారుగా నిలిచారు. మీరు చేసిన ఎగవేతదారుల పర్యవసానంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ప్రకారం (సంక్షిప్త SARFAESI చట్టం) క్రింద మీ రుణ ఖాతా **14.04.2024**న నాన్-పర్‌ఫార్మింగ్ అస్సెట్‌గా వర్గీకరించడమైనది. మేము ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మీరు అందించిన చిరునామాకు SARFAESI చట్టంలోని సెక్షన్ 13(13)తో చదువుతూ సెక్షన్ 13/2 క్రింద డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మీకు పంపిన నోటీసులు తిరిగి స్వీకరించబడ్డాయి మరియు అందుకోకపోవడంవలన తిరిగవచ్చినవి. చెప్పిన నోటీసుల యొక్క విషయాలు ఏమిటంటే, మీకు హామీ ఇచ్చిన వివిధ రుణాల చెల్లింపులో మీరు డిఫాల్ట్ అయ్యారు. అందువల్ల, ప్రస్తుత ప్రచురణ SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) యొక్క నిబంధనగా మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నియమం 3(1) కు నిబంధనల ప్రకారం నోటీసును అందించడం జరిగింది:

క్ర. సం	రుణ ఖాతా/ ఖాతా, రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల) పేరు మరియు చిరునామా	ఎన్‌ఫోర్స్ చేయబడు సెక్యూరిటీ వివరాలు	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1.	**రుణ ఖాతా నెం:** ABFLVJWLAP0000116103 1) శ్రీ రాంబాబు మల్లవల్లి, ఇంటి నెం:4-874, మెయిన్ రోడ్, విజయవాడ రూరల్, తాడేపల్లి, విజయవాడ-520012. ఇక్కడ కుడా: అసిస్ట్ నెం.874, ఆర్.ఎస్.నెం.166-2ఏ, రైస్ మిల్లు ఎదురుగా, మెయిన్‌రోడ్, కొత్తూరు, తాడేపల్లి గ్రామ పంచాయతీ, విజయవాడ రూరల్ మండలం, కృష్ణాజిల్లా, ఆం.ప్ర-521228. ....(రుణగ్రహీత) **2) శ్రీమతి వెంకట రమణ మల్లవల్లి,** ఇంటి నెం: 4-874, మెయిన్ రోడ్, విజయవాడ రూరల్, తాడేపల్లి, విజయవాడ-520012. ఇక్కడ కుడా: అసిస్ట్ నెం.874, ఆర్.ఎస్.నెం. 166-2ఏ, రైస్ మిల్లు ఎదురుగా, మెయిన్ రోడ్, కొత్తూరు, తాడేపల్లి గ్రామ పంచాయతీ, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521228. ....(సహ-రుణగ్రహీత) **3) మెసర్స్ వెంకట రమణ ఫ్యాన్సీ అండ్ జనరల్ స్టోర్స్,** ఇంటి నెం: 4-874, మెయిన్ రోడ్, విజయవాడ రూరల్, తాడేపల్లి, విజయవాడ-520012. ఇక్కడ కుడా: అసిస్ట్ నెం. 874, ఆర్.ఎస్.నెం.166-2ఏ, రైస్ మిల్లు ఎదురుగా, మెయిన్ రోడ్, కొత్తూరు, తాడేపల్లి గ్రామ పంచాయతీ, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521228. ....(సహ-రుణగ్రహీత)	తాడేపల్లి గ్రామం మరియు పంచాయతీ, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, విజయవాడ, కృష్ణా జిల్లాలోని ఆర్.ఎస్. నెం.166-2ఏ లోని సైట్ యొక్క 243చ.గ.లు (203.17చ.మీ.ల) విస్తీర్ణపు ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: ఆర్& బి రోడ్డు, దక్షిణం: విక్రేతలు వదలేసిన 20 లింక్‌ల రోడ్డు, పడమర: విక్రేతలు వదిలిన 30 లింక్‌ల రోడ్డు, ఉత్తరం: మొఘల్ జబ్బార్ బేగ్‌కు విక్రయించిన ఆస్తి.	24 ఏప్రిల్, 2024	రూ.38,25,646.78 (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల ఇరవైవేల ఆరువందల నలభైఆరు మరియు డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే)

వడ్డీ మరియు వ్యయంతో సదరు మొత్తాన్ని ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది విఫలమైనయెడల రుణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారుల యొక్క సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో సహా అన్ని లేదా ఏదైనా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సురక్షితమైన ఆస్తులకు వ్యతిరేకంగా ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ఈ చట్టం యొక్క నిబంధనల ప్రకారం అవసరమైన చర్య తీసుకుంటుంది. ఈ చట్టం ప్రకారం ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్‌కు లభించే అధికారాలు (1) రుణగ్రహీతలు/హామీదారుల యొక్క సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారం, లీజు ద్వారా బదిలీ చేసే హక్కులు, సురక్షితమైన ఆస్తులను విడుదల చేయడానికి అమ్మకం కేటాయించడం వంటి అధికారం కలదు (2) లీజు, కేటాయింపు లేదా అమ్మకం మరియు తెలుసుకున్న సెక్యూర్డ్ అస్సెట్స్ ద్వారా బదిలీ చేసే హక్కులతో సహా సురక్షితమైన ఆస్తుల నిర్వహణను స్వాధీనం చేసుకోని నిర్వహణ మరియు ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ చేత సురక్షితమైన ఆస్తుల యొక్క ఏదైనా బదిలీ అన్ని హక్కులు మరియు బదిలీ చేయబడిన సురక్షిత ఆస్తులకు సంబంధించి ఉంటుంది, ఇది మీ ద్వారా బదిలీ చేయబడింది. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం, ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టుట/తనాఖ పెట్టడం మరియు పైన సూచించిన ఏవైనా సెక్యూర్డ్ అస్సెట్స్ ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (మీ వ్యాపారంయొక్క సాధారణ కోర్సులో కాకుండా) మీరు దీనినుండి నిషేధించబడ్డారు.

ప్రదేశం: విజయవాడ
తేది: 03-05-2024
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్., తరపున అధీకృత అధికారి

ఎన్నికల్లో నిరుద్యోగ ఎజెండా

- పదేళ్ల మోడీ పాలనలో అన్‌ఎంప్లాయిమెంట్ గ్రాఫ్ పైపైకి
- ప్రభుత్వ ఉద్యోగాలకు కోత
- భర్తీ నిలిపివేత
- ప్రైవేటు ఉద్యోగాల కల్పనా లేదు
- ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఊసేలేదు
- బిజెపి జమానాలో యువతకు భరోసా లేదు

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తోంది. రోజు రోజుకు నిరుద్యోగం పెరగడంతో యువత ఆందోళనలో ఉన్నారు. ఉద్యోగాలు లేక యువతకు పెళ్లిళ్లు కూడా జరగటం లేదు. ఇదొక సామాజిక సమస్యగా రూపుదిద్దుకుంటోంది. కాగా ఎన్నికల నేపథ్యంలో నిరుద్యోగం ప్రధాన అంశంగా చర్చకొస్తోంది. ప్రతిపక్ష నేతలు నిరుద్యోగ సమస్యపై నిలదీస్తుండగా, అధికార బిజెపి నేతలు సమస్యను పూర్తిగా పక్కన పెట్టేశారు. ప్రధాని మోడీ ప్రసంగాలు, బిజెపి మేనిఫెస్టో యువతకు భరోసా కల్పించలేదు. పైగా 2014 ఎన్నికల్లో ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ అడ్రస్ గల్లంతైంది. దీంతో మోడీ సర్కార్ పై నిరుద్యోగులు కోపంతో ఉన్నారు. ఏప్రిల్ లో నిరుద్యోగ రేటు 8.11 శాతానికి పెరగడం ఆందోళన కలిగించే విషయం.

సిఎంఐఇ నివేదిక

ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ఈ పదేళ్లలో చర్యలు తీసుకోకపోవడం, ప్రైవేటు ఉద్యోగాల కల్పన లేకపోవడంతో నిరుద్యోగిత రేటు అంతకంతకూ పెరుగుతున్నదని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ(సిఎంఐఈ) సర్వే పేర్కొన్నది. గ్రామీణ భారతంలో నిరుద్యోగిత రేటు సగటున 8 శాతం కంటే ఎక్కువ ఉండగా, పట్టణాల్లో 8 నుంచి 10 శాతం ఉన్నట్లు వెల్లడించింది. కార్మిక భాగస్వామ్యం కూడా 42.9 నుంచి 39.8 శాతానికి పడిపోవడంతో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఉపాధి పొందుతున్న వారి సంఖ్య పెరగటం లేదని ఆందోళన వ్యక్తం చేసింది.

ఉపాధి రంగాలకు బడ్జెట్‌లో కోత

దేశంలో నిరుద్యోగం ఏటికేటికి పెరగడానికి కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులను తగ్గించడమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2023–24 బడ్జెట్‌లో జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్రం 33 శాతం నిధులు కోత పెట్టింది. అదే విధంగా సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను బలోపేతం చేయడంపై శ్రద్ధ చూపకపోవడం, జాతీయ జీవనోపాధి మిషన్, గ్రామీణ గృహ నిర్మాణ పథకం, తదితర సంక్షేమ రంగాలకు కేంద్రం బడ్జెట్ కేటాయింపులు తగ్గించడంతో ఆ ప్రభావం ఉపాధి కల్పనపై తీవ్రంగా పడింది. దీనికి తోడు జిఎస్‌టి అమలు, పెద్ద నోట్ల రద్దు, కొవిడ్ సంక్షోభం తదితర కారణాలతో ఆర్థిక కార్యకలాపాల వేగం మందగించింది. స్టార్టప్ ఇండియా, మేకిన్ ఇండియా పథకాలు అటకెక్కడంతో నిరుద్యోగిత రేటు అమాంతం పెరిగిపోయింది.

ప్రభుత్వ రంగ సంస్థల్లో రెండు లక్షల ఉద్యోగాలు కోత

కేంద్ర ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు సృష్టించికపోగా ఉన్న ఉద్యోగాలకు కోత పెడుతుండటంతో నిరుద్యోగుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. దేశంలోని మొత్తం 389 ప్రభుత్వ రంగ సంస్థల్లో 2014లో 16.9 లక్షల ఉద్యోగులు ఉండగా, 2022లో ఈ సంఖ్య 14.6 లక్షలకు తగ్గింది. ఒక్క బిఎస్‌ఎన్‌ఎల్‌లోనే గత తొమ్మిదేళ్లలో 1.81లక్షల మంది ఉద్యోగులను ఇంటికి సాగనంపింది. ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామంటూ ప్రధాని మోడీ ఇచ్చిన హామీ ప్రకారం లెక్కేసుకున్నా.. గడిచిన పదేండ్లలో కొత్తగా 20 కోట్ల ఉద్యోగాలివ్వాలి. దేశ జనాభాలో పనిచేయగల మొత్తం శ్రామిక శక్తి 85 కోట్లు ఉంది. అర్హతకు తగిన ఉద్యోగం కోసం వేచిచూస్తూ ఇతర పనులు చేస్తున్నవారు 32.8 కోట్ల మంది ఉన్నారు. పనికి తగిన వేతనం పొందుతున్న వారు 30.4 కోట్ల మంది ఉన్నారు. డిగ్రీ పూర్తయ్యి ఇప్పటికిప్పుడు ఉద్యోగం కావాల్సినవారు 21.8 కోట్ల మంది ఉన్నారు.

400 ఓ జోకు.. 200 సీట్లే కష్టం : శశిథరూర్ సెటైర్

న్యూఢిల్లీ : ఈ లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు వస్తాయని, మరోసారి మోడీ అధికారంలోకి వస్తారని బిజెపి నేతలు పదేపదే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో 400 స్థానాల్లో గెలుస్తామని బిజెపి చెప్పడం ఒక జోక్. కాషాయ పార్టీకి ఈసారి ఎన్నికల్లో 300 సీట్లు రావడమే అసాధ్యం. కనీసం 200 స్థానాల్లో గెలవడం కూడా సవాలేనని శశిథరూర్ ఓ ఇంటర్వ్యూలో అన్నారు. దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో బిజెపి ఖాతా కూడా తెరవలేదు. 2019లో కంటే దక్షిణ భారత్‌లో బిజెపి దారుణంగా ఫెయిల్ అవుతుందన్నారు. కాగా, శశిథరూర్ తిరువనంతపురం లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ నుంచి పోటీ చేశారు. రెండవ దశలో ఈ నియోజకవర్గానికి పోలింగ్ జరిగింది. ఇక్కడి నుంచి బిజెపి తరపున కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, సిపిఐ నుంచి పి. రవీంద్రన్ పోటీ చేశారు.

బారాముల్లా స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్ : నేషనల్ కాన్ఫరెన్స్ వైస్ ప్రెసిడెంట్ ఒమర్ అబ్దుల్లా జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లా లోక్‌సభ నియోజకవర్గానికి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నేషనల్ కాన్ఫరెన్స్ ట్రెజరర్ షమ్మీ ఒబెరాయ్, జమ్మూకాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జిఎన్ మోంగాతో కలిసి ఒమర్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. బారాముల్లా స్థానం నుంచి పీపుల్స్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు సజాద్ లోన్‌తో ఒమర్ పోటీపడనున్నట్లు తెలుస్తోంది.

నాలుగు, ఐదు దశల్లో జరిగే పోలింగ్‌కి నామినేషన్‌కి మే 3 చివరితేది. ఒమర్ అబ్దుల్లా 2009 తర్వాత తొలిసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. జమ్మూ కాశ్మీర్‌కి తిరిగి రాష్ట్ర హోదా దక్కేవరకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోనని ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఆయన ప్రమాణం చేశారు. దీంతో సుమారు 20 సంవత్సరాల తర్వాత ఆయన తిరిగి మళ్లీ ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం గమనార్హం.

మోడీ పదేపదే అబద్ధాలు చెబుతున్నారు

- ప్రధాని వ్యాఖ్యలపై ఖర్గే

మోడీ తన ప్రసంగాల్లో పదేపదే అబద్ధాలు చెబుతున్నారని, అసత్యాలు వెయ్యిసార్లు పలికినా నిజాలు కావని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. గురువారం ఆయన మోడీకి రాసిన లేఖను ట్విట్టర్ (ఎక్స్) ద్వారా ప్రజలతో పంచుకున్నారు. ప్రధాని హోదాకు తగినట్టుగా భాష మాట్లాడాలని సూచించారు. మోడీ, బిజెపి నేతలు నిరాశ, నిస్పృహలో ఉన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అవినీతి, అబద్ధాలు, మాఫియా, కుటుంబపాలన, ఓటు బ్యాంక్ రాజకీయాలు అనే వాటిపై నడుస్తోందన్న మోడీ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. 1947 నుంచి రిజర్వేషన్లను వ్యతిరేకించేది ఆర్‌ఎస్‌ఎస్, బిజెపినే అని అందరికీ తెలుసన్నారు. ఆర్టికల్ 16 ప్రకారం జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మీరు ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. మీ విధానాలు, ప్రచార ప్రసంగాల పట్ల ప్రజలు ఉత్సాహంగా లేరని ఆయన తెలిపారు. పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి సమస్యలపై మాట్లాడకుండా విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. గత పదేళ్లలో మీ ప్రభుత్వ పనితీరుపై ఓట్లు అడగాలని ఆయన కోరారు. మీ నాయకులు మహిళలపై చేస్తున్న అకృత్యాలపై మాట్లాడాలన్నారు. మా మేనిఫెస్టోను యువత, మహిళలు, రైతులు, కార్మికులు పేదవారికి న్యాయం చేయడానికే తయారు చేశామని ఆయన పేర్కొన్నారు.

బొనైలో తిరుగులేని సిపిఎం

- ఎమ్మెల్యేగా లక్ష్మణ ముండా మూడు సార్లు ఎన్నిక
- ఒడిశా అసెంబ్లీలో ఒకే ఒక్కడు
- నాల్గవసారి పోటీ

ప్రజాశక్తి – శ్రీకాకుళం ప్రతినిధి

ఒడిశా రాష్ట్రం సుందర్‌ఘర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎస్‌టి రిజర్వుడు స్థానమైన బొనైకి ఒక ప్రత్యేకత ఉంది. ఒడిశాను సుమారు రెండున్నర దశాబ్దాలుగా ఏలుతూ తిరుగులేని బిజెడి (బిజూ జనతాదళ్)కి అక్కడ మాత్రం పట్టు దొరకడం లేదు. ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఈ సీటును గెలుచుకోలేకపోయింది. మరోవైపు అత్యధిక సార్లు గెలుపొందిన బిజెపి తిరిగి దక్కించుకోవడం సాధ్యపడడం లేదు. బిజెపి ఈ స్థానంలో 1990, 1995, 2000, 2009 ఎన్నికల్లో గెలుపొందింది. ఈ నియోజకవర్గం నుంచి సిపిఎం మూడు సార్లు విజయం సాధించింది. 2004, 2014, 2019 ఎన్నికల్లో విజయఢంకా మోగించింది. 2009 ఎన్నికల్లో మాత్రం 3,356 ఓట్ల స్వల్ప తేడాతో సీటును కోల్పోయింది. రాష్ట్ర అసెంబ్లీలో ఏకైక సిపిఎం ఎమ్మెల్యేగా లక్ష్మణ్‌ముండా ఉన్నారు. రెండో దశలో వచ్చే నెల 20న జరగనున్న ఎన్నికల్లో ఈ స్థానం నుంచిమళ్లీ ఆయనే బరిలో దిగుతున్నారు. ఈ నియోజకవర్గంలో హ్యాట్రిక్ కొట్టే దిశగా ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకువెళ్తున్నారు.

బొనై ప్రత్యేకత ఏమిటి?

ఒడిశాలోని మారుమూల నియోజకవర్గమైన బొనైలో 2011 జనాభా లెక్కల ప్రకారం 2,15,736 జనాభా ఉంది. ఇందులో సుమారుగా 56 శాతం ఎస్‌టి జనాభా ఉంది. మొత్తం జనాభాలో 47శాతం ఉద్యోగులు, సాధారణ కార్మికులు ఉన్నారు. ఇక్కడ ప్రధాన వృత్తి వ్యవసాయం కాగా, అధికశాతం మంది కార్మికులు నియోజకవర్గంలో ఉన్న కాల్డా మైనింగ్‌లో పనిచేస్తున్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన ఇక్కడ నిరక్షరాస్యత, నిరుద్యోగం, అటవీ హక్కుల చట్టం సరిగా అమలు కాకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. ఇక్కడ నుంచి బిజెపి తరుపున రెండు పర్యాయాలు ఎన్నికైన జుాయల్ ఓరమ్ ఎమ్మెల్యే, ఆ తర్వాత ఎంపీ, మంత్రిగా గెలిచినా ఇక్కడ ప్రజల బతుకుల్లో ఏ మాత్రం మార్పు కనిపించలేదు. అప్పటికే ఆ ప్రాంతంలో సిపిఎం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తూనే ఉంది. ఈ క్రమంలోనే ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే లక్ష్మణ ముండా సిపిఎం సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరి గిరిజనులు, కార్మికుల సమస్యలు, రైతుల సమస్యలపై సమిష్టి పోరు సాగించారు. ప్రజలతో ముడిపడి, ముందుకొచ్చే ప్రతి అంశంపై పోరాటం సాగించారు. దీంతో 2004 అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం తరుపున పోటీ చేసిన లక్ష్మణ్‌ముండాకు అక్కడ ప్రజలు పట్టం కట్టారు.

రోడ్లు లేని పరిస్థితి నుంచి అభివృద్ధి వైపుగా అడుగులు

ప్రతిపక్ష ఎమ్మెల్యే కావడంతో బిజెడి ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో, రోడ్ల మరమ్మతుల కోసం ఏకంగా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఇంటి ముందే నిరాహార దీక్షకు సైతం దిగారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక పోరాటాలు సాగించిన తర్వాత అధికారులు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేయడం ప్రారంభించారు. నియోజకవర్గంలో రూ.700 కోట్లతో ప్రతి గ్రామానికి రక్షిత నీటిని అందించారు. చాలా గ్రామాల్లో సోలార్ వాటర్ పంపులు ఏర్పాటు చేశారు. ఆందోళనల ఫలితంగా నియోజకవర్గంలో రుకుండా డ్యామ్ ప్రారంభించడంతో 74 గ్రామాలకు తాగునీరు అందే అవకాశం ఏర్పడింది. బొనై ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంకు ఏర్పాటైంది. బ్రహ్మణి నదిపై వంతెన ఏర్పాటు కావడంతో బొనై, లాహునిపారా గ్రామాలకు రాకపోకలు ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలో కోల్డ్ స్టోరేజ్, పూర్తిస్థాయిలో గిరిజనులకు పట్టాలు ఇవ్వకపోవడం వంటి అపరిష్కృత సమస్యలు ఎన్నో ఉన్నాయి. వీటి కోసం సిపిఎం అనేక పోరాటాలు సాగిస్తూనే ఉంది.


లక్ష్మణ్ ముండా

బొనైలో ప్రస్తుత పరిస్థితి

బొనాయి అసెంబ్లీ నియోజకవర్గంలో 2.27 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో సిపిఎం తరుపున సిట్టింగ్ ఎమ్మెల్యే లక్ష్మణ్ ముండా పోటీ చేస్తుండగా, బిజెపి నుంచి సేబాతి నాయక్ పోటీ పడుతున్నారు. బిజెడి నుంచి భీమ్‌సేన్ చౌదరి బరిలో ఉన్నారు. ఈ స్థానంలో కాంగ్రెస్ పోటీ చేయకుండా సిపిఎంకు మద్దతు పలుకుతోంది. అందుకు ప్రతిగా సుందర్‌ఘర్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థికి సిపిఎం మద్దతిస్తోంది. ఈ సీటును ఎలాగైనా కైవసం చేసుకోవాలని బిజెపి తీవ్ర ప్రయత్నాలు సాగిస్తోంది. ఇదంత తేలిక కాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గత ఎన్నికల్లో లక్ష్మణ్ ముండా 22,673 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. అంత వ్యత్యాసాన్ని భర్తీ చేయడం సులువు కాదనే అభిప్రాయం వినిపిస్తోంది. దీంతోపాటు నియోజకవర్గంలోని నాలుగు సమితులకు గానూ మూటింటిలో సిపిఎం అధీనంలోనే ఉండగా, జిల్లాపరిషత్ మెంబరు కూడా సిపిఎం వారే ఉన్నారు.

కలిసొచ్చిన సిఐటియు, ఆదివాసీ పోరాటాలు

బొనై నియోజకవర్గం సిపిఎంకు కంచుకోటగా మారడంలో సిఐటియు, ఆదివాసీ పోరాటాలు కలిసొచ్చాయి. ఇక్కడ సిఐటియుకు బలమైన ఓటింగ్ ఉంది. ఒక్కో బ్లాకులో 20 వేల మంది చొప్పున మూడు బ్లాకుల్లో ఉన్నారు. వీరితోపాటు ఆదివాసీలు ప్రత్యేకించి క్రిస్టియన్ ఓటర్లూ సిపిఎంనే అంటిపెట్టుకుని ఉన్నారు. ఇక్కడి కల్టా, బొర్సవా, తల్డి ఓర్‌లో పనిచేస్తున్న సుమారు ఐదు వేల మంది కార్మికుల కోసం సిఐటియు సాగించిన పోరాటాలతో వారి మద్దతు సిపిఎంకే లభిస్తోంది. భీమ్లాగూడ, రాక్సీ, రంగర పొటాసాయి, చందీపోస్టు, బర్సాను తదితర రైల్వే లోడింగ్ యూనిట్లలో పనిచేస్తున్న కార్మికులు సిపిఎం వెన్నంటే ఉన్నారు. ఎన్నికల సమయంలో వీరంతా సిపిఎం తరుపున పనిచేయడంతో, విజయం సాధించగలుగుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

కలం బాణాలు

పోలవరం కోసం రాష్ట్ర ప్రజలపై సెస్సు విధిస్తాం: పవన్



మోడీతో మాటలాడి
తెస్తామంటిరి అన్నీ
ఇప్పుడేమి ప్రజలపైన
సెస్సు పిలుపు ఫన్నీ

కేంద్రందే బాధ్యతంట
ఖ్యాతి గన్న పోలవరం
పూర్తయ్యే తెరువులేక
కలుగుతోంది కలవరం

కేంద్రం చెబితేనే ల్యాండ్ టైటిల్ చట్టం తెచ్చాం: వైసిపి ప్రభుత్వం

కేంద్రం ఆదేశంతో
రాష్ట్రం తెచ్చిన చట్టం
కాస్త కూస్త భూములున్న
సన్నకారుకే కష్టం

మోడీజీ ఎన్డీయే
ముప్పును తొలగిస్తారా
జగన్ సారు తిరిగొస్తే
తప్పును సవరిస్తారా?

జగన్, బాబు కేసులు కోర్టులే తేల్చాలి...జెడి

బాగా చెబితిరిగాని
జగమెరిగిన సత్యం
రాజకీయ రణాలతో
రణగొణధ్వనులే నిత్యం

ఇతరుల కేసులజాప్యం
జరిగిందా కుట్ర
మేము చిక్కుపడ్డామా
మోసం ఖండన పత్రా

- తె.ర

సిక్కోలు చిక్కేదెవరికి?

- టిడిపిలో చల్లారని అసంతృప్తి సెగలు
- వైసిపిలోనూ అదే పరిస్థితి

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

నామినేషన్ల పర్వం ముగిసిన తర్వాత అసమ్మతి సద్దుమణుగుతుందని టిడిపి భావించినా ఆ పరిస్థితి కనిపించడం లేదు. అభ్యర్థులను మార్చిన నియోజకవర్గాల్లో ఈ పార్టీకి ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా శ్రీకాకుళం, పాతపట్నం నియోజకవర్గాల్లో టిడిపి ఇన్‌ఛార్జులు గుండ లక్ష్మీదేవి, కలమట వెంకటరమణకు పార్టీ టికెట్లు నిరాకరించడంతో వారి అనుచరులు, అభిమానుల్లో ఆగ్రహం చల్లారలేదు. టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్, ఎంపి రామ్మోహన్‌నాయుడు గుండ అనుచరులు, కేడర్‌తో చర్చలు జరిపిన తర్వాత అభ్యర్థి గుండ శంకర్‌తో కలిసి పనిచేసేందుకు అంగీకరించినా, ప్రచారంలో అన్యమనస్కంగానే పాల్గొంటున్నారు. టిడిపి ఇన్‌ఛార్జి గుండ లక్ష్మీదేవికి పట్టున్న గార, శ్రీకాకుళంలోని అరసవల్లి తదితర ప్రాంతాలకు చెందిన నాయకులు వైసిపి గూటికి చేరిపోయారు. శ్రీకాకుళం నగరంలో వైసిపిలో కీలకంగా ఉన్న అంధవరపు వరహానరసింహం కుటుంబానికి శ్రీకాకుళం మేయర్ పదవి ఇస్తామనే ప్రతిపాదనతో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆ కుటుంబాన్ని పార్టీలోకి తీసుకున్నారు. దీంతో మేయర్ పదవిపై ఆశలు పెట్టుకున్న టిడిపి నాయకులకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. ఎన్నికల్లో ఇది కొంతమేర ప్రభావం చూపుతుందనే చర్చ నడుస్తోంది. ఇటీవల చంద్రబాబు జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో పాతపట్నం టిడిపి ఇన్‌ఛార్జి కలమట వెంకటరమణను పిలిచి బుజ్జగించారు. ఆయనకు టిడిపి జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. అయినా అక్కడ కలమట గ్రూపు సరిగ్గా పనిచేయడం లేదు. ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావే గత నెల 30న పాతపట్నంలో నిర్వహించిన సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన పరిస్థితి నెలకొంది.

ఆమదాలవలస బరిలో వైసిపి రెబల్

ఆమదాలవలస నియోజకవర్గంలో వైసిపి రెబల్ అభ్యర్థిగా సువ్వారి గాంధీ పోటీలో ఉన్నారు. నయానో, భయానో ఆయనతో నామినేషన్ ఉపసంహరించాలని ఉత్తరాంధ్ర పార్టీ పెద్దలు చేసిన ఫలితాలు ఫలించలేదు. దీంతో వైసిపి అభ్యర్థి



శాసనసభాపతి తమ్మినేని సీతారాంకు ఇక్కడ నష్టం వాటిల్లనుంది. నరసన్నపేటలో వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, అతని కుటుంబంపై ఉన్న అసంతృప్తితో ఇటీవల నాలుగు మండలాల ముఖ్య నాయకులు అంతా టిడిపిలో చేరారు. ఇక్కడ ధర్మాన కృష్ణదాస్ గడ్డు పరిస్థితిని ఎదుర్కొం టున్నారు. పలాస-కాశీబుగ్గ ఛైర్మన్ బల్ల గిరిబాబు వైసిపి ప్రచారానికి దూరంగా ఉన్నారు. పట్టణానికి చెందిన ముఖ్య నాయకుడు కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, వజ్రపుకొత్తూరు, మందస మండలాలకు చెందిన పలువురు నాయకులు టిడిపిలో చేరారు. ఇక్కడ పశు సంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, టిడిపి అభ్యర్థి గౌతు శిరీష నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు.

ఇచ్ఛాపురంలోనూ వైసిపి, టిడిపి అభ్యర్థుల మధ్య నువ్వానేనా అన్నట్లుగా ప్రచారం సాగుతోంది. టెక్కలి కాంగ్రెస్ పార్టీ నుంచి కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి బరిలో నిలవడంతో వైసిపి ఓట్లకు గండి పడే అవకాశం ఉందనే చర్చ నడుస్తోంది. ఇచ్ఛాపురంలో వైసిపిలో గ్రూపుల పోరు కొనసాగుతోంది. ఎమ్మెల్సీ నర్తు రామారావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మితో వైసిపి అభ్యర్థి పిరియా విజయకు పొసగడం లేదు.

చెమటోడ్చుతున్న సిట్టింగ్ ఎంపి రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం ఎంపి స్థానానికి టిడిపి తరపున సిట్టింగ్ ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, వైసిపి నుంచి పేరాడ తిలక్, కాంగ్రెస్ నుంచి పేడాడ పరమేశ్వరరావు బరిలో ఉన్నారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎంపిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు వరుసగా విజయం సాధించారు. మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈసారి టిడిపి పరిస్థితి అంత సానుకూలంగా కనిపించడం లేదు. అభ్యర్థుల ఎంపికలో టిడిపి తీసుకున్న నిర్ణయాలు, గ్రూపుల పోరు గెలుపు అవకాశాలను కొంతమేర కష్టంగా మారతాయనే అభిప్రాయం వినిపిస్తోంది.

మరోవైపు వైసిపి కూడా ఎలాగైనా ఈ సీటును దక్కించుకోవాలని అన్ని రకాల ప్రయత్నాలూ సాగిస్తోంది. 2019 ఎన్నికల్లో పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు గానూ ఐదు చోట్ల అభ్యర్థులు ఘన విజయం సాధించినా వైసిపి ఎంపి సీటును కోల్పోయింది. నరసన్నపేట, పలాస, పాతపట్నం స్థానాల నుంచి వైసిపి అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందారు. అక్కడ మాత్రం టిడిపి ఎంపి అభ్యర్థికి మెజార్టీ వచ్చింది. దీంతో ఈసారి క్రాస్ ఓటింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది.

వేర్వేరు రాజకీయ పార్టీల్లో ఉంటున్నా ధర్మాన, కింజరాపు కుటుంబాల మధ్య రాజకీయ అవినాభావ సంబంధం ఇటీవల వరకు కొనసాగుతూ వస్తోంది. శ్రీకాకుళం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్‌కు సీటు ఇప్పించి, గెలిపించే బాధ్యతను తీసుకున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు తాజాగా వైసిపి కేడర్‌ను ఫిరాయింపులకు ప్రోత్సహిస్తున్నారు. ఇది ధర్మాన వర్గానికి తీవ్ర ఆగ్రహం తెప్పించినట్లు తెలుస్తోంది. దీంతో ఈసారి శ్రీకాకుళం, నరసన్నపేట నియోజకవర్గాల నుంచి ఎంపి అభ్యర్థి రామ్మోహన్‌నాయుడుకు సహకారం ఉండకపోవచ్చన్న చర్చ నడుస్తోంది. పలాస నియోజకవర్గం నుంచి కూడా గత ఎన్నికల్లో టిడిపికి భారీగానే క్రాస్ ఓటింగ్ జరిగింది. పలాస నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసిన మంత్రి సీదిరి అప్పలరాజు ఎంపి అభ్యర్థి గెలుపుపై పెద్దగా పట్టించుకోలేదని విమర్శలు ఎదుర్కొన్నారు. మంత్రి అప్పలరాజు, టిడిపి ఎంపి అభ్యర్థి రామ్మోహన్‌నాయుడు మధ్య గత కొంతకాలంగా మాటల యుద్ధం కొనసాగుతోంది. అది ఇప్పుడు తీవ్రస్థాయికి చేరింది. దీంతో అక్కడ్నుంచి టిడిపి ఎంపి అభ్యర్థికి ఒక్క ఓటు కూడా క్రాస్ ఓటింగ్ జరగకుండా మంత్రి అప్పలరాజు పట్టుదలతో పనిచేస్తున్నట్లు తెలిసింది.

గట్టి పోటీ ఇవ్వనున్న పేడాడ పరమేశ్వరరావు

శ్రీకాకుళం పార్లమెంటుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పేడాడ పరమేశ్వరరావు కూడా ఈసారి భారీగానే ఓట్లు రాబడతారని కాంగ్రెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. టిడిపి ఎంపి కె రామ్మోహన్‌నాయుడు, వైసిపి ఎంపి అభ్యర్థి పేరాడ తిలక్‌కు లేని గుర్తింపు డాక్టరేట్ పేడాడ పరమేశ్వరరావుకు ఉంది. గతంలో కమ్యూనిస్టు ఉద్యమాల్లో పాలుపంచుకున్న వ్యక్తి ఆయన. ప్రజా సమస్యలపై నాయకులను నిలదీయ గల సమర్థుడు. మూలపేట పోర్టు నిర్వాసితులకు అండగా పోరాటాలు కొనసాగిస్తున్నారు.

రాష్ట్ర ఓటర్లు మొత్తం 4.14 కోట్లు

- 46,389 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- రూ.203 కోట్లు విలువైన నగదు, వస్తువుల సీజ్
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఎంకె మీనా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఓటర్ల తుది జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. నామినేషన్ల ప్రక్రియ పూర్తయిన వరకు అంటే ఏప్రిల్ 25 వరకు అప్‌డేట్ చేసిన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా గురువారం సచివాలయంలో వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 4,13,33,702 మంది సాధారణ ఓటర్లు ఉన్నారని, వీరిలో పురుష ఓటర్లు 2,02,74,144 కాగా.. మహిళా ఓటర్లు 2,10,56,137 అని ప్రకటించారు. వీరితోపాటు 68,185 (65,707 పురుష, 2,478 మహిళా) సర్వీసు ఓటర్లు, 3,421 థర్డ్‌జెండర్ ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలియజేశారు. ఈ ఏడాది జనవరిలో ముద్రించిన ఎలక్టోరల్ స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 సమయానికి 4,08,07,356 ఓటర్లు ఉన్నారని అప్పటి నుంచి ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చే సమయానికి మరో 5,94,631 ఓటర్లు పెరిగారని తెలిపారు. ఇక ఈ ఎన్నికలకు సంబంధించి మొత్తం 46,389 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల కోసం 1.60 లక్షల బ్యాలెట్ యూనిట్లు ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. 10 పార్లమెంటు నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గంలో 30కు పైగా అభ్యర్థులు పోటీపడుతుండటంతో బ్యాలెట్ యూనిట్ల సంఖ్య అనుకున్నదానికంటే పెరిగిందని చెప్పారు.

రూ.203 కోట్ల నగదు సీజ్

ఎన్నికల షెడ్యూల్ విడుదలైన దగ్గర్నుంచి ఇప్పటి వరకు రూ.203 కోట్ల విలువైన నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులను సీజ్ చేశామని, మొత్తం 9,337 కేసులు నమోదు చేశామని చెప్పారు. ఎన్నికల సమయంలో హింస, ఇతర ఇబ్బందికర సమస్యలు సృష్టిస్తారనే అనుమానంతో ఇప్పటి వరకు 72,416 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఇక సి-విజిల్ యాప్ ద్వారా 16,345 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో 95 శాతం కేసులను 100 నిమిషాల్లోనే పరిష్కరించామని చెప్పారు. రాష్ట్రంలోని గోవా, హర్యానా, తెలంగాణ, యానాం రాష్ట్రాల నుంచి మద్యం వస్తున్నట్లు గుర్తించామని, వీటికి సంబంధించి ఆయా రాష్ట్రాల సిఎస్, డిజిపిలకు ఎన్నికల కమిషన్ తరపున సంప్రదిస్తున్నామని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి 3.30 లక్షల సిబ్బంది సేవలను వినియోగించకోబోతున్నట్లు మీనా పేర్కొన్నారు.

గ్లాసు, కమలం ప్రభావమెంత?

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

గత ఎన్నికల్లో కనీస ఉనికిని కూడా కోల్పోయిన భారతీయ జనతా పార్టీ, ఒకే ఒక్క సీటుతో చతికిలపడ్డ జనసేన ఈసారి ఎన్నికల్లో కొంతైనా ప్రభావాన్ని చూపించుకునేందుకు బరిలోకి దిగుతున్నాయి. ఈ రెండు పార్టీలు ఈసారి టిడిపితో పొత్తుతో ముందుకెళ్లాలని నిర్ణయించుకోవడంతో కొన్ని సీట్లయినా దక్కుతాయన్న ఆశతో ఉండడం గమనార్హం. అలాగే వామపక్ష పార్టీలతో కలిసి వెళ్తున్న కాంగ్రెస్ ఈసారి తమ ఓటు బ్యాంకును పెంచుకోవాలని యోచిస్తోంది.

2019 ఎన్నికల్లో పోటీ చేసిన జనసేన పార్టీ కేవలం ఒకే ఒక్క సీటులో విజయం సాధించగా, పార్టీ అధినేత పోటీ చేసిన రెండు స్థానాల్లో పరాజయాన్ని చవిచూశారు. ఈ ఎన్నికల్లో 137 స్థానాల్లో పోటీచేసిన ఆ పార్టీకి 5.53 శాతం ఓట్లు వచ్చాయి. మొత్తం 3,14,09,811 ఓట్లు పోలుకాగా, అందులో జనసేనకు 17 లక్షల వరకు మాత్రమే ఓట్లు పోలయ్యాయి. 173 స్థానాల్లో పోటీచేసిన బిజెపికి కేవలం 0.84 శాతం ఓట్లు రావడం, అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రాకపోవడం గమనార్హం. ఆ పార్టీ అభ్యర్థులకు

మొత్తం 2.63 లక్షల ఓట్లు మాత్రమే పడ్డాయి.

పొత్తుపైనే ఆశలన్నీ..

టిడిపితో కలిసి వెళ్లడంతో ఈ ఎన్నికల్లో తమ ఓటు బ్యాంకు పెరుగుతుందన్న ఆశాభావాన్ని బిజెపి, జనసేన వ్యక్తం చేస్తున్నాయి. టిడిపి పోటీ చేయకుండా జనసేన, బిజెపి అభ్యర్థులు బరిలో ఉండే స్థానాల్లో టిడిపి కేడర్ నుంచి ఎంతవరకు సహకారం ఉంటుందన్నదానిపైనే ఆ రెండు పార్టీల ఓటు బ్యాంకు పెరుగుదల ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.

కొత్త ఉత్సాహంతో కాంగ్రెస్..

గత ఎన్నికల్లో 174 స్థానాల్లో పోటీ చేసి.. ఎక్కడా డిపాజిట్ కూడా దక్కని కాంగ్రెస్ పార్టీ ఈసారి శక్తిమంతంగా బరిలోకి దిగాలని యోచిస్తోంది. గత ఎన్నికల్లో 1.17 శాతం ఓట్లతో 3.68 లక్షల ఓట్లను మాత్రమే సాధించిన ఈ పార్టీ కొత్త కేడర్, కొత్త నాయకత్వంతో ఈసారి బరిలోకి దిగుతుండటం విశేషం. అనేక ప్రాంతాల్లో మంచి పట్టున్న వామపక్షాలతో కలిపి ఈసారి ఎన్నికలకు దిగుతున్న ఈ 'ఇండియా ఫోరం' ఈసారి ఓటు బ్యాంకును గణనీయంగా పెంచుకోవాలని, వీలైనన్ని ఎక్కువ సీట్లతో ఆంధ్రాలో మరోసారి పాగా వేయాలని భావిస్తోంది. మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె షర్మిల నేతృత్వంలో, వామపక్షాల మిత్రత్వంతో బరిలోకి దిగుతోంది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో సీనియర్ నేతలు ఒక్కసారిగా కాంగ్రెస్‌లోకి తరలి వస్తుండడంతో ఆ పార్టీలో కొత్త ఉత్సాహం ఉరకలేస్తోంది. అందుకే సీట్లు, ఓట్లు కూడా పెరుగుతాయని ఫోరం అంచనా వేస్తోంది.

'తూర్పు'లో రాజకీయ వేడి

- వైసిపి, టిడిపి కూటమి విస్తృత ప్రచారం
- ఇండియా బ్లాక్‌లో నూతనోత్సాహం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

పోటీలో ఉన్న అభ్యర్థులెవరో తేలడంతో తూర్పుగోదావరి జిల్లా రాజకీయాలు మరింత వేడెక్కాయి. వైసిపి, టిడిపి-బిజెపి-జనసేన, ఇండియా బ్లాక్ అభ్యర్థులు సమరోత్సాహంతో ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే ప్రధాన పార్టీల తరపున కొందరు నేతలు ప్రచారంలో పాల్గొనగా, మరికొంతమంది నేతలు ఈ వారంలో ప్రచారానికి రానున్నారు. తెలుగుదేశం కూటమి అభ్యర్థులను కలవరానికి గురిచేసిన గుర్తుల గుబులుకు బుధవారం రాత్రి ఈ నియోజకవర్గంలో పాక్షికంగా తెరపడింది. రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో రాజానగరం, నిడదవోలు అసెంబ్లీ స్థానాల్లో జనసేన పోటీచేస్తుండడంతో పార్లమెంటరీ స్థానానికి పోటీ చేస్తున్న 12 మంది అభ్యర్థులెవ్వరికీ జనసేన గుర్తు గాజు గ్లాస్‌ను కేటాయించలేదు...అయితే రాజమహేంద్రవరం సిటీ అసెంబ్లీ స్థానానికి పోటీచేస్తున్న రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడా శ్రీనివాస్‌కు (ఈయన ఎంపి స్థానానికి పోటీలో ఉన్నారు) గాజు గ్లాస్‌ను కేటాయించారు. ఈ నేపథ్యంలో టిడిపికి బదిలీ కావాల్సిన జనసేన ఓట్లు చీలే అవకాశం కన్పిస్తోంది.

రాజమహేంద్రవరం ఎంపి స్థానానికి వైసిపి నుంచి డాక్టర్ గూడూరు శ్రీనివాస్, టిడిపి కూటమి తరపున బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి, ఇండియా బ్లాక్ తరపున కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు... ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నారు. గత ఐదేళ్లలో బిజెపి ...వివిధ సందర్భాల్లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లులకు వైసిపి, టిడిపి బేషరతుగా మద్దతు పలకడం, మైనార్టీలు, క్రిస్టియన్ల పట్ల బిజెపి అనుసరిస్తున్న విధానాలతో మళ్లీ వారు ఇండియా బ్లాక్ వైపు మొగ్గుచూపుతున్నారు. రుద్రరాజుకు మద్దతుగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఇప్పటికే విస్తృత ప్రచారం గావించారు. వీరి పర్యటన అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం వేడెక్కింది. బిజెపి రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని, దానితో అంటకాగుతున్న టిడిపి, వైసిపి, జనసేన పార్టీల వైఖరులను వారు ఆయా సభల్లో వివరించారు.

రాజమహేంద్రవరం సిటీలో టిడిపి అభ్యర్థి ఆదిరెడ్డి వాసు, వైసిపి అభ్యర్థి మార్గాని భరత్ రామ్, కాంగ్రెస్ అభ్యర్థి బోడా వెంకట్ బరిలో ఉన్నారు. వారి మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్టుగా మారింది. వైసిపి, టిడిపి అభ్యర్థుల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాజకీయ వేడి తారాస్థాయికి చేరుకుంది. రాజమహేంద్రవరం రూరల్‌లో ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై జనసైనికుల్లో వ్యతిరేకత ఉంది. జనసేన పార్టీ ...ఈ స్థానం నుండి పోటీచేయకుండా గోరంట్లే అడ్డుపడ్డారనే అభిప్రాయం వారిలో మెండుగా ఉంది. ఈ పరిస్థితులను వైసిపి అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అవకాశంగా మార్చుకున్నారు. రామచంద్రాపురం నుంచి ఇక్కడకు వలస వచ్చినప్పటికీ వైసిపి నేతలను కలుపుకుని వెళుతున్నారనే అభిప్రాయం ఉంది. మరోపక్క ఇండియా బ్లాక్ తరపున కాంగ్రెస్ అభ్యర్థి బాలేపల్లి మురళీధర వామపక్షాలతో కలిసి గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం గావిస్తున్నారు.

అనపర్తిలో మొన్నటివరకూ టిడిపి నేతగా ఉన్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బిజెపి తరపున పోటీచేస్తున్నారు. వైసిపి అభ్యర్థి సత్తిసూర్యనారాయణ రెడ్డి తనదైన శైలిలో ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇక్కడ నుంచి కాంగ్రెస్ తరపున డాక్టర్ ఎల్ల శ్రీనివాసరావు బరిలో ఉన్నారు. చివరి నిముషంలో టికెట్ కోసం బిజెపిలోకి మారారనే విమర్శలు రామకృష్ణారెడ్డి ఎదుర్కొంటున్నారు.

రాజానగరంలో జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ, వైసిపి అభ్యర్థి జక్కంపూడి రాజా, కాంగ్రెస్ అభ్యర్థి ముంద్రు వెంకటశ్రీనివాస్ మధ్య పోరు జరుగుతోంది. ఇక్కడ ఏ పార్టీ అయినా స్వల్ప మెజారిటీతోనే గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొవ్వూరు నుంచి గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు, గోపాలపురం నుంచి కొవ్వూరు ఎంఎల్ఎ, మంత్రి తానేటి వనిత పోటీలో ఉన్నారు. కొవ్వూరులో టిడిపి నుంచి మాజీ ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నుంచి అరిగెల ఆరుణకుమారి ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నారు. ఇక్కడ త్రిముఖ పోరు నెలకొంది. గోపాలపురం నుంచి చంద్రబాబుకు సన్నిహితుడు మద్దిపాటి వెంకటరాజు టిడిపి నుంచి బరిలో ఉన్నారు. ఇక్కడ వనిత, వెంకటరాజు మధ్య ద్విముఖ పోరు నెలకొంది.

నిడదవోలులో వైసిపి నుంచి జి. శ్రీనివాసనాయుడు, జనసేన నుండి కందుల దుర్గేష్, కాంగ్రెస్ నుంచి పెద్దిరెడ్డి సుబ్బారావు తలపడుతున్నారు. ఈ నియోజక వర్గంలో మాజీ ఎంఎల్ఏ బూరుగుపల్లి శేషారావు టిడిపి టికెట్ ఆశించి భంగపడ్డారు. అయితే ఆ పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాలతో దుర్గేష్‌కు మద్దతుగా విస్తృత ప్రచారం చేస్తున్నారు. జనసేన గెలుపు టిడిపి సహకారంపైనే ఆధార పడి ఉంది. నాయకులతో పాటు క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఏ మేరకు సహకరిస్తారో వేచి చూడాల్సి ఉంది.

దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలి

- సినీ నటుడు బాలకృష్ణ

ప్రజాశక్తి-చీపురుపల్లి/విజయనగరం కోట

చీపురుపల్లి సభలో మాట్లాడుతున్న బాలకృష్ణ

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలని సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. విజయనగరం జిల్లాలోని చీపురుపల్లి, విజయనగరంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అన్ని రంగాలనూ జగన్ అధోగతి పాల్జేశారని విమర్శించారు. మడం తిప్పనన్న ఆయన మెడలు తిప్పుకున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 20 వేల వరకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నా ఇంత వరకు భర్తీ చేయలేదన్నారు. ఎన్నికలకు ముందు నామమాత్రపు పోస్టులతో డిఎస్‌సి విడుదల చేసి నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో 12,383 పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఉన్నారని, వారు ఏ విధంగా విద్యార్థులకు పాఠాలు చెప్పగలరని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు లేని పాఠశాలలకు రంగులు వేసి మేడి పండులా చూపిస్తున్నారే తప్ప అక్కడ విద్యార్థులకు ఎటువంటి విద్య అందడంలేదన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏడుసార్లు విద్యుత్తు ఛార్జీలు పెంచారని, ఆర్‌టిసి ఛార్జీలు ఐదుసార్లు పెరిగాయని అన్నారు. టిడిపి అమలు చేయబోయే సూపర్ సిక్స్‌తోపాటు మెగా మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు శ్రమించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆయా సభల్లో కూటమి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు కలిశెట్టి అప్పలనాయుడు, కిమిడి కళా వెంకటరావు, పి.అదితి విజయలక్ష్మి గజపతిరాజు పాల్గొన్నారు.

డబ్బు, మద్యం సీసాలు స్వాధీనం

ఎన్‌టిఆర్ జిల్లాలోని వీరులపాడు మండలంలో అక్రమంగా తరలిస్తున్న 908 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పల్లంపల్లి గ్రామ శివారులో పోలీసులు తనిఖీల్లో భాగంగా అప్పి ప్యాసింజర్ ఆటోలో మద్యం సీసాలు గుర్తించారు. షేక్ అహ్మద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం మధిర మండలంలోని చిలుకూరు గ్రామం బెల్టు షాపులో ఈ మద్యం కొనుగోలు చేసినట్లు నిందితుడు తెలిపాడు. ఈ మద్యం విలువ రూ.1.16 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నెల్లూరు జిల్లా బిట్రగుంట పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 395 మద్యం సీసాలు పోలీసులు సీజ్ చేశారు. తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రూ. 45 వేలు విలువ గల టిడిపి పంప్లేట్స్‌లను మర్రిపాడు పరిధిలో స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

సంపాదకీయం

గళమెత్తిన విద్యార్థిలోకం

యుద్ధోన్మాదంతో పాలస్తీనా ప్రజలను బలిగొంటున్న ఇజ్రాయిల్ పాలకుల అమానుషత్వాన్ని, నిరంకుశత్వాన్ని నిరసిస్తూ, అమెరికా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థిలోకం పెద్దపెట్టున గళం వినిపిస్తోంది. తక్షణమే ఈ దారుణ మారణ హోమానికి స్వస్తి పలకాలని డిమాండు చేస్తోంది. కళ్లెదుటే జరుగుతున్న ఘోరకలిని అడ్డుకోకుండా, ఆ అకృత్యాన్ని అడ్డదారుల్లో ఎగదోస్తున్న అమెరికా పాలకులకు ఈ పరిణామం మింగుడుపడటం లేదు. నిరసన గళాలను ఎలాగైనా అదిమేయాలని దుందుడుకు చర్యలకు దిగుతోంది. ఒకపక్క భావ ప్రకటనాస్వేచ్ఛకు భంగం కలిగించబోమని చెబుతూనే, యూనివర్సిటీల్లో అడుగడుగునా పోలీసు బలగాలను మోహరించింది. గొంతెత్తిన విద్యార్థులను అప్రజాస్వామికంగా అరెస్టు చేయించింది. క్రమశిక్షణ చర్యల పేరిట వేధింపుల పర్వానికి తెర తీసింది. భయపెట్టాలనుకోవటం ద్వారా కాదు; భరోసా ఇవ్వటం ద్వారా మాత్రమే ఆగ్రహావేశాలు చల్లారతాయన్న ప్రజాస్వామిక సూత్రాన్ని విస్మరించింది. విశ్వ విద్యాలయాలంటే వేయి ఆలోచనలు సంఘర్షించి, నూరు భావాలు వికసించే విజ్ఞాన ప్రాకారాలు. సర్వ మానవాళి సుఖసంతోషాలతో వర్థిల్లటానికి కొత్త ఆలోచనలూ, ఆచరణలూ మోసులెత్తాల్సిన అక్షర క్షేత్రాలు. అలాంటి చోట, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు తమదే గొప్ప దేశమని బాజాలు భజాయించే చోట నిరసన గళాలపై అమెరికా అధికార గణం విరుచుకుపడుతున్న తీరు దాని ద్వంద్వ ప్రమాణాలకు, దౌర్జన్య కాండకూ అద్దం పడుతోంది.

అసలు అమెరికా అన్ని యూనివర్సిటీల్లో విద్యార్థులు ఇంతగా హోరెత్తటానికి కారణం ఏమిటి? దాదాపు ఏడు నెలల నుంచి ఇజ్రాయిల్ బలగాలు విచక్షణారహితంగా పాలస్తీనా ప్రజల మీద పాశవికంగా యుద్ధకాండ సాగిస్తున్నా - అమెరికా అడ్డుకునే ప్రయత్నం చేయటం లేదు. నెతన్యాహు రక్తదాహానికి ఇప్పటికే 35 వేల మంది బలయ్యారు. అందులో 14 వేల మంది పిల్లలే! హాస్పటళ్ల మీద, శరణార్థి శిబిరాలపైనా, ఆకలితో నకనకలాడుతున్న నిరాశ్రయుల పైనా, పాఠశాలల పైనా బాంబులతో, కాల్పులతో ఇజ్రాయిల్ మూకలు విరుచుకుపడుతున్నా అమెరికా 'అయ్యో .. పాపం!' అనటం లేదు. అంతర్జాతీయ సమాజం తీవ్రంగా విమర్శిస్తున్నా, ఈ పైశాచికాన్ని ఆపాలని సూచిస్తున్నా ఇజ్రాయిల్ లెక్క పెట్టటం లేదు. పాలస్తీనా భూభాగాన్ని దౌర్జన్యపూరితంగా ఆక్రమించటమే కాక, ఓ పక్కకు జరిగిపోయి తల దాచుకుంటున్న ఆ దేశ ప్రజలపై నిరంతరం దాడులు చేస్తూనే ఉంది. ఈ దురాక్రమణదారుకు అమెరికా అన్ని వేళలా ఆయుధ, ఆర్థిక, దౌత్యపరమైన సహాయ సహకారాలు అందిస్తూనే ఉంది. ఈ ధూర్త ధోరణిపై ఐక్యరాజ్య సమితితో సహా ప్రపంచ దేశాలు అభ్యంతరం చెబుతున్నా దాని వైఖరిలో ఎలాంటి మార్పూ లేదు. అమెరికా దన్ను చూసుకొని, ఇజ్రాయిల్ యుద్ధాన్ని అంతకంతకూ విస్తరిస్తోంది.

వర్తమాన కాలంలో ఈ భూగోళం మీద ఇంతటి యుద్ధోన్మాదం చెలరేగుతున్నప్పుడు విశ్వవిద్యాలయాలు, విద్యార్థులూ స్పందించటం సహజ పరిణామం. దానిని కూడా బైడెన్ - నెతన్యాహు జోడీ వక్రరీతిన వ్యాఖ్యానించే దుస్సాహసం చేసింది. విద్యార్థుల యుద్ధ వ్యతిరేక గళాన్ని యూదు వ్యతిరేక చర్యగా అభివర్ణించింది. నిరసనల ఉద్దేశాన్ని పాఠంగా తీసుకొని, యుద్ధకావరాన్ని వదులుకోవాల్సింది పోయి, విద్యార్థులను మరింత రెచ్చగొట్టే ఉన్మాద ప్రేలాపనలకు బరి తెగించింది. అరెస్టులు, కేసులు, బహిష్కరణలు, పోలీసు మోహరింపులు, అశ్విక దళాల ఉసిగొలుపు చర్యలతో యూనివర్సిటీల్లో ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించింది.

జరుగుతున్న పరిణామాలన్నిటినీ ప్రపంచం కళ్లారా చూస్తోంది. అమెరికా ఇకనైనా కళ్లు తెరచి, యుద్ధోన్మాద నెతన్యాహుకి కళ్లెం వేయాలి. నిరంకుశ, నిరంతర మారణహోమానికి స్వస్తి చెప్పించాలి. ఆక్రమిత పాలస్తీనా భూభాగాల నుంచి తక్షణమే వైదొలగి, అక్కడి ప్రజలకు కలిగించిన నష్టానికి పరిహారం చెల్లించాలి. ఇజ్రాయిల్ బేషరతుగా అలా వ్యవహరించేలా దానికి దాపుగా నిలిచిన అమెరికాయే అన్ని చర్యలూ చేపట్టాలి. అలాకాక విద్యార్థుల నిరసనలపై అణచివేత చర్యలను కొనసాగిస్తే- అది దాని పక్షపాతాన్ని, ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణినీ ప్రదర్శించడమే అవుతుంది. బంతిని బలంగా నేలకేసి కొడితే, అది అంతే బలంగా పైకి లేస్తుంది. ఇది మరవకూడని ప్రకృతి సూత్రం!

మహనీయుల మాట

**హింస ప్రతి హింసకు దారి తీస్తుంది.
అందుచేత పరమత సహనం కావాలి.
మతాన్ని అనుసరించడం,
అనుసరించకపోవడం
ప్రజల ఇష్టాయిష్టాలకు వదిలివేయాలి.**

- పీరీ బాయల్,

17వ శతాబ్దపు నాస్తికుడు

విశ్లేషణ

అసమానతల భారతం

ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున ఆర్థిక అసమానతలు వున్న దేశం మనది మాత్రమే కావడం విశ్వ గురువు సాధించిన ఘనత. తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, తల దాచుకోవడానికి ఇల్లు లేక కోట్లాది మంది స్వతంత్ర దేశ పౌరులు దిక్కుతోచని స్థితిలో వుంటే, కేవలం 9,223 మంది దగ్గర దేశ సంపదలో 16.8 శాతం పోగుబడడం దేశం ఎదుర్కొంటున్న సర్వ అరిష్టాలకు, కష్టాలకు మూల కారణం. ఇంత పెద్ద ఎత్తున ఆర్థిక అసమానతలు వున్న దేశంలో పార్టీల తక్షణ అత్యవసర కర్తవ్యం దేశ సంపదను పున:పంపిణీ చేయడం, అసమానతలను రూపుమాపడం. ఇందుకు విరుద్ధంగా దేశ ప్రధాని 'వారు గెలిస్తే మీ సంపద పంచుతారంటూ' హిందువులను రెచ్చగొట్టి ఎన్నికల గండాన్ని గట్టెక్కాలని చూస్తున్నారు. దేశంలో అత్యధికమంది హిందువులే అయినప్పుడు పేదల్లో అత్యధికమంది కూడా హిందువులే కదా! మరి వారు అభివృద్ధి కావాలంటే సంపద, ఆదాయం పున:పంపిణీ జరగాలి కదా?

మొత్తం దేశ జాతీయ ఆదాయం, సంపద కేవలం ఒక్క శాతంగా వున్న కొద్ది మంది దగ్గరే సగానికి పైగా పోగుబడింది. బ్రిటీష్ కాలం నాటికంటే ఆర్థిక అసమానతలు దేశంలో భారీగా పెరిగాయని నోబెల్ బహుమతి గ్రహీత థామస్ పికెట్టీ, ఆయన సహచర నలుగురు సుప్రసిద్ధ ఆర్థికవేత్తలు ఇటీవలే ప్రకటించారు. 'వరల్డ్ ఇనీక్వాలిటీ ల్యాబ్' అనే వీరి అధ్యయన నివేదిక దేశంలోని సంపద, ఆదాయ వ్యత్యాసాలను బట్టబయలు చేసింది. వంద రూపాయల దేశ ఆదాయంలో 60 రూపాయలు అత్యంత ధనికులైన పది శాతం మంది దగ్గరకు చేరుతుంటే, దిగువన వున్న 50 శాతం మంది ప్రజల దగ్గరకు కేవలం 15 రూపాయలు మాత్రమే చేరుతుందని చెప్పారు. ఇంతకంటే దారుణంగా దేశ సంపదలో నూటికి 65 రూపాయలు కేవలం ఒక్క శాతం సంపన్నుల వద్దకు చేరిందని ఇది బ్రిటీష్ పాలనను తలదన్నేటట్టుగా వుందని తేల్చారు. ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున ఆర్థిక అసమానతలు వున్న దేశం మనది మాత్రమే కావడం విశ్వ గురువు సాధించిన ఘనత. తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, తల దాచుకోవడానికి ఇల్లు లేక కోట్లాది మంది స్వతంత్ర దేశ పౌరులు దిక్కుతోచని స్థితిలో వుంటే, కేవలం 9,223 మంది దగ్గర దేశ సంపదలో 16.8 శాతం పోగుబడడం దేశం ఎదుర్కొంటున్న సర్వ అరిష్టాలకు, కష్టాలకు మూల కారణం. ఇంత పెద్ద ఎత్తున ఆర్థిక అసమానతలు వున్న దేశంలో పార్టీల తక్షణ అత్యవసర కర్తవ్యం దేశ సంపదను పున:పంపిణీ చేయడం, అసమానతలను రూపుమాపడం. ఇందుకు విరుద్ధంగా దేశ ప్రధాని 'వారు గెలిస్తే మీ సంపద పంచుతారంటూ' హిందువులను రెచ్చగొట్టి ఎన్నికల గండాన్ని గట్టెక్కాలని చూస్తున్నారు. దేశంలో అత్యధికమంది హిందువులే అయినప్పుడు పేదల్లో అత్యధికమంది కూడా హిందువులే కదా! మరి వారు అభివృద్ధి కావాలంటే సంపద, ఆదాయం పున:పంపిణీ జరగాలి కదా?

వి. రాంభూపాల్

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి 1980 వరకు పాలకులు అనుసరించిన స్వావలంబన విధానాలు దేశంలో ఆర్థిక అసమానతల వ్యత్యాసం భారీగా పెరగకుండా కొంత మేరకు నిరోధించాయి. ఈ విధానాలను సోషలిస్టు విధానాలని నాటి పాలకులు చెప్పుకున్నా, నేటి పాలకులు విమర్శించినా అవి వాస్తవానికి సోషలిస్టు ఆర్థిక విధానాలు కాదు. స్వాతంత్రోద్యమ స్ఫూర్తి నుండి వచ్చిన కొన్ని ప్రజారంజక విధానాలు. రాజరిక వ్యవస్థ అంతం కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, భూమి కోసం, వేతనాల కోసం కమ్యూనిస్టులు జరిపిన నాటి ఉద్యమాలు పాలకుల విధానాలను కచ్చితంగా ప్రభావితం చేసాయి. అందుకనే వారికి ఇష్టం వున్నా లేకున్నా భూ పంపిణీ గురించి, పేదరిక నిర్మూలన గురించి, సంక్షేమ రాజ్యం గురించి మాట్లాడారు, అందులో కొంతైనా అమలు చేసారు. అందుకే 1980 వరకు ఆర్థిక అసమానతలు వేగంగా పెరగలేదు. అయితే చిట్కాలతో, ఎన్నికల జిమ్మిక్కులతో ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కావు. అందుకే ఆ కాలంలో ప్రజల కొనగోలు శక్తి తగ్గిపోవడంతో పాటు, సంపన్నుల ఆదాయాలు పెరిగాయి. దిగుమతులు పెరగడంతో విదేశీ అప్పులు పెరిగాయి. దేశం ఎదుర్కొంటున్న ఈ సర్వరోగాలకు ప్రపంచీకరణే పరిష్కారమని పాలకులు ఊదరగొట్టారు. ప్రజలను ముఖ్యంగా మధ్యతరగతి వారిని నమ్మించారు. 1991లో ప్రారంభించిన నూతన ఆర్థిక విధానాలు 2000 సంవత్సరం ప్రారంభం నాటి నుండి రాకెట్ వేగంతో అసమానతలు పెరగడానికి కారణమయ్యాయని ఈ నివేదిక తెలిపింది. ఇన్నాళ్ళుగా వామపక్ష పార్టీలు, మేధావులు చెబుతున్నది అక్షర సత్యమని పికెట్టీ బృంద అధ్యయనం నిర్ధారించింది.

1961లో అట్టడుగున వున్న 50 శాతం మంది ప్రజల దగ్గర దేశ సంపదలో 11.4 శాతం వుండగా 2023 నాటికి అది కేవలం 6.5 శాతానికి దిగజారింది. మధ్యతరగతిగా వున్న 40 శాతం మంది దగ్గర 43.7 శాతం సంపద నుండి 29 శాతానికి తగ్గిపోయింది. ఈ పరిస్థితి వీరి కొనుగోలు శక్తిని మరింతగా దెబ్బ తీసింది. కానీ ఇదే కాలంలో ఒక్క శాతంగా వున్న సంపన్నుల వద్ద 12 శాతం నుండి 40 శాతానికి, అందులో 0.1 శాతంగా వున్న అతి సంపన్నుల దగ్గర 3.2 శాతం నుండి 29 శాతం దేశ సంపద కేంద్రీకరించబడింది. ఈ సంపద బలంతో ప్రభుత్వ విధానాలను తమకు అనుకూలంగా మార్చుకోవడమే కాక అన్ని వ్యవస్థలను తమ స్వాధీనంలోకి తీసుకుంటున్నారు. ప్రశ్నిస్తున్న కమ్యూనిస్టులను చట్టసభల్లోకి రాకుండా నిరోధిస్తున్నారు. దేశ దారిద్ర్యానికి, పేదరికానికి మూల కారణం సంపద కొద్ది మంది దగ్గర పోగుబడడం. అంతర్జాతీయ నివేదికలే కాదు... జాతీయ స్థాయిలో అనేక మంది మేధావులు, అధ్యయన బృందాలు ఇదే విషయాన్ని నిర్ధారిస్తున్నా దేశ పాలకులకు ఏమాత్రం పట్టడంలేదు. దీనికి భిన్నంగా మా పాలనలో దేశం వేగంగా అభివృద్ధి చెందిందని, త్వరలో ప్రపంచ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని మోడీ చెబుతున్నారు. దేశ జనాభాలో దిగువ 50 శాతం మంది తలసరి సంవత్సర ఆదాయం రూ. 53,610. సంపన్నులుగా వున్న 10 శాతం మంది ఆదాయం ఇంతకు 20 రెట్లు అధికంగా వుంది. దేశ సంపద పెరిగినంత మాత్రాన ప్రజల ఆదాయం పెరగదని పికెట్టీ బృందం తేల్చింది. 1960 నుండి 1990 వరకు దేశ అభివృద్ధి రేటు 1.6 శాతం నుండి, 1990-2022 మధ్య 3.6 శాతంగా పెరిగింది. ముఖ్యంగా 2005-10 మరియు 2010-2015 మధ్య ఆర్థికాభివృద్ధి వేగంగా 4.3 నుండి 4.9 శాతంగా పెరిగింది. ఇదే కాలంలోనే ఆర్థిక అసమానతలు భారీగా పెరిగాయి. దీని ప్రభావం మధ్యతరగతి ఆదాయాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. 2005లో మధ్యతరగతి లోని 40 శాతం మంది వద్ద 35 శాతం దేశ సంపద వుంటే, 2023 నాటికి అది 29 శాతానికి, ఆదాయం 36.1 నుండి 27.3 శాతానికి పడిపోయింది. పేదల పరిస్థితి మరింత దారుణంగా మారింది. అందువల్ల దేశ ఆర్థికాభివృద్ధి అంటే ప్రజలందరి అభివృద్ధి కాదని ఈ నివేదక తెలిపింది. ప్రభుత్వాలు అనుసరించిన ప్రపంచీకరణ విధానాలు కేవలం కొద్దిమందిగా వున్న సంపన్నులను భారీగా పెంచిపోషించాయి. వారి అభివృద్ధే దేశాభివృద్ధిగా చిత్రీకరిస్తున్నాయి. 1991లో దేశంలో బిలియనీర్ల సంఖ్య 1 కాగా, 2022 నాటికి 162 కు పెరిగిందని ఫోర్బ్స్ పత్రిక ప్రకటించింది. బిజెపి పాలనలో శత కోటీశ్వరుల సంఖ్య భారీగా పెరిగింది. దేశంలో 'బిలియనర్ రాజ్య వ్యవస్థ' ఆవిర్భవించిందని పికెటీ నివేదిక సరిగ్గానే నిర్ధారించింది. కోవిడ్ లాంటి విపత్తులో కూడా ఈ సంపన్నుల ఆస్థులు భారీగా పెరిగాయి. సంపన్న భారతీయ కుటుంబాలు రాజరికం నాటి హోదాల కంటే అత్యంత విలాసవంతంగా జీవించగలుగుతున్నాయి. ఈ మధ్యే జరిగిన ముఖేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వివాహ సంబరాలకు రూ.1259 కోట్లు ఖర్చు చేయగలిగిన స్థాయికి ఈ దేశ సంపన్నులు అభివృద్ధి చెందారు.

నూతన ఆర్థిక విధానాల వల్ల ప్రజలకు అప్పటివరకు అందుతున్న విద్య, వైద్యం, సంక్షేమం, పౌరసేవలు వ్యాపార వస్తువులుగా మారాయి. అత్యధిక మంది ప్రజల ఆదాయంలో రోజువారి భోజనం కోసం 71 శాతం ఖర్చు అవుతుందని, వారి వేతనాలు మాత్రం 36 శాతం మాత్రమే పెరిగాయని ఇటీవల నిపుణుల సర్వే ప్రకటించింది. ఇలాంటి స్థితిలో చదువు, ఆరోగ్యం పేదలకు అందుబాటులో లేకుండా పోతున్నాయి. 2021లో ఒక లక్ష ఇరవై వేల మంది ఉపాధి కోల్పోయి 84 శాతం భారతీయ కుటుంబాల ఆదాయం క్షీణించిపోయింది. నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెరిగింది. వందల ఉద్యోగాలకు లక్షల మంది పోటీలు పడుతున్నారు. ఈ మూల సమస్యలను పరిష్కరించలేని మోడీ గ్యారెంటీలు ఎందుకు? ఎన్నికల కాలమంటే తాయిలాలు, ఉచిత స్కీమ్‌లు ప్రకటించే కాలంగా పాలకులు దిగజార్చారు. 'మేము ఇచ్చేవారం, మీరు తీసుకునేవారు' అన్నట్లుగా ప్రజలను హీనంగా చూస్తున్నారు. 'వారు వస్తే మీ సంపద పంచుతారని' దేశ ప్రధాని హిందూ ఓటర్లను రెచ్చగొడుతున్నారు. ఇందులో సంపద గురించి మట్లాడడం నేరంగా చిత్రీకరించే దుర్బుద్ధితో పాటు, మత విద్వేషాలు రగిల్చే కుటిల ప్రయత్నం వుంది. అత్యధిక మంది ప్రజలు ఎదుర్కొంటున్న ధరలు, నిరుద్యోగం, పేదరికం లాంటి సమస్యలు నేడు దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో అత్యధిక ప్రభావాన్ని చూపిస్తున్నాయని అనేక మంది నిపుణులు ఆధారాలతో సహా ప్రకటిస్తున్నారు. మన రాష్ట్రంలో 'పేదలు ఒకవైపు సంపన్నులు మరొకవైపు' అంటూ ముఖ్యమంత్రి చెప్పడమే కాకుండా నవరత్నాల పథకాల అమలే అసలైన విప్లవం అని భ్రమింపచేస్తున్నారు. ఏ విజన్ లేదు అని చెప్పిన చంద్రబాబు నాయుడు 'సంపద పెంచుతాం-పంచుతాం' అని ప్రకటించారు. ఇప్పటి వరకు వున్న పిపిపి (పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్) లకు అదనంగా మరో పి (పీపుల్) చేర్చారు. జనసేన నేత బలపరిచారు.

పాలక పార్టీల విధానాలే ఆర్థిక అసమానతల పెరుగుదలకు మూలం. ఒక పార్టీ బదులు మరో పార్టీ అధికారంలోకి వస్తే ఈ సమస్యలు పరిష్కారం కావు. విధానాలే మారాలి. ఆ విధానాలను మార్చేందుకు, ప్రజల కోసం పని చేసే వారిని ఎన్నుకునేందుకు ఎన్నికలు ఒక సాధనం.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

కామన్‌సెన్స్

సరైన ప్రశ్నకు తప్పుడు సమాధానమే మతం!

జీవుల్ని, జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవడం లోనే మనిషి వివేకం ఉంది. ఒక్క మనిషే బతకాలి. మిగతా జీవులన్నిటినీ నాశనం చేయాలి అనుకోవడం మూర్ఖ లక్షణం. బతకడమూ బతకనివ్వడమూ అవసరం. సామాజిక, రాజకీయ పరిపాలనా రంగాలకైనా ఇదే సూత్రం వర్తిస్తుంది. 'ఒక దేశంలో అందరూ ఒక్క భాషే మాట్లాడాలి. ఒక్క తిండే తినాలి. ఒక్క ఆలోచనే చేయాలి. ఒక్క జై శ్రీరామనే అనాలి' అన్నది మూర్ఖుల సిద్ధాంతం. ఏ ఒక్కటీ ఒకటిగా మనలేదు. అది ప్రకృతి ధర్మం! ఏ ఒక్క దేశమూ ఇతర దేశాల సహాయ సహకారాలు లేకుండా అభివృద్ధి సాధించలేదు. ఇతర భాషా పదాలు కలుపుకోని భాష ఏదీ లేదు. ప్రతి జీవికీ సమయానికి ఆహారం కావాలి. నిజమే! కానీ ఒక్కో జీవికి ఒక్కో ఆహారం అవసరమౌతుంది. అందరూ ఒకలాంటి తిండే తినాలంటే కుదరదు. తినాలని శాసిస్తే అసలే కుదరదు.



ఈ దేశంలో ఇప్పుడు అధికారంలో ఉండి, ప్రజలకు తప్పుడు సమాధానాలు ఇస్తున్న వారెవరూ? ప్రస్తుత పాలకులే! మతాన్ని ఒక తప్పుడు సమాధానంగా ప్రజల ముందుకు తేవడం...పైగా, ప్రశ్నించిన వారిని జైలుకి పంపడం, లేదా చంపేయడం చేస్తున్నారు. అంతకన్నా ఈ పదేళ్ళ కాలంలో వీరు సాధించింది ఏముందీ? కారల్ మార్క్స్ ఏమన్నాడు? "ప్రజలకు నిజమైన ఆనందాన్ని అందివ్వాలంటే భ్రమలు కల్పించే మతాన్ని రద్దు చేయాలి. భ్రమలు పోవాలను కోవడమంటే, ఆ భ్రమలు కలిగించే పరిస్థితుల్ని మనం మార్చుకోవాలి!" అని! అబ్బే...! మన దేశ నాయకులకు ఇలాంటి మాటలు చెవికెక్కవు. ఎక్కినా, అస్సలు అర్థం కావు. "భారతదేశానికి దేవుడిచ్చిన బహుమానం-మోడీ" అన్నారు వెంకయ్య నాయుడు. ఆయన దేశానికి ఉపాధ్యక్షుడయ్యారు. మధ్యప్రదేశ్ వ్యవసాయ మంత్రి మరింత రెచ్చిపోయి "రాముడు, కృష్ణుడు లాగ మోడీ దేవుడి అవతార"మని పొగిడారు. "దేవతల రాజు మోడీ" అన్నది ఎవరో కాదు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జె.పి. నడ్డా. ఇవన్నీ పిచ్చి ప్రేలాపనలని ఈ దేశ ప్రజలనుకుంటే-దానికి బిజెపి వారి ప్రమేయం లేదు. వీరికి కనీస ఇంగిత జ్ఞానం ఉందా? అని దేశ ప్రజలు అనుమాన పడుతున్నారు. పోనీ ఒక దార్శనికుడి గురించి కొంచెం ఎక్కువగా చెప్తున్నారులే అని సర్ది చెప్పుకుందామంటే అది కూడా కాదాయె. ఎవరి గురించి చెప్తున్నారో ఆయన కార్పోరేట్లకు పాలేరాయె!

డా॥ దేవరాజు మహారాజు

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఇలా అన్నారు! "మోడీ కాకపోతే ఇంకెవరూ? అని అడుగుతారు. గత ఐదేళ్ళలో ఆయనేం చేశారో చూపండి. ఐదు కోట్ల ఉద్యోగాలు పోయాయి. రైతులు సంక్షోభంలో కూరుకుపోయారు. న్యాయ వ్యవస్థ, ఎన్నికల సంఘం, కాగ్, లోక్‌పాల్, సిబిఐ, ఎన్.ఐ.ఎ, మీడియా-అన్నింటినీ వశపరచుకున్నారు. మూక దాడులు, ద్వేషపూరితమైన అసత్య వార్తా ప్రసారాలు, కలుషితమైన సామాజిక మాధ్యమాలు ఎన్నని చెప్పుకోవడం? ఇంకా మరో ఐదేళ్ళు గనక పొరపాటున వారికి అవకాశం ఇస్తే-వేల వేల ఏళ్ళుగా సాధించుకున్న నాగరికతను వదిలేసుకోవడం జరుగుతుంది. మళ్ళీ మూడు వేల ఏళ్ళ నాటి జీవ పరిణామ దశలకు వెళ్ళిపోవాల్సిందే!". మతాన్ని బూచిగా చూపుతూ పాలన సాగిస్తున్న మోడీ ప్రభుత్వ పథకాలు ఎలా ఉన్నాయో చూడండి. ఎవరి పైసలతో వారే బ్యాంక్ ఎకౌంట్ తెరిస్తే దాని పేరు 'జన్‌ధన్'. ఎవరి ఇల్లు వారే ఊడ్చుకుంటే దానికి 'స్వచ్ఛ భారత్'. ఎవరి పిల్లని వారే పెంచుకుంటే దానికి 'బేటీ బచావో బేటీ పఢావో' అని పేరు. ఆ పిల్ల కోసం ఎకౌంట్లో పైసలు దాస్తే దానికే 'సుకన్య సమృద్ధి యోజన' అని పేరు. ఇందులో కేంద్ర ప్రభుత్వం ప్రజలకేం చేసినట్టో? ఈ మాత్రం దానికి పిచ్చి వాళ్ళంతా గంతులేస్తూ తప్పెట్లూ తాళాలతో ప్రచారాలు చేస్తున్నారయ్యే. ఈ దేశ ప్రజలు ప్రాణాలకు భలే మోపయ్యారు వీరంతా! హిందూ మతోద్ధారకులు!!

భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుండి మన్‌మోహన్ సింగ్ దాకా 14 మంది భారత ప్రధానుల కాలంలో దేశానికి రూ.యాభై ఆరు లక్షల కోట్ల అప్పు తెచ్చారు. మోడీ వచ్చాక ఆయనొక్కడే చేసిన అప్పు ఎనభై లక్షల కోట్లు. పోనీ ప్రాజెక్టులు కట్టారా? లేదు. ఉపాధి పెరిగిందా? లేదు. నిరుద్యోగం పెరిగిందా? అవును. రూపాయి విలువ పడిపోయిందా? అవును. హంగర్ ఇండెక్స్‌లో భారత దేశం చివరికి చేరిందా? అవును. ఇంత సిగ్గు చేటుగా ఉంటే మోడీ ప్రభుత్వం హిందుత్వ పేరుతో కాలయాపన చేస్తూ ఉంది కదా? బంగ్లాదేశ్, నేపాల్ లాంటి చిన్న దేశాలు కూడా హంగర్ ఇండెక్స్‌లో భారతదేశం కన్నా మెరుగైన స్థానంలో ఉన్నాయి. గుడ్డిగా మోడీ భజన చేసేవారు, అభివృద్ధిని పక్కకు తోసి మతాన్ని పట్టుకుని వేలాడేవారు ఈ విషయాలు వివరంగా తెలుసుకోవడం అవసరం.

ప్రస్తుతం అధికారంలో ఉన్న ఆరెస్సెస్-బిజెపి పాలకులు- ఈ దేశం సెక్యులర్ దేశం అన్నది గుర్తించరు. అసలు ప్రకృతిలోనే సెక్యులర్ లక్షణాలు ఉన్నాయన్న విషయం అర్థం చేసుకోగల స్థాయి వారికి లేదు. ఉదాహరణకు చూడండి. నేల మీద పాకే చీమ నుండి నింగి వైపు ఎదిగిన మహావృక్షం దాకా; నింగిలో విహరించే పక్షి నుండి నీటిలో ఈదే చేప దాకా అన్నీ ఒక దానితో ఒకటి అనుసంధానం చేయబడ్డవే. జీవుల్ని, జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవడం లోనే మనిషి వివేకం ఉంది. ఒక్క మనిషే బతకాలి. మిగతా జీవులన్నిటినీ నాశనం చేయాలి అనుకోవడం మూర్ఖ లక్షణం. బతకడమూ బతకనివ్వడమూ అవసరం. సామాజిక, రాజకీయ పరిపాలనా రంగాలకైనా ఇదే సూత్రం వర్తిస్తుంది. 'ఒక దేశంలో అందరూ ఒక్క భాషే మాట్లాడాలి. ఒక్క తిండే తినాలి. ఒక్క ఆలోచనే చేయాలి. ఒక్క జై శ్రీరామనే అనాలి' అన్నది మూర్ఖుల సిద్ధాంతం. ఏ ఒక్కటీ ఒకటిగా మనలేదు. అది ప్రకృతి ధర్మం! ఏ ఒక్క దేశమూ ఇతర దేశాల సహాయ సహకారాలు లేకుండా అభివృద్ధి సాధించలేదు. ఇతర భాషా పదాలు కలుపుకోని భాష ఏదీ లేదు. ప్రతి జీవికీ సమయానికి ఆహారం కావాలి. నిజమే! కానీ ఒక్కో జీవికి ఒక్కో ఆహారం అవసరమౌతుంది. అందరూ ఒకలాంటి తిండే తినాలంటే కుదరదు. తినాలని శాసిస్తే అసలే కుదరదు.

ఈ దేశానికి నెహ్రూ చూపించిన వైజ్ఞానిక స్పృహ-మార్గాన్ని వదిలేసిన ప్రస్తుత ప్రధాని నేతృత్వంలో ఏం జరుగుతున్నదో చూడండి. చరిత్ర పాఠ్య పుస్తకాల్లో రామాయణం, భారతం, వేదాలు, ఆయుర్వేదం వంటి వాటికి చోటు కల్పించినట్లు ఎన్.సి.ఇ.ఆర్.టి చైర్మన్ సి.ఐ.ఐజాక్ ప్రకటించారు. 7 నుండి 12 తరగతుల విద్యార్థులకు ఇవి నేర్పిస్తూ, వారిలో దేశభక్తిని పెంపొందిస్తామని అన్నారు. దేశభక్తి లేక పోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు విదేశాలకు వెళ్ళిపోతున్నారని వాపోయారు. ఉద్యోగావకాశాలు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టలేక పోయిన చైర్మన్ నుండి అంతకన్నా ఏమాశించగలం? కేంద్రానికి వత్తాసు పలికారని అర్థం చేసుకోవాలి! అసలు రామాయణ, మహాభారతాలు భారతీయ సంస్కృతి ఎలా అయ్యాయి? వాటికి దొరికిన ఆధారాలేమిటో చెప్పాలికదా? అది చేతకాదేం?

తమిళనాడులోని అన్ని థియేటర్లలో సినిమా ప్రారంభంలో-భారత రాజ్యాంగం ద్వారా సుమారు వంద కోట్ల మంది ఈ దేశ ప్రజల బానిస సంకెళ్ళను తెంచిన మహావ్యక్తి డా.బి.ఆర్. అంబేద్కర్ జీవిత పోరాటం గురించి 5 నిమిషాల నిడివిగల డాక్యుమెంటరీ ప్రదర్శించాలని అక్కడి ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఆదేశించారు. ఆ రాజ్యాంగం ద్వారానే బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు ముఖ్యమంత్రులు, ప్రధానులు, రాష్ట్రపతులూ అవుతున్నారన్నది గ్రహించాలి. అణగారిన వర్గాలకు అధికారం వస్తే ఇలా సమాజాన్ని జాగృతం చేసే నిర్ణయాలు తీసుకుంటారు. మరికొందరు ప్రభుత్వ ఆస్థులు అమ్ముతూ కార్పోరేట్లకు ఊడిగం చేస్తుంటారు. ఈ దేశంలోని సామాన్య ప్రజలు విజ్ఞతతో ఆలోచించి, ఇక నాయకులను ఎన్నుకోవాల్సి ఉంటుంది.

"రాహకె సత్తర్ సె బడ్ కె / కుచ్ పహీ హై మంజిలే / రాస్తే ఆవాజ్ దేతీహై / సఫర్ జారీ రఖో "అంటే- దీని అర్థం-దారిలో ఉన్న రాళ్ళ కంటే/ ఎక్కువేంకాదు-గమ్యాలు/ ప్రయాణం కొనసాగిస్తుండమని/ రహదారులు పిలుస్తున్నాయ్!". ఏమీ అయిపోలేదన్న ఆశాభావంపై కవితా పంక్తుల్లో కనిపిస్తోంది. ఈ దేశ ప్రజలు తమ ప్రయత్నం, తమ ప్రయాణం కొనసాగిస్తూనే ఉండాలి. దారిలో మైలు రాళ్ళలాగా పాలకులు వచ్చి పోతుంటారు. మతాన్ని పక్కన పెట్టి, అభివృద్ధిపై దృష్టి పెట్టే నాయకుల్ని ఎన్నుకోవాలి!

/వ్యాసకర్త కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత, జీవ శాస్త్రవేత్త- మెల్బోర్న్ నుంచి/

సందర్భం

పత్రికా స్వేచ్ఛలో మనం?

మానవ హక్కులలో భాగంగా పత్రికా స్వేచ్ఛను చూడాలని ఐక్యరాజ్యసమితి, యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం మన రాజ్యాంగంలో భావప్రకటనా స్వేచ్ఛ కలిగించారు. పౌరులు, పత్రికలు, మీడియా ప్రభుత్వాల పని తీరును ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించే హక్కు ఇవ్వబడింది. కానీ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడిపే ప్రధాని, ముఖ్యమంత్రులు విలేకరుల సమావేశంలో మాట్లాడ్డమే దాదాపు దశాబ్ద కాలంగా మానేశారు. ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయి అని ఏ పత్రికైనా, పౌరుడు అయినా మాట్లాడితే ముఖ్యంగా ప్రశ్నించే గొంతులను నేటి పాలకులు అణగదొక్కుతున్నారు. నిర్బంధాలు, అక్రమ అరెస్టులు జరుగుతున్నాయి. సరికదా దాదాపు ప్రతీ పార్టీ ఒక ఛానల్, పత్రిక నడుపుతూ పాలక పక్షాలకు కొమ్ము కాస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు నిజాయితీగా పని చేయాలంటే పత్రికలకు, సోషల్ మీడియాకు, ఎలక్ట్రానిక్ మీడియాకు స్వేచ్ఛ ఉండాలి. రాజ్యాంగ పరిమితులకు లోబడి ప్రతీ ఒక్కరికీ భావప్రకటనా స్వేచ్ఛ ఉండాలి. కానీ ఈ దశాబ్ద కాలంగా అనేక మంది జర్నలిస్టులు, పౌర హక్కుల నేతలు నిర్బంధాలకు లోనవటమే కాకుండా కొంతమంది చేసిన దాడుల్లో మరణించారు కూడా. న్యూస్ క్లిక్, బిబిసి వంటివి ప్రభుత్వాగ్రహాన్ని చవిచూస్తున్నాయి. అందుకే కదా...అంతర్జాతీయ స్థాయిలో పత్రికా స్వేచ్ఛలో మనం 161 స్థానంలో వున్నాం. అంతే కాకుండా, తరచూ మీడియాపై ఆంక్షలు, షట్ డౌన్‌లు మన దేశంలో అధికంగా ఉంటాయి. 370 ఆర్టికల్ రద్దు సమయంలో, మణిపూర్ అల్లర్ల సందర్భంగా ఎన్ని రోజులు ఆంక్షలు విధించారో మనందరికి విదితమే. ప్రజాస్వామ్య దేశంలో తరచూ భావప్రకటనా స్వేచ్ఛపై దాడులు జరగటం బాధాకరం. ప్రపంచ వ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ దినోత్సవం (మే 3) జరుపుకుంటున్న ఈ సమయంలోనైనా మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పాలకులు ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగో స్తంభంగా పరిగణించే పత్రికలు, మీడియా నిష్పక్షపాతంగా పనిచేసే విధంగా ప్రోత్సహించాలి.

- ఐ.పి.రావు

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 64/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD., Piduguralla Branch Represented by its, Legal Officer.
.... **Disputant**
A N D
Yenireddy Sambi Reddy & Other
.... **Opponents**
To
1.Yeni Reddy Sambi Reddy,S/o.ShivaReddy, age about 45years,Occ:Business, R/o.4-348, Pathamallaiapadu,Prathipadu,Guntur, A.P.
2. Madana Nagi Reddy,S/o.Anji Reddy,age about 52years,Occ:Business, R/o.Tripuraram, Thimapuram, Guntur, A.P.
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 83/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD., Macherla Branch Represented by its, Legal Officer.
.... **Disputant**
A N D
Rampati Brahmam & Other
.... **Opponents**
To
1. Rampati Brahmam, S/o. Chinna Kondaiah, Age: 49 years, Occ: Lascar, R/o. Kesaupalli,Village,Dachapalli Mondal,Guntur District.
2. Makkena Someswara Rao, S/o. Ramaiah, Age: 44years, Occ: Lascar, R/o.H.No.1-311, Opp:Urdhu School, Janapadu village, Piduguralla Mandal, Guntur District.
3. Bandaru Srinivasa Rao, S/o. Venkaradasu, Age:44 years, Occ: Work Inspector, R/o.Nagireddypalem Village, Beellamkonda Mandal, Guntur District.
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 70/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD., Piduguralla Branch Represented by its, Legal Officer.
.... **Disputant**
A N D
Battapothula Lakshmaiah & Other
.... **Opponents**
To
1. Battapothula Lakshmaiah, S/o. Venkateswarlu, Age: 35 years, Occ: Business, R/o.H.No. 12-2-244, Yurukala Colony, Macherla town, Palnadu District.
2. Battapothula Venkateswarlu, S/o. Papaiah, Age: 40years, Oce: LIC Agent & Business, R/o.H.No.12-2-244, Yurukala Colony, Macherla town, Palnadu District.
3. Battapothula Parvathi, W/o. Venkateswarlu, Age:50 years, Occ: Business, R/o.H.No.12-2- 244, Yurukala Colony, Macherla town, Palnadu District.
4. Kamanaboina Lingeswara Rao, S/o, Lingaiah, Age: 48 years, Occ. Business, R/o. H.No.12-2-244, Yurukala Colony, Macherla town, Palnadu District.
5. Pochi Raju Venkata Bhavaný Prasad, S/o. R.V Subramanya Lakshmi Kantha Rao, Age:45years, Occ: Business, R/o. H-No.E/38, K.C.P Colony, Macherla town, Palnadu District.
6. Pothukuchi Pavan Kumar, S/o. Saradhi, Age: 40years, Occ: Business, R/o. H.No.40-6/1- 9A, 1 Floor, Park Road, Mogaliraj, Revenue Employes Colony, Vijayawada.
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE, Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 58/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD., Piduguralla Branch Represented by its, Legal Officer. .... **Disputant**
A N D
PALLAPU RAMANJANEYULU & Other
.... **Opponents**
To
1. PALLAPU RAMANJANEYULU, S/o. Nageswara Rao, aged about: 56years, Occ: Pvt Employe, R/o. J-10 19/25, BARAMPETA, 50, GUNTUR, A.P.
2. PALLAPU SIVAIAH,S/o NAGESWARA RAO , aged about 35 years,Occ:Constable, R/o. 1-11-8/5, BARAM PET, NARASARAOPET, GUNTUR,A.P.
3. KOSANAM BASAVALAH,S/o. VEERA SANKARA RAO , aged about 45 years, Occ: Constable, R/o. 26-19-141, ANKAMMA THOTA, GUNTUR, A.P.
4. YENUMULA VENKATA NARAYANA, S/o. VENKATESWRLU , aged about 43 years, Occ: Constable, R/o. 8-938, POTHANAKATTAVARI PALEM, GUNTUR DT,
5. SHAIK SAIDA,S/o. SHAIK CHINNA ADAM SHAFI, aged about 36 years, Occ: Constable,R/o.4-136, PAMIDIPADU, NARASA RAOPET, GUNTUR, A.P.
6. PALLAPU BHAVANI,S/o. RAMAN-JANEYULU , aged about 34 years, Occ: Home Guard, R/o.1-10-19/25, BARAM-PET,3D LINE, NARASA RAOPET, GUN-TUR, A.P.
7. ACHI RAJESH,S/o. ANKAMMA , aged about 0 years, Occ: Constable, R/o. 7-115, KAVURU,GUNTUR,A.P.
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 71/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD., Sattenapalli Branch Represented by its, Legal Officer.
.... **Disputant**
A N D
Mohammad Shariff & Other
.... **Opponents**
To
1. Mohammad Shariff, S/o. Rasool, Age: 54 years, Occ: Business, R/o.H.No 18-18-28, Mufty Street, Chinna Bazaar, Guntur town, Andhra Pradesh.
2. Mohammed Gouse Basha, S/o. Sultan Saheb, Age: 53 years, Occ: Teacher, R/o.H.No 18- 18-45/1, Mufty Street, Patnam Bazar, Chinna Bazar, Guntur town, Andhra Pradesh.
3. Talluri Venkaiah, S/o. Pichaiah, Age:42 years, Occ: Gange Mazdoor, R/o.H.No 15-15-132, 6/7 Line, Tarakarama Nagar, Kothapeta, Guntur town, Andhra Pradesh.
4. Kakarla Nagarjuna, S/o. Krishna, Age: 37 years, Occ: Gange Mazdoor, R/o.H.No.26- 33- 37/1, A.TAgraharam-72, Guntur town, Andhra Pradesh
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE, Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 62/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Piduguralla Branch Represented by its, Legal Officer.
.... **Disputant**
A N D
SIKHINAM BABU RAO & Other
.... **Opponents**
To
1. SIKHINAM BABURAO, S/o. Raja Rathnam, aged about: Oyears, Occ: Home Gurad, R/o 1-125 IKKURRU, NARASARAOPET, GUNTUR,A.P.
2. MEDIKONDA SADANANDA, S/o.JEEVARATNAM , aged about 48 years, Occ: Teacher, R/o. 1-1- 1A/11,Sisu Mandir Road, Mudubavula Center, Narasaraopet, Guntur,A.P.
3. KOTTE SYAMA SUNDARI KUMARI, W/o. CHANDRALAH, aged about 51years, Occ: Teacher, R/o. 1-7-175/, S.C.Colony, Janapadu, Piduguralla, A.P.
4. JARLUGUMALLI RAMESH, S/o. JOHN PUAL , aged about 48 years, Occ: Jr. Asst, R/o. 3-18-45, PEDA CHERU-VU, NARASARAOPETA, GUNTUR, A.P.
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 61/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Piduguralla Branch Represented by its, Legal Officer.
.... **Disputant**
A N D
RAMISETTI LAKSHMIJWALA & Other
.... **Opponents**
To
1. RAMISETTI LAKSHMIJWALA , W/o. Satya Mohana Rao, aged about: Oyears, Occ: Teacher, Ro. 5-72, ANUPALEM, KUBADPURAM, GUNTUR,A.P.
2. PAMISETTI ANUSHA, W/o.SATYA MOHANA RAO , aged about 34 years, Occ: Teacher, R/o.8-1-06, BALAJIRAOPE-TA, TENALI, GUNTUR,A.P.
3. DUDUKU APPARAO, S/o. VENKATESWARLU , aged about 50 years, Occ: Teacher, R/o. 132, STREET NO 210, FIROJI MANDIR, SATTENAPALLI, A. P.
4. MADDE UDAYA BHASKARARAO, S/o. RAMA RAO , aged about 45 years, Occ: Teacher, R/o. 5-07-853, NAGARJUNA NAGAR, SATTENAPALLI, GUNTUR A. P.
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 72/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD., Sattenapalli Branch Represented by its, Legal Officer.
.... **Disputant**
A N D
SHAIK GOUSIYATHEHSEEN, & Other
.... **Opponents**
To
1. SHAIK GOUSIYATHEHSEEN, W/o. Thaher Basha, aged about: 40years, Occ : House Wife, R/o. 16-4-5/A, Nimma Thota, Near; Jenda Chettu, Narasarao Pet, Guntur, ANDHRA PRADESH.
2. SHAIK THAHER BASHA, S/o Mastan Sharif, aged about 46 years, Occ: ITI Helper, R/o. 16-4-5/A, NIMMA THOTA NEAR JANDACHETTU, NARASARAO PET, GUNTUR, ANDHRA PRADESH.
3. SHAIK MAHA BOOB SUBHANI , S/o. MOULALI, aged about 51 years, Occ: TRMMER-Gr-2, R/o. 13-12-13/1, BABA PET CHILAKALURI PET ROAD, NARASARAOPET, GUNTUR, ANDHRA PRADESH.
4. LINGALA YELLAIAH, S/o. VENKATESWARLU , aged about 58 years, Occ: ITI Helper, R/o. 7-181, REDDY PALEM, ROMPICHERLA, GUNTUR, A.P.
5. BOKKA VEERESWARA RAO, S/o. SIVANN ARAYANA, aged about 44 years, Occ:MECANIC-Gr-2, R/o. 13-2-33/C, VENKATA REDDY NAGAR, NARASARAO PET, GUNTUR DT, ANDHRA PRADESH.
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE, Guntur Dist.

మేలోనూ రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు..!

న్యూఢిల్లీ : తూర్పు, ఈశాన్య భారత్‌లో ఏప్రిల్‌లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. 1901 నుండి దక్షిణ భారత్‌లో రెండవ అత్యధికమని పేర్కొంది. గత నెల సగటు ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా దాదాపు రెండు డిగ్రీలు అధికంగా నమోదయ్యాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది.

మేనెలలో కూడా అత్యధిక రోజులు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని ఐఎండి అంచనావేసింది. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీల్లో సాధారణం కన్నా అధిక రోజులు వడగాడ్పులు కొనసాగే అవకాశం ఉందని అంచనా వేసింది.

బంగాళాఖాతం నుండి తేమతో కూడిన సముద్రపు గాలిని నిరోధించే, ఇతర సంవత్సరాల్లో వర్షపాతం, ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టిన యాంటిసైక్లోన్ అని పిలవబడే ఎల్‌నినో, వాతావరణ వ్యవస్థ మిశ్రమ ప్రభావం కారణంగా ఈ రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని ఐఎండి డైరెక్టర్ జనరల్ ఎం.మహాపాత్ర తెలిపారు.

తూర్పు, ఈశాన్య భారతదేశంలో సగటు ఉష్ణోగ్రతలు 28.1 డిగ్రీల సెల్సియస్, గరిష్ట ఉష్ణోగ్రతలు 34 డిగ్రీల సెల్సియస్ కాగా, రెండూ సాధారణం కంటే దాదాపు రెండు డిగ్రీలు అధికంగా ఉన్నాయని అన్నారు. కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలలో అసాధారణ పెరుగుదల కనిపించింది. ఉదాహరణకు పశ్చిమబెంగాల్‌లోని పన్‌ఘర్‌లో 45.6 డిగ్రీల సెల్సియస్ కాగా, సాధారణం కన్నా 10 డిగ్రీలు ఎక్కువగా నమోదైంది. పశ్చిమబెంగాల్‌లోని కలైకుండ్‌లో 47.2 డిగ్రీలు కాగా, సాధారణం కన్నా 10.4 డిగ్రీలు ఎక్కువ ఉష్ణోగ్రత నమోదైంది.

దక్షిణ భారతదేశంలో సగటు ఉష్ణోగ్రతలు 37.25 డిగ్రీల సెల్సియస్ లేదా సాధారణం కంటే దాదాపు 1.35 డిగ్రీలు ఎక్కువగా ఉన్నాయి. ఇది 1901లో ఆల్‌టైం రికార్డు స్థాయి తర్వాత 2016లో నమోదైన 37.57 డిగ్రీల సెల్సియస్ కంటే కొంచెం తక్కువ అని ఐఎండి తెలిపింది.

ఒడిశాలో అత్యధికంగా 18 వడగాడ్పుల రోజులు ఉండగా, పశ్చిమబెంగాల్‌లో 16 రోజులు, కర్ణాటక, తమిళనాడు, కేరళలు వరసగా 8, 7, 5 వడగాడ్పులు రోజులు నమోదయ్యాయి. భారత్‌లోని 36 వాతావరణ ఉప విభాగాలలో ఏప్రిల్‌లో సగటున 71 వడగాడ్పుల రోజులు నమోదయ్యాయి. ఈ ఏప్రిల్ 118 వడగాల్పుల రోజులతో 2010 నుండి మూడవ అత్యధికంగా నమోదైంది. 2010 ఏప్రిల్‌లో అత్యధికంగా 337 వడగాల్పుల రోజులతో మొదటిస్థానంలో ఉండగా, 197 వడగాల్పుల రోజులతో 2022 ఏప్రిల్ 198 వడగాల్పుల రోజులతో రెండో స్థానంలో ఉంది.

'బోయింగ్' లోపాలను బయటపెట్టిన ప్రజావేగు అనుమానాస్పద మృతి

న్యూయార్క్: ప్రముఖ విమానాల తయారీ సంస్థ బోయింగ్‌కు చెందిన 737 మ్యాక్స్ విమానాల్లో లోపాలు బయటపెట్టిన ప్రజావేగు జాషువా డీన్ (45) అనుమానాస్పదంగా మరణించారు. బోయింగ్ సప్లయర్ అయిన స్పిరిట్ ఏరో సిస్టమ్స్‌లో గతంలో క్వాలిటీ ఆడిటర్‌గా వ్యవహించిన డీన్.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురవడంతో రెండు వారాల క్రితం అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. ఆరోగ్యం క్షీణించడంతో ఎక్మో కూడా అందించారు. అయినా ఫలితం లేకపోయింది. ఇన్‌ఫెక్షన్ వేగంగా విస్తరించడం వల్ల ఆయన మరణించారు. బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో లోపాలు బయటపెట్టిన జాన్ బార్నెట్ ఆత్మహత్యకు పాల్పడిన రెండు నెలలకే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

బోయింగ్‌కు చెందిన 737 మ్యాక్స్ విమానాల తయారీలో లోపాలను స్పిరిట్ సంస్థ పట్టించుకోవడం లేదని డీన్ ఆందోళన వ్యక్తం చేశారు. విమాన లోపాలను బయటకు వెల్లడించారన్న కారణంతో ఆయన్ను గతేడాది ఏప్రిల్‌లో ఉద్యోగ బాధ్యతల నుంచి తప్పించారు. మరోవైపు బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ తయారీలో ప్రమాణాలు పాటించడం లేదంటూ బెర్నాట్ కూడా సంబంధిత సమాచారాన్ని బహిర్గతం చేశారు. లోపాలు బయటపెట్టినందుకు దావా కూడా ఎదుర్కొన్నారు. దాదాపు 32 ఏళ్ల పాటు బోయింగ్‌లో పని చేసిన ఆయన 2017లో రిటైర్ అయ్యారు. ఈ ఏడాది మార్చి 9న బెర్నాట్ తనంతట తానే గాయపరుచుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.విమానాల్లో లోపాలు బయటపెట్టిన ఇద్దరు ఉద్యోగులపై బోయింగ్ పగబట్టిందంటూ రెండేళ్ల క్రితమే బోయింగ్‌కు చెందిన ఒక యూనియన్ ఆరోపించింది. ఈ క్రమంలో వరుస ఉదంతాలు జరగడం గమనార్హం. మరోవైపు గతంలో బోయింగ్ ఇంజినీర్‌గా పనిచేసిన మరో ప్రజావేగు సామ్ సలేపూర్ ఇటీవల అమెరికా సెనెట్‌లో పలు కీలక విషయాలను బయటపెట్టాడు. ఉత్పత్తి అవరోధాలను అధిగమించడానికి బోయింగ్ కంపెనీ షార్ట్‌కట్ మార్గాన్ని ఎంచుకుంటోందని పేర్కొన్నాడు. దీనివల్ల విమాన ప్రయాణంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నాడు. దీనివల్ల కంపెనీ భద్రత, విమాన లైఫ్ సైకిల్ కూడా తగ్గుతుందన్నాడు. బోయింగ్ విమానాలు పలుమార్లు వివాదాల్లో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది జనవరిలో ఆ కంపెనీకి చెందిన 737 మ్యాక్స్ విమానం డోర్ ఊడింది. అంతకుముందు ఇండోనేషియా, ఇథియోపియాల్లో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇవే విమానాలు 346 మంది ప్రయాణికుల ప్రాణాలను బలి తీసుకున్నాయి.

వాక్ స్వాతంత్ర్యానికి సంకెళ్లు

జర్నలిస్టులపై దాడులు... సెన్సార్‌షిప్పులు జనవరి నుండి 134 ఘటనలు

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలకు ముందు దేశంలో వాక్ స్వాతంత్ర్యానికి సంకెళ్లు పడ్డాయి. దీనికి సంబంధించి జనవరి – ఏప్రిల్ నెలల మధ్య 134 ఘటనలు చోటుచేసుకున్నాయని ఫ్రీ స్పీచ్ కలెక్టివ్ అనే సంస్థ ఓ నివేదికలో తెలిపింది. దీనిని బుధవారం ప్రచురించారు. వాక్ స్వాతంత్ర్యాన్ని అడ్డుకునేందుకు పాత్రికేయులు, విద్యావేత్తలు, యూట్యూబర్లు, విద్యార్థులు, ఇతరులపై వేధింపులు, దాడులు, అరెస్టులు, సెన్సార్‌షిప్పులు వంటి చర్యలకు పాల్పడ్డారు. చట్టపరమైన చర్యలు తీసుకోవడం, బెదిరించడం, ఇంటర్నెట్ కనెక్షన్లను తొలగించడం వంటి ఉదంతాలు కూడా జరిగాయి.

ఈ ఏడాది ప్రారంభం నుండి ఏప్రిల్ వరకూ 34 మంది పాత్రికేయులపై దాడులు జరిగాయి. ఫిబ్రవరి 9న పూనేలో జరిగిన ఓ బహిరంగసభకు హాజరయ్యేందుకు హక్కుల కార్యకర్త విశ్వంభర్ చౌదరి, మానవ హక్కుల న్యాయవాది అశిం సరోడ్‌తో కలిసి బయలుదేరిన నిఖిల్ వాగ్లే అనే పాత్రికేయుడిని అల్లరిమూకలు వెంబడించి దాడి చేశాయి. జర్నలిస్టు కారుపై బిజెపి కార్యకర్తలు గుంపులుగా దాడి చేసి ఇంకు చల్లి ధ్వంసం చేశారు.

వాగ్లేపై దాడి జరగడానికి పది రోజుల ముందు ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో పది మంది పాత్రికేయులపై ఓ మూక దాడి జరిపింది. 2002లో నిర్మించిన మరియం మసీదును, అబ్దుల్ రజాక్ జకారియా మదర్సాను కూల్చివేసిన ఘటన తర్వాత ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. అమృత్ విచార్ పత్రికకు చెందిన ఫొటో జర్నలిస్ట్ సంజయ్ కనేరాపై పదునైన ఆయుధంతో దాడి చేయడంతో ఆయన తలకు తీవ్రమైన గాయమైంది. ఆస్ట్రేలియా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (ఏబీసీ)కు చెందిన దక్షిణాసియా బ్యూరో చీఫ్ అవనీ దియాస్ సహా న్యూస్ మీడియాపై సెన్సార్‌షిప్ విధించిన ఘటనలు 12 జరిగాయి.

దేశంలో రెండు సంవత్సరాల పాటు నివసించానని, తన రిపోర్టింగ్ గీత దాటినందున వీసా పొడిగింపు ఇవ్వబోమని బిజెపి ప్రభుత్వం తేల్చి చెప్పడంతో విధిలేని

జర్నలిస్టులు నిఖిల్ వాగ్లే, అసిమ్ సరోదె కారుపై పుణెలో ఫిబ్రవరి 9న బిజెపి కార్యకర్తల దాడి చిత్రం (ఫైల్)

పరిస్థితుల్లో దేశం విడిచి వెళ్లాల్సి వస్తోందని దియాస్ తెలిపారు. ఈ ఘటన జరగడానికి కొన్ని వారాల ముందు కెనడాకు చెందిన సిక్కు వేర్పాటువాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై ఎబిసి న్యూస్ సిరీస్ ప్రసారం చేయకుండా యూట్యూబ్ నిషేధం విధించింది. మొత్తంమీద జనవరి నుండి 46 సెన్సార్‌షిప్ ఘటనలు వెలుగు చూశాయి.

ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఓ మతపరమైన కార్యక్రమం సందర్భంగా హింస, సెన్సాన్‌షిప్ వంటి పలు ఘటనలు చోటుచేసుకున్నాయి. బాబ్రీ మసీదు విధ్వంసానికి సంబంధించిన పోస్టర్‌ను క్యాంపస్‌లో ప్రదర్శించినందుకు జనవరి 24న పూనే ఫిల్మ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులపై కేసులు పెట్టారు. అంతకు ముందు రోజే హిందూత్వ మూకలు క్యాంపస్‌లో ప్రవేశించి నినాదాలు చేశారు. 'బాబ్రీని, రాజ్యాంగ మరణాన్ని గుర్తుంచుకోండి' అని రాసి ఉన్న బ్యానర్‌ను దగ్ధం చేశారు. ఓ విద్యార్థిని సహా విద్యార్థి సంఘం నేతలపై దాడి చేశారు.

'రామ్ కే నామ్' పేరిట నిర్మించిన డాక్యుమెంటరీ ప్రదర్శనను పలు రాష్ట్రాల్లో అడ్డుకున్నారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌కు చెందిన దళిత విద్యార్థి, పిహెచ్‌డి స్కాలర్ రాందాస్ ప్రిని శివానందన్‌ను రెండు సంవత్సరాల పాటు సస్పెండ్ చేయడానికి ఈ డాక్యుమెంటరీ ప్రదర్శన కూడా ఓ కారణమే.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 75/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD., Sattenapalli Branch Represented by its, Legal Officer. .
.... **Disputant**
A N D
YEKULA RAJA SEKHAR, & Other
.... **Opponents**
To
1. YEKULA RAJA SEKHAR, S/o. PRABHAKARA RAO, aged about: 45years, Occ: BUSINESS, R/o. 2-181, RENTAPALLA VILLAGE, SATTENAPLLI POST MD, GUNTUR, A.P.
2. PALLAM SRINIVASA RAO, S/o. VEERA SWAMY, aged about 49 years, Occ: TEACHER, R/o. 10-39-8, ROAD NO.I, VIDYA NAGAR, SANGAREDDY,T.G.
3. YEKULA GNANA MANJARI, W/o. SRINIVASA RAO, aged about 48 years, Occ: TEACHER, R/o. 10-39-8, ROAD NO I, VIDYA NAGAR, SANGAREDDY, T.G.
4. HOTKAR BHEEM RAO, S/o. RAM CHANDAR, aged about 45 years, Occ: TEACHER, R/o. 3-174, GOWTHAM NAGAR, NEAR HANUMAN TEMPLE, PATANCHERU,MEDAK,TELANGANA.
5. BEGARI SAILU, S/o. BHOOMAIAH, aged about 39 years, Occ: TEACHER, R/o. 7-43,LIGPHASE-I, APHBCOLONY, POTHIREDDYPALLI,MEDAK,T.G.
6. THONDURU LAXMA REDDY, S/o. BALAKRIKSHNA REDDY, aged about 49 years, Occ: TEACHER, R/o. 5-1-21/7, SHANTHI NAGAR, SANGAREDDY, MEDAK,TELANGANA.
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

హసన్ అలీకి చోటు

టి20 ప్రపంచకప్‌కు పాకిస్తాన్ జట్టు ఇదే!

లాహోర్: టి20 ప్రపంచకప్‌లో ఆడే పాకిస్తాన్ జట్టును ఆ దేశ క్రికెట్ బోర్డు గురువారం వెల్లడించింది. కెప్టెన్‌గా బాబర్ అజమ్ ఎంపికవ్వగా.. చాలాకాలం తర్వాత హసన్ అలీకి పాక్ జట్టులో చోటు దక్కింది. హరీస్ రవూఫ్ స్థానంలో హసన్ అలీ చోటు దక్కించుకున్నాడు. టి20 ప్రపంచకప్‌కు ముందు పాకిస్తాన్ జట్టు ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో టి20 సిరీస్‌లను ఆడనుంది. వెస్టిండీస్ పిచ్‌లు పేసర్లకు అనుకూలిస్తాయన్న దృష్ట్యా హసన్ అలీకి చోటు కల్పించినట్లు తెలిసింది. ఇక 15మంది జట్టు సభ్యుల్లో ఎక్కువమంది సీనియర్ ఆటగాళ్లే కావడం విశేషం. ఇక మే 10–14న డబ్లిన్‌లో ఐర్లాండ్‌తో మూడు టి20ల సిరీస్, మే 22–30న ఇంగ్లండ్‌తో నాలుగు టి20ల సిరీస్‌లో పాకిస్తాన్ తలపడనుంది.

జట్టు: బాబర్(కెప్టెన్), అక్బర్ అహ్మద్, అజాం ఖాన్, ఫకర్ జమాన్, హరీస్ రవూఫ్, హసన్ అలీ, ఇఫ్తికార్ అహ్మద్, ఇమాద్ వాసిం, అబ్బాస్ అఫ్రిది, మహ్మద్ అమీర్, రిజ్వాన్, ఇర్ఫాన్ ఖాన్, నసీమ్ షా, సయిమ్ ఆయూబ్, అఘా సల్మాన్, షాదాబ్, షాహిన్ షా, ఉస్మాన్ ఖాన్.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 73/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD., Sattenapalli Branch Represented by its, Legal Officer.
.... **Disputant**
A N D
MEDA SRINIVASA RAO, & Other .
.... **Opponents**
To
1. MEDA SRINIVASA RAO, S/o, KOTAIAH, aged about: 43years, Occ: BUSINESS, R/o. 1-489, VEMAVARAM VILLAGE, VEMAVARAM, GUNTUR, A.P.
2. DEVARAKONDA GANGABHAVANI, W/o SURESH, aged about 40 years, Occ: Jr Electrical, R/o. 133/6/1375, SARASWATHI COLONY, 6TH LINE TELECOM NAGAR NAGARALU, GUNTUR, A.P.
3. KUMBHA SRINIVASA RAO, S/o. RAMAIAH , aged about 52 years, Occ: Sr Asst, R/o. 133-13-3688, 8TH LINE SARASWATHI NAGAR, GORANTLA, GUNTUR, A.P.
4. MEDA SRINIVASA RAO, S/o. NAGESWARA RAO, aged about 43 years, Occ: Sub Inspector, R/o. 3-110, REDDY GUDEM, RAJU-PALEM, GUNTUR, A.P.
5. KUMBHA VENKATESWARLU, S/o. VEERAIAH, aged about 55 years, Occ: Electrical, R/o. 4-282, MEDIKON-DURU, GUNTUR, A.P.
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 74/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD., Sattenapalli Branch Represented by its, Legal Officer.
.... **Disputant**
A N D
SHAIK ADAM SHAFI, & Other
.... **Opponents**
To
1. SHAIK ADAM SHAFI, S/o. Saida Saheb, aged about: 32years, Occ: Driver RTC, R/o. 2-45, MULAKALURU POST AND VILLAGE, NARASARAOPET, PALNADU DIST,A.P.
2. SHAIK AESAPH, S/o NANNE , aged about 53 years, Occ: Condutor RTC, R/o. 11-19/21, RAMI REDDY PETA, PALNADU DIST,A.P.
3. KOPPARAPU CHANDRA SEKHAR, S/o.RAMA KOTESWARA RAO , aged about 38 years, Occ: Conductor RTC, R/o. 12-20-4/30, SATEESH ROAD; PRAKASH NAGAR, NARASARAOPETA, PALNADU DIST,A.P.
4. VATTIKONDA RAVI KUMAR, S/o. VENKATESWARLU, aged about 33 years, Occ: Driver RTC, R/o. 1-1-12/1, MADUGULA, GURAZALA, PALNADU DIST,A.P.
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 63/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD., Piduguralla Branch Represented by its, Legal Officer.
.... **Disputant**
A N D
ELIKACHARLA RAMAKOTAIAH & Other
.... **Opponents**
To
1. BLIKACHARLA RAMAKOTAIAH, S/o. Kupa Rao,aged about 35years, Teacher, R/o.1-340,GOLLAPAD, MURILLA, GUNTUR,A.P.
2. NALLURE SWAPNA,W/o.Ravi, aged about 31years Occ:Teacher, R/o.1-340,ABETHKAR COLONY, GOLLAPADU,MUPPALLA,GUNTUR,A.P.
3. GADDALA RANI RAJU,S/o.CHINA JOHN, aged about 40 years, Oc: Teacher, R/o.2-24/B, PATHAMAGULUR, SANTHANAGULU, PRAKASAMA,A.P.
4. KOKKILIGADDA VEERAJU, S/O VENKATESHARA RAD , aged about 30 years : Teacher,R/o.12-64, MUKTHE-SIARA PURAM KOTHAPALEM NIZAM-PANAM, GUNTU,A.P.
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 65/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD., Piduguralla Branch Represented by its, Legal Officer.
.... **Disputant**
A N D
Konakandla Malleshwara Rao & Other
.... **Opponents**
To
1. Konakandla Malleshwara Rao, S/o. Venkateshwarlu, aged about: 51years, Occ: Business, R/o.H.No.10-115/B2, T.S.Reddy College Line,Piduguralla Town, Palandu Dist.
2. Addagatla Bala Berndamma, W/o.Srinivasa Rao, aged about 44 years, Occ:Staff Nurse,R/o.H.No.3-43,Near Bavana Rushi Temple, Machavaram,Guntur,A.P.
3. Konakandla Ramtulasi,W/o.Malleshwara Rao, aged about 47 years, Occ:Business, R/o.H.No.10-115/B2,Old SBI Bank Bazar,Piduguralla Town,Palandu Dist.
4. Aerti Nageshwar Rao, S/o.Sathyanarayana, aged about 41 years, Occ:Business, R/o13-35/1,Opp: Kankankayaparameshwari Temple, Piduguralla Town,Palandu Dist.
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 59/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD., Piduguralla Branch Represented by its, Legal Officer. .... **Disputant**
A N D
CHANDOLE SAROJINI FLORENCE & Other
.... **Opponents**
To
1. CHANDOLE SAROJINI FLORENCE, D/o. Palepogunvaraprasada Rao, aged about: 48years, Occ: Teacher, R/o. 16-36, MILATARY COLONY, PIDUGURALLA, GUNTUR, ANDHRA PRADESH.
2. PALEPOGU YAKOBU, S/o VENKATESWARLU , aged about 51 years, Occ: Agricultural Officer Asst,R/0. 16-36, MILATARY COLONY, PIDUGURALLA, GUNTUR, ANDHRA PRADESH.
3. PALEPOGU VARAPRASAD RAO, S/o. VENKATESWARLU , aged about 46 years, Occ: APSRTC Conductor, R/o. 6-24-2, MONDI BANDA BAZAR, TUMMALA CHERUVU, GUNTUR, ANDHRA PRADESH.
4. POTTEPOGU YOHAN RAO, S/ RAJA RAO , aged about 51 years, Occ: APSRTC Conductor, R/o, 16- 29/1, MILATARY COLONY, PIDUGURALLA, GUNTUR, ANDHRA PRADESH.
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 68/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Piduguralla Branch Represented by its, Legal Officer.
.... **Disputant**
A N D
Alugunoori Venkaiah & Other
.... **Opponents**
To
1. Alugunoori Venkaiah, S/o. Gurvaiah, Age: 30years, Occ: Typist, R/o.H.No. 12-74, Panditivaripallem Post, Piduguralla Mondal, Guntur District.
2. Mallavarapu Venkateswaramma, W/o. Ravindera Babu, Age: 40years, Occ. Record Asst, R/o.H.No.7-17-532/B/2, Gopala Krishana Colony, 2nd Line, Guntur town and Dist.
3. Lanka Annavadhani, S/o. Satya Naryana, Age:50 years, Occ: Auditor, R/o.5-14-3, Brodipeta, 2/B Cross Road, Opp:N.F.R.Bhavan, Guntur town and Dist.
4. Nallamukala Thirumala Devi, W/o. Yima Rao, Age: 48 years, Occ: Record Assistant, R/o. H.No.4-188, Kundlakanta Post, Nakrekallu mandal, Guntur District.
5. Shaik Sreenu Basha, S/o. Jan Saheb, Age:45years, Occ: Record Assistant, R/o. H-No.2-6- 21/A, Yenagula Bazar, Guntur Dist.
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 60/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Piduguralla Branch Represented by its, Legal Officer.
.... **Disputant**
A N D
BODDU SIVA NAGAMALLESWARA RAO & Other
.... **Opponents**
To
1. BODDU SIVA NAGAMALLESWARA RAO, S/o. Narasaiah, aged about: 41years, Occ: Field Asst, R/o. 1-148, O.C COLONY, UMADEVARAM, PITTAMBANDA, GUNTUR, A.P.
2. CHERUKUPALLI HYMAVATHY, W/o. KOCHERLA HANUMANTHA RAO, aged about 45 years, Occ: Panchayathe Secreatary, R/o.4-23(2), SANTHANUTHA-LAPADU, PRAKASHAM DT, A.P.
3. RAMAVATHU HANUMA NAIK, S/o. RAMAVATHU THASIL NAIK, aged about 33 years, Occ: Village Revenue Officer, R/o. 4194/1, MAIN ROAD, MANINEPALLITHANDA, RAVULAPU-RAM, GUNTUR, A.P.
4. BODOU NARASAIAH, S/o.PEDDA KOTAIAH , aged about 76 years, Occ: Farmer, R/o. 2-137, SIVALAYAM BAZAR, UMMADIVARAM, VINUKONDA,A.P.
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 84/2023
Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD., Macherla Branch Represented by its, Legal Officer.
.... **Disputant**
A N D
Malreddy Suresh Reddy, & Other
.... **Opponents**
To
1. Malreddy Suresh Reddy, S/o. Reddappa Reddy, Age: 31 years, Occ: Jr. Engineer, R/o.Q.No.B11/5, Prasakati Colony, Jettipalem Village, Rentachintala Mandal, Guntur District.
2. Susantha Kumar Swain, S/o.Dhusasan Swain, Age: 31years, Occ: Mechanical, Q/o.H.No. B12/3, Parasakti Colony, Jettipalem Village, Rentachintala Mandal, Guntur District.
3. Raagur Ravikanth,S/o. Govinda Chowadry, Age: 31years, Occ: Sr. Engineer, R/o.B11/2, Parasakti Colony, Jettipalem Village, Rentachintala Mandal, Guntur District.
4. Gudise Anudeep, S/o.Samuel, Age: 26 years, Occ: Asst. Engineer, Q/o.H.No. B12/3, Parasakti Colony, Jettipalem Village, Rentachintala Mandal, Guntur District.
5. Darangula Veeraiah, S/o. Punna Rao, Age:38 years, Occ: Chief Manger, R/o.Obulesunipalle Village,Durgi Mondal,Guntur District.
Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024
Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.
// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

మీ కోసం

ఇడ్లీ పిండిలో ఒక టేబుల్ స్పూన్ కొబ్బరినూనె కలిపితే ఇడ్లీలు బాగా మెత్తగా వస్తాయి.

జీవన సౌరభం

ఎదుటివారి ఆలోచనలను గౌరవించకపోయినా ఫరవాలేదు.. అపహాస్యం మాత్రం చేయకూడదు.

ఆడుదాం

ఆడుదాం ఆటలు ఆడుదాం,
పాడుదాం పాటలు పాడుదాం

సెలవుల్లో సరదాగా సందడులు చేసేస్తూ,
మెదళ్ళకు మేతెట్టి మెమోరీని పెంచేస్తూ
ఆడుదాం ఆటలు ఆడుదాం
పాడుదాం పాటలు పాడుదాం

అవ్వలతో ఎంచెక్కా కథలెన్నో చెప్పేస్తూ,
తాతలతో ఎంచెక్కా ఊరంతా తిరిగేస్తూ
ఆడుదాం ఆటలు ఆడుదాం
పాడుదాం పాటలు పాడుదం

అమ్మేమో చేసేటి వంటల్ని ఆరగిస్తూ,
నాన్నేమో తిట్టేటి చీవాట్లు వినేస్తూ
ఆడుదాం ఆటలు ఆడుదాం
పాడుదాం పాటలు పాడుదాం

అన్నలతో, అక్కలతో షికార్లు కొట్టేస్తూ,
తమ్ముళ్లతో, చెల్లెళ్లతో ముచ్చట్లు చెప్పేస్తూ
ఆడుదాం ఆటలు ఆడుదాం
పాడుదాం పాటలు పాడుదం

స్నేహానికి కొత్త భాష్యాన్ని వివరిస్తూ,
అందరం కలసి ఆటలెన్నో ఆడేస్తూ
ఆడుదాం ఆటలు ఆడుదాం
పాడుదాం పాటలు పాడుదాం

– ఇమంది అశోక్ కుమార్,
93928 69899.

లెక్క తేల్చండి



పిల్లలూ, ఇక్కడున్న పదార్థాలను అంకెలుగా గణించి లెక్క చేశాం. చివరి వరుసలో ఉన్న బొమ్మల అంకెల ఆధారంగా జవాబు మీరు రాబట్టండి.

జవాబు : 206

నేను గీసిన బొమ్మ

జి. జోషిక,
6వ తరగతి,
నారాయణ స్కూల్,
పులివెందుల,
వై. ఎస్. ఆర్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అరటి నారతో అందమైన వస్తువులు

వృథాగా పారవేసే వస్తువులను కూడా ఉపయోగకరంగా మార్చేస్తారు చాలామంది. అందమైన గృహోపకరణాలుగా అవి ఎంతో ఆకర్షణీయంగా కూడా ఉంటాయి. అలాంటి వారి కోవలోకే వస్తారు మదురైలోని తిరుపరంకుంద్రమ్ ప్రాంతానికి చెందిన ఈ మహిళలు. మదురై ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్ (ఎంఐసిఎ) సంస్థ చొరవతో వీరంతా ప్లాస్టిక్ బకెట్లు, జల్లెడలు, బుట్టల నమూనాల ఆధారంగా అరటినారతో అందమైన అల్లికలు చేస్తారు. క్రమబద్ధంగా చేసిన ఆ అల్లికలతో ఆ వస్తువులు చూడముచ్చటగా ఉంటాయి. ఈ కార్యక్రమం వెనుక 29 ఏళ్ల ఆర్ చార్లెస్ ఉన్నాడు. 2017లో అతను ఈ సంస్థను 12 మంది సభ్యులతో ప్రారంభించాడు. ఏడేళ్ల కాల వ్యవధిలో సభ్యుల సంఖ్య 80 మందికి చేరింది.

సంస్థ చొరవతో ఈ మహిళలు 20 రకాల వస్తువులు తయారు చేస్తున్నారు. 'నేను గ్రామానికి వెళ్లినప్పుడల్లా అక్కడ చాలామంది మహిళలు అరటినారను తాళ్లుగా పేని, గడ్డి మోపులకు కట్టడం చూశాను. అలాగే కొంతమంది పూలదండల్లో ఉపయోగించటం చూశాను. అప్పుడే నాకు ఈ ఆలోచన వచ్చింది. సహజసిద్ధంగా లభించే ఫ్లెక్సిబుల్ ఫైబర్‌లాగా అరటినార ఉపయోగపడుతుందని నాకు అర్థమైంది. దానితో తొలుత కొన్ని హ్యాండ్‌క్రాఫ్ట్స్ తయారుచేయడం మొదలుపెట్టాం. ఆ తరువాత నా సోదరి సెల్వి సాయంతో మా పూర్వీకుల కాలం నుంచి వస్తున్న ఓ పాత బుట్టను నమూనాగా తీసుకొని అరటి నారతో బుట్ట తయారుచేశాం. అది చాలా అందంగా వచ్చింది. ఎంతో ఆకర్షణీయంగా ఉంది. అప్పుడే ఈ కళను మరింత విస్తృత పర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని చార్లెస్ వివరించారు.

ప్రతి వేసవిలో ఎంఐసిఎ నిర్వాహకులు అరటి కలపను సేకరిస్తారు. కాండం నుండి నారను విడదీసి ఎండబెడతారు. అల్లికకు సిద్ధమైన నారతో బుట్టలు అల్లుతారు. ఇక్కడ పనిచేసే మహిళలందరూ ఒంటరి మహిళలు, వితంతువులు. వారికి శిక్షణ ఇవ్వడం, అక్కడే ఉపాధి చూపించడం ప్రధాన లక్ష్యంగా ఎంఐసిఎ పనిచేస్తోంది.

'నా భర్త జైలులో ఉన్నాడు. కుటుంబ పోషణ చాలా కష్టంగా ఉంది. ఆ సమయంలో ఎంఐసిఎ నాకు అండగా నిలబడింది. అల్లికలు నేర్చుకోవడం మొదట చాలా కష్టంగా అనిపించింది. క్రమంగా నైపుణ్యం సాధించాను' అంటోంది అక్కడ పనిచేస్తున్న ఓ మహిళ. ఇలా అక్కడ ఉపాధి పొందుతున్న మహిళందరిదీ ఒక్కొక్కరిది ఒక్కో కథ. చిన్న ఆలోచనతో వారి బతుకుల్లో మార్పులు తెస్తున్న చార్లెస్ అభినందనీయుడు.

ఇవి తాగకపోతే మేలు ...

ఎండలు మండిపోతున్నాయి. ఈ సమయంలో ఎండ వేడిని తట్టుకునేందుకు చాలామంది చల్లని పానీయాలు ఎక్కువగా తీసుకుంటారు. అయితే హానికర ఆహారాలు తీసుకోవడం వల్ల వేసవి తాపం మరింత పెరుగుతుంది. ముఖ్యంగా చెమట పెరిగి, మరింత అసౌకర్యంగా ఉంటుంది. సాధ్యమైనంతవరకు ఆ ఆహార పదార్థాల జోలికి వెళ్లకుండా ఉండడం మంచిది. అవేంటో చూద్దాం.

కాఫీ : చాలామందికి కప్పు కాఫీ తాగందే రోజు ప్రారంభం కాదు. అయితే ఈ వేడిలో కాఫీని ముట్టుకోకపోవడమే మంచిది అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కాఫీలో కెఫిన్ ఉంటుంది. ఇది అడ్రినల్ గ్రంథులను మరింత చురుకుగా చేస్తుంది. దీని కారణంగా అరచేతులు, పాదాలు, అండర్ ఆర్మ్స్‌లో చెమట మరింత పెరుగుతుంది. చెమటను తగ్గించుకోవడానికి కాఫీకి దూరంగా ఉండాలి.

స్పైసీ ఫుడ్

స్పైసీ ఫుడ్ తిన్నాక నుదుటిపై విపరీతంగా చెమట పడుతుంది. అలాగే పచ్చి మిరపకాయలు, ఎండు మిరపకాయలతో తయారు చేసిన వంట తినడం మానుకోవాలి. అవి శరీర ఉష్ణోగ్రతను పెంచుతాయి. వేడి వాతావరణంలో స్పైసీ ఫుడ్ తినడం వల్ల పరిస్థితి మరింత దిగజారుతుంది.

చక్కెర ఆహారాలు

తీపి, శీతల పానీయాలు తాగినా చెమట ఎక్కువగా పడుతుంది. పైగా ఇన్సులిన్ హార్మోన్ పనితీరు కూడా అస్తవ్యస్తమవుతుంది. దీని కారణంగా రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. అందుకే వేసవిలో చక్కెర పదార్థాలకు దూరంగా ఉండాలి.

ఆల్కహాల్

బీర్ తాగడం వల్ల వేడిలో ఉపశమనం కలుగుతుందని చాలా మంది అనుకుంటారు. ఈ ఆలోచన పూర్తిగా తప్పు. వేడిలో మద్యం తాగడం వల్ల శరీరం డీహైడ్రేట్ అవుతుంది. దీంతో పాటు శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. చెమట కూడా అధికంగా పడుతుంది. అందుకే వేసవిలో మద్యం సేవించడం మానుకోవాలి.

కూల్‌డ్రింక్స్

ఈ కాలంలో చాలామంది కూల్‌డ్రింక్స్ తాగడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అవి తాత్కాలిక ఉపశమనం కలిగిస్తాయి. పైగా వీటిల్లో చక్కెర శాతం చాలా అధికంగా ఉంటుంది. దాహం వేసినప్పుడు వీటిని తాగడం చాలా ప్రమాదకరం. ఇది రక్తంలో చక్కెర స్థాయిని పెంచవచ్చు. పైగా చెమట కూడా పెరుగుతుంది. కూల్‌డ్రింక్స్‌కు బదులుగా నీరు, కొబ్బరి నీళ్లు తాగడం మంచిది.

పెదాల పగుళ్లు రాకుండా ...

సాధారణంగా చలికాలంలో ప్రతి ఒక్కరికీ చర్మం పొడిబారిపోయి పెదాలు పగిలిపోతుంటాయి. వేసవిలో కూడా పెదాలు పగిలిపోతాయని చాలామందికి తెలియదు. ఈ కాలంలో వాతావరణంలో తేమ శాతం చాలా వరకు తగ్గుతుంది. తేమ కోల్పోవడం వల్ల, పెదవులు పొడిబారి పగుళ్లకు కారణమవుతాయి. ఇలా కాకుండా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి.

కొబ్బరి నూనె : పెదాలను గోరువెచ్చని నీటితో శుభ్రంగా కడుక్కోవాలి. తడి ఆరిన తర్వాత చేతులతో కొబ్బరి నూనెను తీసుకుని పెదాలపై సున్నితంగా మసాజ్ చేయాలి. రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయం గోరువెచ్చని నీటితో కడిగితే ఫలితం ఉంటుంది.

కలబంద : ఇది చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. రాత్రి పడుకునే ముందు పెదవులపై కలబంద జెల్‌ను అప్లై చేసి, మరుసటి రోజు ఉదయం నిద్రలేచిన తర్వాత కడిగేయాలి. ఇలా చేస్తే కొద్ది రోజుల్లోనే పగిలిన పెదాల నుంచి ఉపశమనం లభిస్తుంది.

తేనె : ఇందులో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. దీన్ని అప్లై చేయడం వల్ల పెదాలు మృదువుగా ఉంటాయి.

పాలు : పెదవులపై రోజు మొత్తంలో తరచూ పాలను అప్లై చేయడం వల్ల కూడా మేలు కలుగుతుంది.

పసుపు- పాలు : పసుపులో కొన్ని చుక్కల పాలు పోసి చిక్కటి మందపాటి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని పెదవులపై రాసి కొద్దిసేపటి తర్వాత కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేస్తూ ఉంటే ఉపశమనం లభిస్తుంది.

క్రిష్ స్థానంలో జ్యోతి కృష్ణ

మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఏఎం రత్నం అత్యంత భారీ బడ్జెట్‌తో 'హరిహర వీరమల్లు' చిత్రాన్ని రూపొందిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో కనిపించనున్న ఈ చిత్రాన్ని క్రిష్ జాగర్లమూడి తెరకెక్కిస్తున్నారు. తాజాగా నిర్మాతలు ఈ చిత్రం రెండు భాగాలుగా రానుందని ప్రకటిస్తూ, మొదటి భాగం నుండి టీజర్‌ను విడుదల చేశారు. మొదటి భాగం 'హరి హర వీర మల్లు పార్ట్-1 : స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. 'ధర్మం కోసం యుద్ధం' అనేది ఉపశీర్షిక. టీజర్ విడుదల సందర్భంగా, నిర్మాతలు ఒక కీలక ప్రకటన కూడా చేశారు. రచయిత-దర్శకుడు జ్యోతి కృష్ణ, 'హరి హర వీర మల్లు' చిత్రం యొక్క మిగిలిన షూటింగ్‌ను, పోస్ట్ ప్రొడక్షన్ పనులను క్రిష్ జాగర్లమూడి పర్యవేక్షణలో పూర్తి చేయబోతున్నట్లు తెలిపారు. ఈ చిత్రాన్ని 2024 చివర్లో విడుదల చేయనున్నట్లు కూడా ప్రకటించారు.

సుకృతికి ఉత్తమ బాలనటి అవార్డు

దర్శకుడు సుకుమార్, తబితా సుకుమార్ దంపతుల కుమార్తె సుకృతి వేణి బండ్రెడ్డికి దాదా సాహెబ్ ఫాల్కే ఫెస్టివల్‌లో ఉత్తమ బాల నటి పురస్కారం వరించింది. సుకృతి ప్రధాన పాత్రలో నటించిన 'గాంధీ తాత చెట్టు' చిత్రంలో ఉత్తమ నటనకు గాను ఈ అవార్డును అందజేశారు. మంగళవారం ఢిల్లీలో అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ప్రస్తుతం ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్‌లో గ్రేడ్ 8 అభ్యసిస్తున్న సుకృతి వేణి నటించిన ఈ చిత్రం గతంలో కూడా పలు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. దుబాయ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, ఇండియన్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ తొలి సినిమా బాలనటిగా సుకృతి వేణిని అవార్డులు వరించాయి. పర్యావరణ పరిరక్షణ ముఖ్య ఉద్దేశంగా తెరకెక్కిన ఈ సందేశాత్మక చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్ , సుకుమార్ రైటింగ్స్‌తో పాటు గోపీ టాకీస్ సంస్థలు నిర్మించాయి.

జూన్‌లో బెల్లంకొండ కొత్త ప్రాజెక్టు



బెల్లంకొండ శ్రీను హీరోగా మూన్ షైన్ పిక్చర్స్ ఓ చిత్రాన్ని రూపొందిస్తోంది. సుధీర్ బైరెడ్డి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం కానున్నారు. ఈ చిత్రంలో సంయుక్త మీనన్‌ని కథానాయికగా ఎంపిక చేసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. రూ.50 కోట్ల బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని ప్లాన్ చేశారు. ఏడాదిగా ఈ కథపై ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. జూన్‌లో ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. సైన్స్ ఫిక్షన్, సోషియో ఫాంటసీ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రూపొందనుంది. ప్రస్తుతం నటీనటులు, ఇతర టెక్నీషియన్ల ఎంపిక జరుగుతోంది.

డాక్టర్ కూటికుప్పలకు 'దాసరి' ఫిలింస్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

విశాఖపట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూటికుప్పల సూర్యారావుకు మరో ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. ప్రఖ్యాత దర్శకుడు డాక్టర్ దాసరి నారాయణరావు 77వ జయంతి వేడుకలను హైదరాబాద్‌లో గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ కూటికుప్పల సూర్యారావుకు ముఖ్య అతిథిగా హాజరైన భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఈ అవార్డును అందజేశారు. గత రెండు దశాబ్దాలుగా జాతీయంగా, అంతర్జాతీయంగా సూర్యారావు ఎయిడ్స్ నివారణకు చేస్తున్న కృషిని, ఇతర సామాజిక సేవారంగాల్లో అందిస్తున్న సేవలను వెంకయ్య నాయుడు అభినందించారు.

తమిళ గాయని ఉమా రమణన్ మృతి



ప్రముఖ తమిళ గాయని ఉమా రమణన్ (69) కన్నుమూశారు. గత కొద్దిరోజులుగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా తన కెరీర్‌లో విజయవంతంగా రాణించారు. 1977లో శ్రీ కృష్ణ లీల సినిమా కోసం ఎస్వీ వెంకట్రామన్ స్వరపరిచిన మోహనన్ కన్నన్ మురళి అనే పాటతో సినీ జీవితాన్ని ప్రారంభించారు. ఇళయరాజా రచించిన పూంగతావే చొచ్చా తకవై పాట తమిళ చిత్ర పరిశ్రమలో ఆమెకు భారీ క్రేజ్‌ను తీసుకొచ్చింది. ఆమె శంకర్ గణేష్, టీ రాజేందర్, దేవా, ఎస్ఏ రాజ్‌కుమార్, మణి శర్మ, శ్రీకాంత్ దేవా, విద్యాసాగర్ వంటి గాయకులతో కలిసి పనిచేశారు. ఇళయరాజా సంగీతంతో ఎక్కువగా పాటలు పాడారు.

ప్రతిభకు స్వాగతం!



'హనుమాన్', 'జై హనుమాన్' సినిమాలు రూపొందించిన ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా మరిన్ని సూపర్ హీరో పాత్రలను తీసుకురానున్నట్లు ప్రకటించారు. తాజాగా దీనికి సంబంధించి ఒక అప్డేట్ ఇచ్చారు. సినిమాలు అంటే పిచ్చి ఉన్న ప్రతిభావంతులు అందరూ తన పీవీసీయూలో (ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్) చేరాల్సిందిగా ఆహ్వానించారు. గ్రాఫిక్స్, ఎడిటింగ్, మార్కెటింగ్ తదితర రంగాల్లో మంత్రముగ్ధులను చేసే నైపుణ్యం కలిగిన వారు మీ కళాత్మక శక్తిని మాతో పంచుకోండి అంటూ పిలుపిచ్చారు. అలాంటివారు తమ పోర్ట్‌ఫోలియోలను talent@thepvcu.comకి పంపాలని ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ పెట్టారు.

ఒక్క పరుగుతో సన్‌రైజర్స్ గెలుపు

- చివరి బంతికి ఓడిన రాజస్తాన్
- భువనేశ్వర్ మ్యాజిక్ బౌలింగ్



క్లాసెన్ (42నాటౌట్; 19బంతుల్లో 3ఫోర్లు, 3సిక్సర్లు)

హైదరాబాద్: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-17లో మరో ఉత్కంఠ పోరుకు ఉప్పల్ వేదికైంది. చివరి బంతి వరకు ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లో అంతిమ విజయం సన్‌రైజర్స్‌కు దక్కింది. 202పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్తాన్ చివరి ఓవర్లో విజయానికి 13 పరుగులు చేయాల్సి రాగా.. భువనేశ్వర్ వేసిన ఓవర్లో రాజస్తాన్ తొలి ఐదు బంతులకు 11పరుగులు రాబట్టి విజయానికి చేరువైంది. చివరి బంతికి రెండు పరుగులు చేస్తే రాజస్తాన్‌దే గెలుపు అన్న దశలో భువనేశ్వర్ కుమార్ మ్యాజిక్ చేశాడు. ఆ బంతికి రాజస్తాన్ బ్యాటర్ రువన్ పావెల్‌ను ఎల్బీగా ఔట్ చేసి ఫలితాన్ని సన్‌రైజర్స్‌వైపు తిప్పాడు. దీంతో స్టేడియంలో కూర్చున్న సన్‌రైజర్స్ అభిమానులంతా ఆనంద డోలికల్లో మునిగి తేలారు. ఛేదనలో రాజస్తాన్ ఓపెనర్ జైస్వాల్(67), రియాన్ పరాగ్(77) అర్ధసెంచరీతో రాణించారు. సన్‌రైజర్స్ బౌలర్లు భువనేశ్వర్‌కు మూడు, కమిన్స్, నటరాజన్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ భువనేశ్వర్ కుమార్‌కు దక్కింది.

తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు మరోసారి రెచ్చిపోయారు. రాజస్థాన్ రాయల్స్‌తో ఉప్పల్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి 3వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. ఐపిఎల్ చరిత్రలోనే అత్యధిక స్కోర్‌తో రికార్డు సృష్టించిన హైదరాబాద్ ఆటగాళ్లను రాజస్థాన్ రాయల్స్ బౌలర్లు ఆది నుంచి కట్టడి చేశారు. దీంతో పవర్ ప్లే ముగిసేసరికి రెండు వికెట్ల నష్టానికి 37 పరుగుల వద్దే పరిమితమైంది. ఐదో ఓవర్‌లో అవేశ్ ఖాన్ వేసిన తొలి బంతికి షాట్ ఆడేందుకు ప్రయత్నించి అభిషేక్(12) ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన అన్‌మోల్‌ప్రీత్(5) తొలి బంతికే ఫోర్ బాదాడు. కానీ ఆరో ఓవర్‌లో సందీప్ శర్మ వేసిన బంతికి జైస్వాల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. రాజస్థాన్ బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్ చేయడంతో రెండు కీలక వికెట్లను కోల్పోయిన సన్‌రైజర్స్ కాసేపు నిలకడగా ఆడింది. కానీ 9వ ఓవర్ నుంచి ట్రావిస్ హెడ్ (58) దూకుడు పెంచాడు. అతనికి నితీశ్‌రెడ్డి జత కలిశాడు. దీంతో ఇద్దరూ కలిసి చెరో హాఫ్ సెంచరీతో జట్టుకు కీలకమైన స్కోర్ అందించారు. అయితే అవేశ్ ఖాన్ వేసిన 15వ ఓవర్‌లో మూడో బంతికి స్టంపౌట్ నుంచి తప్పించుకున్నప్పటికీ.. నాలుగో బంతికి హెడ్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. హెడ్ ఔటవ్వడంతో క్రీజులోకి వచ్చిన క్లాసెస్ (40) కూడా రాణించాడు. దీంతో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది.

ఉత్తమ జట్టునే ఎంపిక చేశాం

- మీడియా సమావేశంలో

చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్

ముంబయి: టి20 ప్రపంచకప్ మెగా టోర్నీ జట్టు ఎంపికపై కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. జట్టు సభ్యుల ఎంపికపై వస్తున్న విమర్శలు, సందేహాలపై వివరణ ఇచ్చారు. టి20 ప్రపంచకప్‌కు ఎంపిక చేసిన జట్టులో టాప్ ఆర్డర్ బలంగానే ఉందని, మిడిల్ ఆర్డర్‌ను బలీయం చేయాలనే దృష్టితో శివమ్ దూబేను ఎంపిక చేశామని అగార్కర్ తెలిపాడు. ఐపిఎల్‌లో దూబే మెరుగైన ప్రదర్శనను కనబరుస్తున్న దృష్ట్యా అతడిని ఎంపిక చేశామన్నారు. హార్దిక్‌పాండ్య ఫిట్‌గా, అందుబాటులో ఉన్నంతకాలం జట్టులో ఉండాలని భావిస్తున్నామని, అందులో ఎలాంటి సందేహం లేదని తెలిపాడు. రింకు సింగ్‌ను ఎంపిక చేయకపోవడంపై మాట్లాడుతూ.. అందులో అతడి తప్పేం లేదు. అయినా అతడు ట్రావెలింగ్ సబ్స్‌లో ఉన్నాడు. ఇది కాస్త కష్టంగానే ఉంటుంది. కానీ, జట్టును సమతుల్యంగా ఉంచే క్రమంలో ఇలాంటి కఠిన నిర్ణయాలు తప్పవు. మేం ఒక అదనపు స్పిన్నర్ ఉండాలనుకున్నాం. అందుకే అతడ్ని రిజర్వులో ఉంచాం అని చెప్పుకొచ్చాడు. జట్టులో నలుగురు ఆల్‌రౌండర్లపై కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. "నలుగురిని ఎందుకు ఎంపిక చేశామనేది ఇప్పుడు కాదు.. వెస్టిండీస్‌లో వెల్లడిస్తా అన్నాడు. వెస్టిండీస్ పిచ్‌లపై ఇద్దరు స్పిన్నర్లు ఎంపికను రోహిత్ సమర్థించుకొన్నాడు. హార్దిక్ సీమ్ ఆల్‌రౌండర్‌గా వ్యవహరిస్తున్నాడు. అక్షర్, జడేజా బ్యాట్‌తోనూ రాణిస్తారు. కుల్దీప్, చాహల్ స్పిన్నర్లుగా జట్టును బ్యాలెన్స్ చేస్తారని తెలిపాడు.

క్వార్టర్స్‌లో ఓడిన భారతజట్లు

థామస్, ఉబెర్ కప్ ఫైనల్స్‌లో ముగిసిన భారత్ పోరు

ఛెంగ్డు(చైనా) : థామస్, ఉబెర్ కప్‌లో భారత జట్లు పరాజయాన్ని చవిచూసాయి. గురువారం జరిగిన థామస్‌కప్ క్వార్టర్ ఫైనల్లో భారత పురుషుల జట్టు 3-1తో చైనా చేతిలో ఓటమిపాలవ్వగా.. ఉబెర్ కప్‌లో మహిళల జట్టు 3-0తో జపాన్ చేతిలో చిత్తుగా ఓడింది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన పురుషుల జట్టు రెండో సింగిల్స్‌లో లక్ష్యసేన్ 13-21, 21-8, 21-14తో లీ-షి-ఫెంగ్‌ను చిత్తుచేసి భారత్‌కు 1-2 ఆధిక్యతలో నిలిచాడు. తొలి సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ 21-15, 11-21, 14-21తో హోరాహోరీ పోరులో షి-యు-కి చేతిలో ఓడాడు. ఇక టాప్‌సీడ్ పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్-చిరాగ్ జంట 15-21, 21-11, 12-21తో అనూహ్యంగా ఓటమిపాలయ్యారు. దీంతో స్కోర్ 1-1తో సమమైంది. రెండో పురుషుల డబుల్స్‌లో ధృవ్ కపిల-సాయి ప్రతీక్ జంట 10-21, 10-21తో చైనా ఝట్లర్ల చేతిలో ఓటమితో భారత్ ఓటమి ఖాయమైంది.

ఉబెర్‌కప్‌లోనూ నిరాశే..

ఉబెర్ కప్‌లో మహిళల జట్టుకూ నిరాశ తప్పలేదు. తొలి సింగిల్స్‌లో అస్మిత చాలీహ 10-21, 22-20, 15-21తో ఒహోరీ చేతిలో ఓటమిపాలైంది. డబుల్స్‌లో ప్రియ-మిశ్రా జోడీ 8-21, 9-21తో, రెండో సింగిల్స్‌లో ఇషారాణి 15-21, 12-21తో మహిళల జట్టు ఓటమిపాలైంది.

ఐపిఎల్‌లో నేడు

ముంబయి × కోల్‌కతా

వేదిక: ముంబయి; రా.7.30గం॥లకు

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	10	8	2	16	0.62
కోల్‌కతా	9	6	3	12	1.09
లక్నో	10	6	4	12	0.09
సన్‌రైజర్స్	10	6	4	12	0.07
చెన్నై	10	5	5	10	0.62
ఢిల్లీ క్యాపిటల్స్	11	5	6	10	-0.44
పంజాబ్‌కింగ్స్	10	4	6	8	-0.06
గుజరాత్	10	4	6	8	-0.11
ముంబయి	10	3	7	6	-0.27
బెంగళూరు	10	3	7	6	-0.41

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్‌రన్‌రేట్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68

నేడు సుప్రీం ముందుకు 'ఓటుకు నోటు' కేసు

- విచారణను మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పిటిషన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

'ఓటుకు నోటు' కేసు విచారణను తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని బిఆర్‌ఎస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్ శుక్రవారం సుప్రీంకోర్టు ముందుకు రానుంది. ఈ వ్యవహారంలో దాఖలైన రెండు కేసుల విచారణను తెలంగాణ వెలుపల మధ్యప్రదేశ్ లేదా చత్తీస్‌గఢ్‌కు బదిలీ చేయాలని ఈ ఏడాది జనవరి 31న బిఆర్‌ఎస్ నేతలు జగదీష్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, సత్యవతి రాథోడ్, మహ్మూద్ అలీ సుప్రీంకోర్టులో బదిలీ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ శుక్రవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ సతీష్ చంద్రశర్మ, జస్టిస్ సందీప్ మెహతతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించనుంది. గత విచారణ సందర్భంగా ప్రతివాదిగా ఉన్న రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది.

ఎజెండాపైకి రిజర్వేషన్లు

- గందరగోళపరిచే యత్నాల్లో ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి
- రాయ్‌బరేలిపై ఫోకస్

రాయబరేలి : సంపద పునఃపంపిణీ, వారసత్వపు పన్ను వంటి అంశాలపై కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టేందుకు యత్నించిన బిజెపి రిజర్వేషన్ల అంశం ముందుకు రావడంతో తానే ఆత్మరక్షణలో పడింది. దీని నుంచి బయటపడడానికి ప్రజలను గందరగోళపరిచేందుకు యత్నించింది. పార్లమెంటులో 400 సీట్లతో తిరుగులేని మెజారిటీ వస్తే, రాజ్యాంగాన్ని మొత్తంగా మార్చేస్తుందని, ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు రిజర్వేషన్లు రద్దు చేస్తుందని ఇండియా బ్లాక్ చేస్తున్న విమర్శలకు సమాధానం చెప్పడానికి బదులు ముస్లింలకు రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ తన వైఖరి ఏమిటో స్పష్టంచేయాలని ఎదురు దాడికి దిగింది. ప్రధాని నరేంద్ర మోడీ రెండు రోజుల క్రితం గుజరాత్‌లో ఓ ఎన్నికల ర్యాలీలో ఇదే అంశాన్ని ప్రస్తావించారు. రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని అంతకుముందు ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ నమ్మబలికారు. అయితే, ఆరెస్సెస్ నేతలు గతంలో చేసిన ప్రకటనలకు, మోహన్ భగవత్ తాజా వ్యాఖ్యలకు ఏమాత్రం పొంతన కుదరడం లేదని ఫ్యాక్ట్ చెక్‌లో స్పష్టంగా బయటపడడంతో అది పెద్దగా క్లిక్ కాలేదు. దీంతో మోడీ అండ్ కో రిజర్వేషన్లలో మతం కోణాన్ని ముందుకు తెచ్చింది. మతం ఆధారంగా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమని, దీనిపై కాంగ్రెస్ వైఖరేమిటో రాహుల్ గాంధీ రాతపూర్వకంగా రాసిస్తారా? రాజ్యాంగాన్ని మార్చబోమని ప్రతిన చేస్తారా? అంటూ తమ తెంపరితనాన్ని ప్రదర్శించారు.

ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలకు ప్రస్తుతమున్న రిజర్వేషన్లను కుదించాలని బిజెపి చూస్తోందన్న విమర్శకు అవునో, కాదో స్పష్టంగా చెప్పకుండా, తమపై ఇలా ఎదురుదాడి చేయడం వల్ల ఉపయోగమేమీ ఉండదంటూ ప్రతిపక్షాలు ఈ దాడిని తిప్పికొట్టే యత్నం చేశాయి. ఆర్‌ఎస్‌ఎస్ మేగజైన్ 'ది ఆర్గనైజర్'లో 1949లో ప్రచురితమైన ఒక వ్యాసాన్ని కాంగ్రెస్ ఈ సందర్భంగా ప్రస్తావించింది. మనుస్మృతి వంటి 'సహేతుకమైన గ్రంథాన్ని' రాజ్యాంగం విస్మరించిందంటూ ఆ వ్యాసంలో పేర్కొన్న విషయాన్ని అది గుర్తు చేసింది. నామినేషన్ పత్రాలు దాఖలు చేసేటప్పుడు, బహిరంగ సభల్లో రాజ్యాంగానికి సంబంధించి కాపీని తమతోపాటు వుంచుకోవాల్సిందిగా తమ పార్టీ అభ్యర్థులను రాహుల్ గాంధీ కోరిన విషయాన్ని కాంగ్రెస్ ప్రత్యేకంగా పేర్కొంది. సంపద పునః పంపిణీ అంశానికి సంబంధించిన అంశంపై ప్రధాని మోడీ అదే పనిగా చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ సీనియర్ నేతలు సోషల్ మీడియా మాధ్యమం ద్వారా తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

హాట్ టాపిక్‌గా రాయబరేలి

రాయబరేలిలో పోటీపడేదెవరు అనే అంశం ఇప్పుడు యుపిలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక్కడ అభ్యర్థులను ప్రకటించే విషయంలో కాంగ్రెస్, బిజెపి రెండూ ఆచితూచి వ్యవమరిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రకటించాకే తమ పార్టీ తరపున ఎవరు పోటీ చేయాలనేది యుపి శాఖ నిర్ణయిస్తుందని అమిత్ షా ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అమేథీలో స్మృతి ఇరానీ పేరును బిజెపి ఇప్పటికే ప్రకటించింది. ఇక్కడ కాంగ్రెస్ నేడో రేపో తన అభ్యర్థిని ప్రకటిచనుంది. 2019లో రాహుల్ గాంధీ అమేథీలో పోటీ చేసి ఓడిపోయారు.

బిజెపి సభ్యులను అనుమతించం

కమలం పార్టీ గూండాయిజాన్ని వ్యతిరేకిస్తూ కేరళలో సైన్‌బోర్డులు

తిరువనంతపురం : బిజెపి గూండాయిజాన్ని వ్యతిరేకిస్తూ కేరళ ప్రజలు వినూత్నంగా నిరసన తెలుపుతున్నారు. ఎన్నికల ప్రచారం నేపథ్యంలో పలు నివాసాల గోడలపై ఈ రకమైన సైన్‌బోర్డులు వెలిశాయి. "మా ఇంట్లో ఆడపిల్లలు ఉన్నారు. బిజెపి సభ్యులను లోపలికి అనుమతించం" అని ఓ అపార్ట్‌మెంట్ గోడపై రాసి వున్న సైన్‌బోర్డ్‌ను సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, ఐద్వా ఉపాధ్యక్షురాలు, జాతీయ మహిళా కమిషన్ మాజీ సభ్యులు సుభాషిణి అలీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

'లోకో పైలట్లు క్రికెట్ చూస్తున్నారనడానికి ఆధారాల్లేవు

- రైల్వే శాఖ తాజా సర్క్యులర్

చెన్నై : గత ఏడాది విజయనగరం జిల్లా కంటకాపల్లిలో రైలు ప్రమాదం జరిగిన సమయంలో లోకో పైలట్లు తమ మొబైల్ ఫోన్లలో క్రికెట్ చూస్తున్నారంటూ పేర్కొన్న అంశాన్ని రైల్వే శాఖ తన భద్రతా సర్క్యులర్‌లో తొలగించింది. లోకో పైలట్లు క్రికెట్ చూస్తున్నారని నిరూపించడానికి ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో రైల్వే శాఖ తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకుంది. నూతన సర్క్యులర్‌లు విడుదల చేసింది. గత ఏడాది అక్టోబర్ 29న విజయనగరం జిల్లాలో రెండు ప్యాసింజర్ రైళ్లు ఢీకొన్న ప్రమాదంలో 17 మంది మరణించగా, మరో 34 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదంలో లోకోపైలట్ ఎస్ఎంఎస్ రావు, అసిస్టెంట్ లోకో పైలట్ ఎస్ చిరంజీవి మరణించారు.

ఈ ఏడాది మార్చిలో 'లోకో పైలట్, కో-పైలట్ ఇద్దరూ క్రికెట్ చూడ్డం వల్ల రైలు ప్రమాదం జరిగింది' అని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఆరోపించారు. రైల్వే మంత్రి ఆరోపణల తరువాత దక్షిణ మధ్య రైల్వే శాఖ ఒక సర్క్యులర్ జారీ చేసింది. రైల్వే సిబ్బంది విధుల్లో ఉన్నప్పుడు బ్లూటూత్ హెడ్‌సెట్‌లను ఉపయోగించకుండా నిషేధిస్తూ ఈ సర్క్యులర్‌లను జారీ చేసింది. గత ఏడాది విజయనగరంలో రైలు ప్రమాదం జరిగిన సమయంలో లోకో పైలట్లు తమ మొబైల్ ఫోన్లలో క్రికెట్ చూస్తున్నారంటూ దక్షిణ రైల్వే ఈ సర్క్యులర్‌లో దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. 'భద్రతా ప్రోటోకాల్‌ల పట్ల ఈ తీవ్రమైన నిర్లక్ష్యం పూర్తిగా ఆమోదయోగ్యం కాదు. ఇలాంటి నిర్లక్ష్యం లెక్కలేనన్ని జీవితాలను ప్రమాదంలో పడేస్తుంది' అని పేర్కొంది.

దర్యాప్తులో ప్రమాదం సమయంలో లోకోపైలట్లు క్రికెట్ చూస్తున్నారని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపిన రైల్వే సేఫ్టీ కమిషనర్ ప్రంజీవ్ సక్సేనా కూడా తన నివేదికలో లోకో పైలట్లు క్రికెట్ చూస్తున్నారని పేర్కొనలేదు. దీంతో రైల్వే శాఖ లోకో పైలట్‌లు క్రికెట్ చూస్తున్నారనే సిఫార్సును ఉపసంహరించుకుని తాజాగా సర్క్యులర్‌ను జారీ చేసింది. హెడ్‌ఫోన్లు, బ్లూటూత్ వంటి పరికరాలను వినియోగించకుండా కచ్చితమైన చర్యలు తీసుకోవాలని మాత్రమే తెలిపింది. దీంతో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆరోపణలు నిరాధారణమని తేలిపోయింది.

లైంగిక నేరాల ఉన్మాది ప్రజ్వల్

- అతనికి ఓట్లు వేయాలని కోరిన ప్రధాని క్షమాపణ చెప్పాలి: రాహుల్‌గాంధీ

శివమొగ్గ, బెంగళూరు : మాజీ ప్రధాని దేవేగౌడ మనవడు, హసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ మాస్ రేపిస్టని, అతనికి మద్దతు పలికినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్‌షాసహా బిజెపి నేతలు ప్రతి మహిళకూ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. శివమొగ్గలో గురువారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ 'ప్రజ్వల్ రేవణ్ణ 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడి, వారి వీడియోలు చిత్రీకరించాడు. ఇది సెక్స్ కుంభకోణం కాదు. ఇది మాస్ రేప్... ఓట్ల గురించి వాళ్ల (బిజెపి కూటమి) అడుగుతున్నప్పుడు ప్రజ్వల్ ఏం చేశాడో ప్రతీ మహిళా తెలుసుకోవాలి. అతడి గురించి ప్రధానికి ముందే తెలుసు. అటువంటి వ్యక్తికి కర్ణాటక వేదికగా మోడీ మద్దతు పలికారు' అని విమర్శించారు. ప్రజ్వల్ ఒక మాస్ రేపిస్ట్ అని బిజెపికి చెందిన ప్రతీ ఒక్క నేతకు తెలుసునని, అయినప్పటికీ అతనికి మద్దతు పలకడమే కాకుండా ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్నా రని చెప్పారు. అటువంటి వ్యక్తికి ప్రచారం చేసినందుకు దేశంలో ప్రతీ మహిళకు ప్రధాని మోడీ, అమిత్ షా సహా బిజెపి నేతలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

మోడీజీ మౌనం ఎందుకు? : ప్రియాంకాగాంధీ

ఈ వీడియోలపై ప్రధాని మోడీ ఎందుకు మౌనం వహించారని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. "పది రోజుల క్రితం వరకు ఎన్నికల ప్రచారంలో రేవణ్ణ ప్రధాని మోడీతో కలిసి తిరిగాడు. భుజంపై చేయివేసి, ఫోటోలకు ఫోజులిచ్చారు. పొగడ్తలతో ముంచెత్తారు. ఇప్పుడు అదే వ్యక్తి దేశం నుండి పరారయ్యాడు. అతని క్రూరమైన నేరాలను వింటేనే నా గుండె వణికిపోతుంది. వందలాది మంది మహిళల జీవితాలను నాశనం చేశాడు. అతనిపై మోడీజీ మీరు మౌనంగా ఉంటారా" అని నిలదీశారు.

బెంగళూరులో ప్రజ్వల్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న మహిళలు

ప్రజ్వల్ రేవణ్ణపై లుక్ అవుట్ నోటీసులు, అరెస్ట్ వారెంట్ జారీ

జెడిఎస్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై గురువారం లుక్‌అవుట్ నోటీసులు జారీ అయ్యాయి. ప్రజ్వల్, హెచ్‌డి రేవణ్ణ తక్షణమే ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట హాజరుకావాలని, లేకుంటే సిట్ వారిని అరెస్టు చేసే అవ కాశం ఉంటుందని కర్ణాటక హోంమంత్రి జి.పరమేశ్వర తెలిపారు. విచారణకు హాజరయ్యేందుకు ఏడు రోజుల సమ యం ఇవ్వాలన్న రేవణ్ణ అభ్యర్థనను సిట్ తిరస్కరించింది.

దౌత్య పాస్‌పోర్టుతోనే జర్మనీకి ప్రజ్వల్ రేవణ్ణ : కేంద్ర విదేశాంగ శాఖ

ప్రజ్వల్ రేవణ్ణ దౌత్య పాస్‌పోర్టుతోనే జర్మనీకి వెళ్లాడని, ఈ పర్యటనకు ఎలాంటి రాజకీయ అనుమతి కోరలేదని కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ప్రజ్వల్ దౌత్య పాస్‌పోర్టును రద్దు చేయాలన్న కర్ణాటక సిఎం సిద్ధరామయ్య డిమాండ్‌ను విలేకరులు ప్రస్తావించగా.. 'కోర్టు ఆదేశాల మేరకే ఇటువంటి చర్యలు తీసుకోవాలి' అని జైస్వాల్ సమాధానం ఇచ్చారు. ప్రజ్వల్‌కు వీసా నోట్ కూడా జారీ చేయలేదన్నారు. దౌత్య పాస్‌పోర్టు ఉన్న వ్యక్తులు జర్మనీకి వెళ్లడానికి వీసా అవసరం లేదని, ఎంపిలు దౌత్య పాస్‌పోర్టులు కలిగి ఉండటానికి అర్హులని చెప్పారు.

యువరాజు ప్రధాని కావాలని పాక్ కోరుకుంటుంది : మోడీ

గాంధీనగర్ : లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించాలని, రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావాలని పాకిస్థాన్ కోరుకుంటుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆరోపించారు. గురువారం గుజరాత్‌లో ఎన్నికల ప్రచారంలో మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. 'కాంగ్రెస్ హీనస్థితిలో ఉన్నందుకు పాకిస్థాన్ బాధపడుతోంది. కాంగ్రెస్ కోసం పాకిస్థాన్ నాయకులు ప్రార్థనలు చేస్తున్నారు. ఇది ఎవ్వరికీ ఆశ్చర్యం కలిగించదు. ఎందుకంటే ఇప్పటికే అందరికీ తెలుసు. కాంగ్రెస్ పాకిస్థాన్ శిష్యుడని' అని మోడీ అన్నారు. దేశంలో బలహీన ప్రభుత్వం ఉండాలని శత్రువులు కోరుకుంటారని తెలిపారు. ఆనంద్ పట్టణంలో ఆనంద్, ఖేడా లోక్‌సభ స్థానాల నుంచి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థుల తరపున మోడీ ప్రచారం నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని కాంగ్రెస్ కోరుకుంటుం దని ఆయన అన్నారు. తాను 24 గంటలూ శ్రమించి 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తున్నానని మోడీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ తన 60 ఏళ్ల పాలనలో కేవలం 3 కోట్ల ఇళ్లకు తాగునీరు సరఫరా చేస్తే, తాను గత పదేళ్లలో 14 కోట్ల ఇళ్లకు తాగునీరు సరఫరా చేస్తున్నానని మోడీ చెప్పారు.

దుబాయ్‌లో మళ్లీ వర్షాలు, పలు విమానాల రద్దు

దుబాయ్ : యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌ను ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు మళ్లీ ముంచెత్తాయి. దీంతో అనేక అంతర్జాతీయ విమానాలను రద్దు చేశారు. రెండు వారాల క్రితం కూడా దుబాయ్‌లో కనివినీ ఎరుగని రీతిలో వర్షాలు ముంచెత్తడంతో రోజుల తరబడి ఎమిరేట్స్‌లో కార్యకలాపాలు స్తంభించిపోయాయి. గత నెల్లో కురిసిన వర్షాలతో పోల్చుకుంటే గురువారం పడిన వర్షాల తీవ్రత తక్కువే అయినప్పటికీ ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా జాతీయ అత్యవసర వ్యవహారాల విభాగం హెచ్చరించింది. ప్రధాన నగరాల్లో భారీగా ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో 2, 3 తేదీల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు ఇళ్ల వద్దనుండే పనిచేయాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రజలు త్వరగా ఇళ్లకు చేరుకునేందుకు వీలుగా దుబాయ్ మెట్రో కూడా పనిచేసే గంటలను పెంచుతున్నట్లు ప్రకటించింది. గత నెల 14, 15 తేదీల్లో కురిసిన భారీ వర్షాలకు ఒమన్‌లో 18 మంది మరణించారు.

వృద్ధులకు ఆరోగ్య బీమా ఏదీ?

- ఆసియా పసిఫిక్ దేశాల్లో అట్టడుగున ఇండియా
- ఎడిబి నివేదిక

త్బిలిసి (జార్జియా) : వృద్ధులకు ఆరోగ్య బీమా విషయంలో భారత్ వెనుకబడి ఉందని, ఆసియా పసిఫిక్ దేశాల్లోనే అత్యంత పేలవ ప్రదర్శన కనబరుస్తుందని ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఎడిబి) గురువారం తన నివేదికలో విమర్శించింది. భారత్‌లో వృద్ధులకు ఆరోగ్య బీమాను మరింత విస్తరించాలని, వేగంగా పెరుగుతున్న వృద్ధుల అవసరాలను తీర్చడానికి స్థిరమైన వృద్ధిని కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎడిబి నివేదిక స్పష్టం చేసింది. 'ఏజింగ్ వెల్ ఇన్ ఆసియా' పేరుతో విడుదల చేసిన నివేదికలో ఎడిబి ఈ విషయాలను వెల్లడించింది. దక్షిణ కొరియా, థాయిలాండ్ దేశాలు అందరికీ ఆరోగ్య బీమాను సాధించగా, భారత్ వృద్ధుల్లో 21 శాతం మందికే ఆరోగ్య బీమాతో దిగువ స్థానంలో ఉందని నివేదిక విమర్శించింది. ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు అట్టడుగు ప్రజలకు నగదు రహిత ఆరోగ్య సంరక్షణను అందించడం ప్రారంభించి ఆరోగ్య కవరేజ్‌ను కొంత మెరుగు పరిచాయని ఎడిబి సీనియర్ ఆర్థికవేత్త ఐకో కిక్కావా అన్నారు. ఇలాంటి పథకాలను మరింతగా విస్తరించాలని చెప్పారు. 60 ఏళ్లు దాటిన వారిని ఉత్పాదకతలో భాగం చేసిన దేశాలకు మంచి ప్రయోజనం కనిపిస్తుందని చెప్పారు. దీనిని సాధించడానికి వృద్ధుల శారీరక, క్రియాత్మక సామర్థ్యాన్ని మెరుగుపర్చే సేవలను విస్తరించడం చాలా కీలకమని అన్నారు.

2031-40లో వృద్ధాప్య జనాభా కారణంగా భారతదేశ ఆర్థిక వృద్ధి ఎలాంటి ప్రభావానికి గురికాదని, ఎందుకంటే అప్పటికే దేశంలో తగినంత యువ జనాభా ఉంటుందని నివేదిక స్పష్టం చేసింది. నివేదిక ప్రకారం 2050 నాటికి ఆసియా పసిఫిక్‌లో 60 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయసు ఉన్న వారి జనాభా సుమారు 200 కోట్లకు చేరుకుంటుంది (ఇప్పుడు ఉన్న జనాభాకు రెట్టింపు). లేదా మొత్తం జనాభాలో నాలుగింట ఒక వంతు. దీంతో పెన్షన్, సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య సంరక్షణ సేవలను గణనీయంగా పెంచాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ఆయా దేశాలు వృద్ధుల ఉత్పాదక శక్తి కారణంగా స్థూల జాతీయోత్పత్తి సగటును 0.9 శాతం పెంచుతుందని ఎడిబి ప్రధాన ఆర్థిక వేత్త ఆల్బర్ట్ పార్క్ చెప్పారు. ఆస్తుల నుంచి వచ్చే ఆదాయం, పదవీ విరమణ తరువాత వచ్చే ప్రయోజనాలు వినియోగ అవసరాలను తీర్చగలిగితే ఆ వ్యక్తిని వృద్ధాప్యానికి ఆర్థికంగా సిద్ధంగా ఉన్నట్లు పరిగణిస్తారు. 2022 నుంచి 2050 వరకూ ఆసియా పసిఫిక్ ప్రాంతంలో వ్యక్తి సగటు ఆయుర్దాయం పెరుగుతుందని నివేదిక అంచనా వేసింది. అంటే రాబోయే కాలంలో వందల కోట్ల మందికి సహాయం చేయడానికి ఈ ప్రాంతాల్లోని ప్రభుత్వాలు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని నివేదిక పేర్కొంది. ఇప్పటికే ఆసియా పసిఫిక్ దేశాల్లో 60 ఏళ్లు దాటిన వారిలో 40 శాతం మంది ఏ విధమైన పెన్షన్ పొందడం లేదు. ఫలితంగా చాలామంది వృద్ధులకు మనుగడ కోసం పదవీ విరమణ వయసు దాటి పని చేయడం తప్ప వేరే మార్గం లేదు. ప్రస్తుతం 65 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారిలో 94 శాతం మంది అనధికారిక రంగంలో పని చేస్తున్నారు. వీరికి సాధారణ ప్రాథమిక కార్మిక రక్షణలు లేదా పెన్షన్ వంటి ప్రయోజనాలు లభించవు.

శాంతిభద్రతలు రాష్ట్ర అంశం

- పశ్చిమ బెంగాల్ పిటీషన్ విచారణలో సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : శాంతిభద్రతలు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని సుప్రీంకోర్టు గురువారం స్పష్టం చేసింది. ఒక కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి నేరం చేస్తే.. ఆ కేసును కేవలం సిబిఐతో మాత్రమే దర్యాప్తు చేస్తారా అని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఆర్మీ క్యాంప్‌లోని సైనికులు ఏదైనా నేరానికి పాల్పడినప్పుడు అధికారులు వారిని స్థానిక పోలీసులకే అప్పగిస్తారని సుప్రీంకోర్టు గుర్తు చేసింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజ్యాంగంలో ఆర్టికల్ 131 కింద పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌ను గురువారం జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. విచారణ సమయంలో ధర్మాసనంపై వ్యాఖ్యలు చేసింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తరుపున ప్రముఖ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నుంచి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండానే సిబిఐ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అనేక కేసులను విచారిస్తుందని, ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తుందని తెలిపారు.

సిపిఎం విజయంతోనే హక్కులకు రక్షణ: మాణిక్ సర్కార్

బార్‌పేట : సిపిఎం అభ్యర్థుల విజయంతోనే ప్రజల హక్కులకు రక్షణ సాధ్యమవుతుందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ తెలిపారు. అస్సాంలోని బార్‌పేట లోక్‌సభ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి మనోరంజన్ తాలూక్దార్‌కు మద్దతుగా బంగైగావ్‌లోని మాణిక్‌పూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

బ్రిజ్‌భూషణ్ తనయుడికి ఎంపి సీటు

న్యూఢిల్లీ : రెజ్లర్ల ఆందోళనలతో రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ సింగ్‌ను లోక్‌సభ ఎన్నికల్లో పోటీ నుండి తప్పించింది. ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్ స్థానం నుండి బ్రిజ్ భూషణ్‌కు బదులుగా ఆయన కుమారుడు కరణ్ భూషణ్ సింగ్ పేరును గురువారం బిజెపి ప్రకటించింది. కరణ్ భూషణ్ సింగ్ ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ రెజ్లింగ్ బాడీ అధ్యక్షుడిగా ఉన్నారు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ బజరంగ్ పూనియా, వినేశ్ ఫోగాట్, సాక్షిమాలిక్ సహా పలువురు సీనియర్ రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ కేసు ఇప్పటికీ ఢిల్లీ కోర్టులో పెండింగ్‌లో ఉంది.

కవిత బెయిల్‌పై తీర్పు 6కు వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పును రౌస్ ఎవెన్యూ కోర్టు (ట్రయల్ కోర్టు) ఈ నెల 6కు వాయిదా వేసింది. లిక్కర్ కేసులో సిబిఐ, ఇడి తనను అక్రమంగా అరెస్టు చేశాయని, తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కవిత వేర్వేరుగా బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. సిబిఐ కేసులో గతనెల 22న విచారించిన రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు మే 2కు రిజర్వ్ చేసింది. అనంతరం ఇడి దాఖలు చేసిన మనీలాండరింగ్ కేసులో మాత్రం బెయిల్ పిటిషన్‌పై తీర్పును మే 6న వెలువరిస్తామని ట్రయల్ కోర్టు వెల్లడించింది. దీంతో సిబిఐ కేసులో శుక్రవారం కవిత బెయిల్ పిటిషన్‌పై తుది తీర్పు వెలువడుతుందని భావించారు. ట్రయల్ కోర్టు ప్రారంభం కాగానే... తీర్పును వాయిదా వేస్తున్నట్లు స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా వెల్లడించారు. ఇడి కేసులో బెయిల్ పిటిషన్‌తో కలిపి మే 6న సిబిఐ కేసులో తీర్పును వెలువరిస్తామని స్పష్టం చేశారు.

అసాధారణ జాప్యం!

- తొలి దశలో 66.14%
- రెండో దశలో 66.71%
- పోలింగ్ జరిగిన 11 రోజులకు తొలి దశ వివరాలు
- ఆలస్యంపై వివరణ ఇవ్వని ఎన్నికల కమిషన్

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల తొలి దశలో 66.14%, రెండో దశలో 66.71% పోలింగ్ నమోదైందని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. పోలింగ్ జరిగిన 11 రోజుల తర్వాత తొలి దశ వివరాలను వెల్లడించడం గమనార్హం. తొలి దశ పోలింగ్ ఏప్రిల్ 19న, రెండో దశ పోలింగ్ ఏప్రిల్ 26న జరిగిన విషయం తెలిసిందే. తొలి దశలో బీహార్‌లో అత్యల్పంగా 49.26% ఓటింగ్ నమోదు కాగా, లక్షద్వీప్‌లో అత్యధికంగా 84.16% నమోదైంది. రెండో దశలో ఉత్తరప్రదేశ్‌లో అత్యల్పంగా 55.19%, మణిపూర్‌లో అత్యధికంగా 84.85% పోలింగ్ జరిగింది.

ప్రతి నియోజకవర్గంలోనూ పురుషులు, మహిళల ఓటింగ్ వివరాలను కూడా ఇసి విడుదల చేసింది. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు ఎంత మంది, వారిలో ఎంత మంది ఓటేశారు అనే వివరాలను మాత్రం తెలుపలేదు. 2019లో ఎన్నికల కమిషన్ ఈ సమాచారాన్ని కూడా అందించింది. కమిషన్ వెబ్‌సైటులో ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలోనూ ఎంత మంది ఓటర్లు ఉన్నారన్న వివరాలు లేవు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల సంఖ్య మాత్రం ఉంది. బీహార్, ఢిల్లీ, ఒడిషా రాష్ట్రాల ఎన్నికల కమిషన్లు ఈ సమాచారం కూడా ఇవ్వలేదు.

గత లోక్‌సభ ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల్లో ఎంత శాతం పోలింగ్ నమోదైంది, ప్రస్తుతం ఎంత పోలింగ్ జరిగింది అనే సమాచారం కూడా ఇసి వెబ్‌సైటులో కన్పించలేదు. తొలి దశ పోలింగ్ ముగిసిన 11 రోజుల తర్వాత ఓటింగ్ శాతాన్ని వెల్లడించడం అసాధారణమని పరిశీలకులు వ్యాఖ్యానించారు. ఈ జాప్యానికి కారణమేమిటో ఇసి వివరించలేదు. రెండో దశ పోలింగ్‌లో 66.71% ఓటింగ్ జరిగిందని ఇసి ప్రకటించినప్పటికీ ఎన్నికలు జరిగిన రోజు సాయంత్రం ఏడు గంటలకు 60.96% పోలింగ్ జరిగిందని పత్రికా ప్రకటనలో తెలిపారు. ఓటింగ్‌లో ఆరు శాతం పెరుగుదల ఎందుకు వచ్చిందన్న దానిపై స్పష్టత లేదు. సుమారు ఆరు శాతం పెరుగుదల అంటే చిన్న విషయమేమీ కాదని, దీనిపై ఇసి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని పాత్రికేయుడు ఎంఎన్ పార్థ్ అభిప్రాయపడ్డారు.

రెండో దశ పోలింగ్ రోజు రాత్రి 8 గంటలకు పిటిఐ వార్తా సంస్థ ఇసిని ఉటంకిస్తూ ఓ వార్తను అందించింది. 63.5% పోలింగ్ జరిగిందని తెలిపింది. వాస్తవానికి ఇసికి ఓ యాప్ ఉంది. ప్రతి నియోజకవర్గంలోనూ ఎంతమేర పోలింగ్ జరిగిందో ఎప్పటికప్పుడు ఈ యాప్ ద్వారా సమాచారం అందుతుంది. అయినప్పటికీ ఓటింగ్ వివరాలు అందించడంలో ఎందుకింత జాప్యం జరిగిందో తెలియడం లేదు.

ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనాకు సభ్యత్వం

- ఆశాభావం వ్యక్తం చేసిన భారత్

న్యూయార్క్ : ఐక్యరాజ్య సమితిలో పూర్తి స్థాయి సభ్యత్వం కోసం పాలస్తీనా చేస్తున్న ప్రయత్నాలు పున:పరిశీలించబడతాయని, ఒక సభ్యురాలిగా మారేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఫలిస్తాయని భారత్ ఆశాభావం వ్యక్తం చేసింది. గత నెలలో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ముసాయిదా తీర్మానాన్ని అమెరికా వీటో చేసింది. తీర్మానానికి అనుకూలంగా 12 ఓట్లు రాగా, స్విట్జర్లాండ్, బ్రిటన్ గైర్హాజరయ్యాయి. తీర్మానం ఆమోదించబడాలంటే అనుకూలంగా 9 ఓట్లు రావాలి, శాశ్వత సభ్య దేశాలైన చైనా, ఫ్రాన్స్, రష్యా, బ్రిటన్, అమెరికాల్లో ఏదీ వీటో చేయకూడదు. రెండు దేశాల ఏర్పాటే పాలస్తీనా సమస్యకు పరిష్కారమార్గమని భారత్ భావిస్తూ వస్తోందని, అందుకు అనుగుణంగా తగు సమయంలో పాలస్తీనా ప్రయత్నం ఫలించి పూర్తిస్థాయి సభ్యురాలిగా మారాలని కోరుకుంటున్నట్లు ఐక్యరాజ్య సమితిలో భారత్ శాశ్వత ప్రతినిధి రుచిరా కాంభోజ్ చెప్పారు. ప్రస్తుతం పాలస్తీనా సభ్య దేశం కాని పరిశీలకురాలి హోదాలో వుంది. 2012లో జనరల్ అసెంబ్లీ దీన్ని మంజూరు చేసింది. దీనివల్ల ఐక్యరాజ్య సమితిలో జరిగే కార్యకలాపాల్లో పాలస్తీనా పాల్గొనగలదు, కానీ తీర్మానాలపై ఓటు వేయలేదు. సురక్షితమైన సరిహద్దులతో కూడిన, స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలతో కూడిన పాలస్తీనాలో ప్రజలు జీవించాలని భారత్ కోరుకుంటోందన్నారు. ఈ శాశ్వత పరిష్కారాన్ని సాధించే దిశగా ప్రత్యక్ష శాంతి చర్చలు సాధ్యమైనంత త్వరగా


గుంటూరు జిల్లా ఉండవల్లి రోడ్‌షోలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపి అభ్యర్థి పి.అప్పలనర్స

సిపిఎం ప్రచారానికి విశేష ఆదరణ

- జోరందుకున్న ఎన్నికల ప్రచారం
- బిజెపి ఓటమి ఖాయం : వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-యంత్రాంగం

సిపిఎం అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి ప్రజానీకం నుంచి ఆదరణ లభిస్తోంది. ప్రజలు గత పాలకుల వైఫల్యాలను నాయకుల వద్ద ప్రస్తావిస్తూ సమస్యలను వివరిస్తున్నారు. ఎన్నికలకు ముందు అనేక హామీలను గుప్పిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఏమాత్రం పట్టించుకోవటం లేదని వాపోయారు. దీనికి సిపిఎం అభ్యర్థులు స్పందిస్తూ తమను గెలిపిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. గురువారం గుంటూరు జిల్లాలో నిర్వహించిన ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని తెలిపారు. ఈ ఎన్నికల్లో బిజెపికి 200 సీట్లకు మించి రావని వివరించారు. ఈ సారి ఇండియా వేదికదే విజయమని తెలిపారు.

గుంటూరు జిల్లా తాడేపల్లి మండలంలో సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, సిపిఐ గుంటూరు ఎంపి అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన రోడ్ షోలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఉండవల్లి సెంటర్ నుంచి ప్రారంభమైన రోడ్ షో కెఎల్‌రావు కాలనీ, సీతానగరం, ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంతాల్లో సాగింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో వి.శ్రీనివాసరావు, అభ్యర్థి జొన్నా శివశంకరరావు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఉండవల్లి సెంటర్‌లో జరిగిన సభలో వి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును బిజెపి తీసుకొస్తే.. దానికి రాష్ట్రంలోని టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు మద్దతు తెలపడం దారుణమన్నారు. బిజెపితో కలిసి ఆ మూడు పార్టీలు రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పాలకుల వద్ద తాకట్టు పెట్టాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత టిడిపి ప్రభుత్వంలో రెండు లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అంకెలతో సహా వివరించారు. తాము అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని లోకేష్ చెప్పడం యువతను మోసం చేయడమేనన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన పాపం వైసిపి, టిడిపిలదేనని విమర్శించారు. చంద్రబాబు అమరావతి పేరుతో సింగపూర్ గ్రాఫిక్స్ చూపించి మోసం చేశారన్నారు. ల్యాండ్ పూలింగ్ పేరుతో 33,500 ఎకరాలు రైతుల నుంచి తీసుకుని వారికి చుక్కలు చూపించారని తెలిపారు. జగన్ మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాటకు తెరలేపారని విమర్శించారు. విభజన హామీలు అమలు జరపకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో ఎందుకు జత కట్టారో చెప్పాలని ఆ పార్టీలను నిలదీశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై పోరాడే నాయకులను చట్టసభలకు పంపాలని కోరారు.

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం సంతలో జరిగిన ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి మండంగి రమణతో కలిసి సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బారావమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బారావమ్మ మాట్లాడుతూ ఆదివాసుల హక్కులను కాలరాస్తూ చట్టసభల్లో నల్ల చట్టాలు తీసుకొచ్చిన బిజెపిని, దానికి మద్దతిచ్చిన పార్టీలను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. గిరిజన బతుకులు బాగుపడాలంటే, హక్కులు, చట్టాలకు రక్షణ ఉండాలంటే అసెంబ్లీలో ప్రశ్నించే వ్యక్తి ఉండాలని అన్నారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో రంపచోడవరం అభ్యర్థి లోతా రామారావు ఎన్నికల ప్రచారం చేపట్టారు. గుండువారిగూడెం వద్ద ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ జెండా ఊపి ప్రారంభించారు. డప్పు వాయిద్యాలు, ప్రజానాట్యమండలి కళాకారుల ప్రదర్శనలతో ఆయన ప్రచారం ఉత్సాహంగా సాగింది. గిరిజనుల సమస్యలపై సిపిఎం నిర్వహించిన పోరాటాలను వివరించారు. తనను గెలిపించాలని కోరారు. జికె.వీధి మండలం రింతాడ పంచాయతీ పెదపాడు, దుచ్చెరపాలెం గ్రామాల్లోనూ, కొయ్యూరు మండలంలోనూ సిపిఎం అరకు పార్లమెంట్ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స ప్రచారం నిర్వహించారు. గిరిజన చట్టాల అమలుకు తనను గెలిపించాలని కోరారు. విశాఖలోని జివిఎంసి 70వ వార్డు పరిధిలోని దశమకొండ, చిట్టినాయుడు కాలనీ, చట్టివానిపాలెం కాలనీల్లో గాజువాక అభ్యర్థి ఎం.జగ్గునాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

నెల్లూరు 4, 6, 7 డివిజన్ పరిధిలోని శెట్టిగుంట రోడ్డు, లక్ష్మీనగర్ తదితర ప్రాంతాల్లో నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్ ఎన్నికల ప్రచార నిర్వహించారు. తనను గెలిపిస్తే నగరంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని, విజయమహల్ రైల్వే గేటు ప్రాంతంలో బ్రిడ్జి ఏర్పాటు చేస్తానని, డంపింగ్ యార్డును దొంతాలి ప్రాంతానికి తరలించి ఆ ప్రాంతంలో చిల్డ్రన్స్ పార్కు ఏర్పాటుకు కృషి చేస్తానని, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవాలని కొందరు వ్యక్తులు చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకున్నానని హామీ ఇచ్చారు. ప్రచారంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నూరు భాస్కరయ్య పాల్గొన్నారు.

విజయవాడ 29వ డివిజన్, మధురా నగర్, సాయిబాబా కాలనీ, నేతాజీ కాలనీ, కాలవకట్ట, కొబ్బరితోట తదితర ప్రాంతాల్లో సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్ బాబూరావు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం సామాన్యుల భూములను భక్షించేదిగా ఉందన్నారు. ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నామని చెప్తున్న టిడిపిలో చిత్తశుద్ధి కొరవడిందన్నారు. ఈ సదర్భంగా సెంట్రల్ నియోజకవర్గ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు.

కృష్ణా జిల్లా విజయవాడ రూరల్ మండలం గూడవల్లి, నిడమానూరు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, రామవరప్పాడు గ్రామాల్లో గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు ప్రచారం నిర్వహిస్తూ.. ఈ నెల 8న గన్నవరంలో జరిగే సిపిఎం అగ్రనేత సీతారాం ఏచూరి బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. భారత రాజ్యాంగానికి ముప్పుగా మారిన ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. దేశ సంపదను అదానీ, అంబానీకి దోచిపెడుతున్న ప్రధాని మోదీకి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

ఇండియా వేదికదే గెలుపు

- ఏపికి ప్రత్యేక హోదాపై తొలి సంతకం
- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమావేశంలో మాట్లాడుతున్న మాణిక్యం ఠాగూర్

దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక విజయకేతనం ఎగురవేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ అన్నారు. గురువారం విజయవాడలోని ఆంధ్రరత్నభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగానే ఎపికి ప్రత్యేక హోదా ప్రకటన ఉత్తర్వులు పైనే తొలిసంతకం చేస్తారని చెప్పారు. రాష్ట్రంలో త్వరలో రాహుల్‌గాంధీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని, ఒకటి రెండు రోజుల్లో షెడ్యూల్ ఖారారవుతుందని వెల్లడించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ ఎన్నికల్లో రెండు కార్పొరేట్ పార్టీలను (అంబానీ, అదానీ పార్టీలు) ఎదుర్కొంటున్నామని చెప్పారు. డబ్బులతో ఓటర్లను ప్రలోభపెట్టి ఎలాగైనా గెలవాలని చూస్తున్నారన్నారు. , కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండి డబ్బు పంపకాలను ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై వైసిపి, టిడిపిలు కనీసం తమ మేనిఫెస్టోలో ప్రకటించలేదని ఆయన విమర్శించారు..పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎపి వ్యవహారాల జనరల్ సెక్రటరీ మయప్పన్, కేంద్ర పరిశీలకులు మనోజ్ చౌహాన్, బి.శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.ఎన్.రాజా, కొలనుకొండ శివాజీ, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి వల్లూరు భార్గవ్, నరహరశెట్టి నరసింహారావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

బిజెపి మళ్లీ అధికారంలోకొస్తే ఆర్‌టిపిపి ప్రయివేటీకరణే

- ఎన్నికల ప్రచారంలో పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల

మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

ప్రజాశక్తి-వైఎస్‌ఆర్ జిల్లా యంత్రాంగం

రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఆర్‌టిపిపి)ని కూడా ప్రయివేటీకరించాలని బిజెపి ప్రభుత్వం చూస్తోందని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల అన్నారు. అదానీ, అంబానీలకు కట్టబెట్టేందుకు మోడీ సర్కారు కుట్రలు పన్నుతోందని విమర్శించారు. వైఎస్‌ఆర్ జిల్లా జమ్మలమడుగు నియోజవకర్గంలోని పెద్దముడియం, జమ్మలమడుగు, ముద్దనూరు, ఎర్రగుంట్ల మండలాల్లో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభల్లో షర్మిల మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మళ్లీ అధికారంలో వస్తే ఆర్‌టిపిపిని మాయం చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు, జగన్ అధికారంలో వచ్చినా ఇదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. థర్మల్ ప్లాంట్‌లో ఉన్న రెండు వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని ఐదేళ్ల క్రితం జగన్ పాదయాత్రలో హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక అది మరిచిపోయారని పేర్కొన్నారు. ఇక్కడ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు వింటుంటే కన్నీళ్లు వస్తున్నాయని తెలిపారు.

ఏడెనిమిది వేల రూపాయల జీతంతో బతుకుతున్నారని తెలిపారు. ఇతర రాష్ట్రాల వారికి రెగ్యులర్ ఉద్యోగాలు ఇస్తూ ఇక్కడి వారిని మరిచిపోవడం ఎంత అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని వైఎస్‌ఆర్ అనుకున్నారని, ఆయన మరణం తర్వాత అది కాస్తా అటకెక్కిందని తెలిపారు. చంద్రబాబు ఒకసారి శంకుస్థాపన చేస్తే జగన్ రెండుసార్లు చేశారని పరిశ్రమ మాత్రం కార్యారూపం దాల్చలేదని విమర్శించారు. చంద్రబాబు, జగన్ ముఖ్యమంత్రులుగా ఉండి కనీసం రాజధాని కూడా కట్టలేకపోయారని పేర్కొన్నారు. ప్రత్యేక హోదా పదేళ్లు ఇస్తామని బిజెపి మోసం చేస్తే చంద్రబాబు, జగన్ మిన్నకుండిపోయారని తెలిపారు. న్యాయం కోసం సునీత తొక్కని గడప లేదన్నారు. తమ పక్కన న్యాయం ఆ పక్కన అధర్మం ఉందన్నారు. కడప ప్రజలు ఏ వైపు నిలబడతారో ఆలోచన చేయాలని అభ్యర్థించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాకీ, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీకీ, రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఇండియా వేదిక అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం వైఎస్‌ఆర్ జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్, జమ్మలమడుగు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాముల బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పరిశీలకులు ప్రసాద్, నాయకులు వెంకటస్వామి, మద్రిప్రకాశం, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బెల్లం మనోహర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, సిపిఎం జమ్మలమడుగు పట్టణ కార్యదర్శి గోపాల్‌దాస్ యేసుదాసు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

పోలింగ్ సమయం పెంచాలి : టిడిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలంగాణలో మాదిరిగా రాష్ట్రంలో కూడా పోలింగ్ సమయాన్ని సాయంత్రం 6 గంటల వరకు పెంచాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అదనపు అధికారి హరీంద్రప్రసాద్‌ను కలిసి టిడిపి కోరింది. విశాఖపట్నంలో పోలీస్ వాహనంలోనే ఓటర్లకు పంచిపెట్టడానికి డబ్బులు సరఫరా చేశారని సచివాలయంలో గురువారం ఆ పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ జగన్ సేవలో తరించాలనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి వృద్ధులపై కక్షగట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, పార్టీ నేతలు మద్రెడ్డి రాజశేఖర్ రెడ్డి, అఖిల్, మన్నవ సుబ్బారావు, బండారు వంశీకృష్ణ తదితరులు ఉన్నారు.

ఉద్యోగులను ప్రలోభపెడుతున్న జగన్: అశోక్ బాబు

ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లను కొట్టేయడానికి జగన్ ప్రలోభాలకు తెరలేపారని ఎమ్మెల్సీ అశోక్ బాబు విలేకరుల సమావేశంలో విమర్శించారు. ఐదేళ్లు ఉద్యోగులను ఏడిపించి నేడు గిఫ్ట్‌లు, కూపన్‌లు ఇస్తున్నారని ఆరోపించారు. జగన్ పాలనలో ముస్లింలపై దాడులు పెరిగాయని టిడిపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫి విమర్శించారు. జగన్ పాలనలో అడ్డు అదుపు లేకుండా అక్రమ ఇసుక దందా నడిచిందని మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ విమర్శించారు. బ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి, భద్రతా అనే మూడు ప్రామాణికాలపై మానిఫెస్టో రూపకల్పన జరిగిందని టిడిపి నేత బుచ్చిరాంప్రసాద్ అన్నారు.

కార్పొరేట్లకు లాభాలు..
సామాన్యులకు భారాలు

బిజెపి హయాంలో జరుగుతున్నదిదే..
రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు
ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని పిలుపు

ప్రజాశక్తి - పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

బిజెపి హయాంలో దేశ సంపద కార్పొరేట్ల పరమవుతోందని, ప్రజలపై పన్నులు, ధరల భారాలు విపరీతమవుతున్నాయని రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. అదానీ, అంబానీ వంటివారిని మరింత కోటీశ్వరులను చేస్తూ, ప్రజలకు ద్రోహం చేస్తున్న బిజెపిని ఈ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తోందని తెలిపారు. రైతాంగం, కార్మికులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా మార్చివేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో 1/70 చట్టానికి తూట్లు పొడుస్తూ గిరిజనుల భూములను వివిధ ప్రాజెక్టుల పేరిట కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని తెలిపారు. దీనిని నిలువరించకపోతే గిరిజనుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని వివరించారు. రాజ్యాంగ విలువలకు బిజెపి సర్కారు తిలోదకాలిస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో దేశ భవిష్యత్తును కాపాడుకోవాలంటే ప్రజలు కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిందేనన్నారు. బిజెపితో జతకట్టిన టిడిపి కూటమిని, మోడీకి అన్ని రకాలుగా సహకరిస్తున్న వైసిపిని ఓడించాలని పిలుపునిచ్చారు.

గిరిజనులకు, ప్రజాస్వామ్య విలువలకు అండగా నిలబడే సిపిఎం అరకు ఎంపి అభ్యర్థి పి అప్పలనర్సను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై, కాంగ్రెస్ పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి శతక బుల్లిబాబును హస్తం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వాన్ని కూలదోసి రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ఇండియా వేదికను గెలిపించుకోవడం ఎంతో అవసరమని ప్రజలు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ కె విజయరావు, భారత్ బచావో నాయకులు, మాజీ ఐఎఎస్ అధికారి శ్రీనివాస్, రంగారెడ్డి, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ అజశర్మ, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్యపడాల్ పాల్గొన్నారు.

పేజాప్‌కు సెలెంట్ మోడల్ బ్యాంక్ అవార్డు

ముంబయి : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తన మొబైల్ యాప్ పేజాప్ సెలెంట్ మోడల్ బ్యాంక్ అవార్డును అందుకున్నట్లు తెలిపింది. పేమెంట్ ఇన్నోవేషన్ కేటగిరీలలో ఈ గుర్తింపును దక్కించుకున్నట్లు పేర్కొంది. బ్యాంకింగ్‌లో సాంకేతికత వినియోగంలో అత్యుత్తమ అభ్యాసాలను గుర్తించి, ప్రోత్సహించేందుకు సెలెంట్ వార్షిక మోడల్ బ్యాంక్ అవార్డులను అందిస్తుంది. ప్రపంచంలోని 36 దేశాల నుంచి 140 పైగా నామినేషన్ల రాగా, 19 విజేతలలో పేజాప్ ఒకటిగా నిలిచిందని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రవి సంతానం తెలిపారు.

ఇసుజు నుంచి 'లైఫ్‌స్టైల్ పికప్' మోడల్స్



చెన్నయ్ : ఇసుజు మోటార్స్ ఇండియా కొత్తగా మార్కెట్లోకి లైఫ్‌స్టైల్ పికప్ మోడల్స్‌ను విడుదల చేసినట్లు తెలిపింది. ఇందులో మరింత ఆకర్షణీయమైన పిక్ అప్ కల్ట్ అవతార్‌లో వి క్రాస్ జెడ్ ప్రెస్టీజ్‌ను పరిచయం చేసినట్లు పేర్కొంది. చెన్నయ్ ఎక్స్‌షోరూం వద్ద విక్రాస్ జడ్ ప్రారంభ ధరను రూ.25,51,700గా, విక్రాస్ ప్రెస్టిజ్ దరను రూ.26,91,700గా ప్రకటించింది. ఇవి కొండ ప్రాంతాల్లోనూ గంటకు 4-30 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలవని తెలిపింది.

అదానీ ఎంటర్‌ప్రైజెస్ లాభాల్లో 37% పతనం

న్యూఢిల్లీ : గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ నికర లాభాలు 37.63 శాతం పతనమై రూ.450.58 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.722.48 కోట్ల లాభాలు సాధించింది. కాగా డిసెంబర్ త్రైమాసికంలోని రూ.1,888.45 కోట్ల లాభాలతో పోల్చితే గడిచిన క్యూ4లో ఏకంగా 78.14 శాతం క్షీణత చోటు చేసుకుంది. కాగా.. కంపెనీ మొత్తం ఆదాయం 1.08 శాతం పెరిగి రూ.29,630 కోట్లకు చేరింది. 2022-23 మార్చి త్రైమాసికంలో రూ.29,311 కోట్ల ఆదాయం నమోదు చేసింది.

"అదానీ ఎంటర్‌ప్రైజెస్ భారత్‌లో ప్రధాన వ్యాపార సంస్థగానే కాకుండా, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ప్రపంచ అగ్రగామిగా కూడా తన స్థానాన్ని మరోసారి ధవీకరించింది. పనితీరు, సమర్థవంతమైన మూలధన ప్రవాహ నిర్వహణ కలిగి ఉంది." అని అదానీ గ్రూపు ఛైర్మన్ గౌతమ్ అదానీ పేర్కొన్నారు. 2023-24లో మొత్తంగా 31.04 శాతం పెరుగుదలతో రూ.3,240.78 కోట్ల నికర లాభాలు సాధించింది. 2022-23లో రూ.2,472.94 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.1,28,734 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. గడిచిన 2023-24లో 23.65 శాతం క్షీణించి రూ.98,281.51 కోట్లకు పరిమితమయ్యింది. ప్రతీ రూ.1 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్‌పై రూ.1.3 మధ్యంతర డివిడెండ్‌ను ఆ కంపెనీ బోర్డు ప్రతిపాదించింది. 2024 జూన్ 30న కంపెనీ వార్షిక సాధారణ సమావేశం (ఎజిఎం) నిర్వహించనున్నట్లు తెలిపింది. గురువారం బిఎస్ఇలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ 0.56 శాతం తగ్గి రూ.3,037.15 వద్ద ముగిసింది.

అదరగొట్టిన కోల్ ఇండియా

- క్యూ4 లాభాల్లో 26% వృద్ధి

కోల్‌కత్తా : ప్రభుత్వ రంగంలోని కోల్ ఇండియా ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు సాధించింది. వివిధ ఎజెన్సీల అంచనాలకు మించి నికర లాభాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) జనవరి నుంచి మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 26 శాతం వృద్ధితో రూ.8,682 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. 2022-23 ఇదే క్యూ4లో రూ.6,869.5 కోట్ల లాభాలు ప్రకటించింది. ఓపెన్ కాస్ట్ మైనింగ్ పెంచుకోవడంతో పాటు వ్యయాలను తగ్గించడంతో గడిచిన త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను సాధించింది.

దేశంలోని మొత్తం బొగ్గు ఉత్పత్తిలో ఈ పిఎస్‌యు 80 శాతం వాటాను కలిగి ఉంది. కాగా.. గడిచిన క్యూ4 కంపెనీ రెవెన్యూ 2 శాతం పెరిగి రూ.37,410 కోట్లకు చేరింది. ఏడాదిక్రితం ఇదే సమయంలో రూ.38.152 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. 2023-24కు గాను తుది డివిడెండ్ కింద ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.5 డివిడెండ్‌ను అందించడానికి ఆ కంపెనీ బోర్డు ప్రతిపాదించింది. క్రితం ఆర్థిక సంవత్సరంలో కోల్ ఇండియా మొత్తం లాభాలు 18 శాతం పెరిగి రూ.37,402 కోట్లకు చేరాయి. 2022-23లో రూ.31,763 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో కంపెనీ రెవెన్యూ రూ.1.38 లక్షల కోట్లుగా ఉండగా.. గడిచిన 2023-24లో 3 శాతం పెరిగి రూ.1.42 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది.

8 నుంచి ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒ

న్యూఢిల్లీ : ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) మే 8 నుంచి ప్రారంభం కానుందని ఆ సంస్థ తెలిపింది. 10న ముగియనున్న ఈ ఇష్యూలో రూ.3,000 కోట్లు సమీకరించాలని కంపెనీ నిర్దేశించుకుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 7న ఇష్యూ ప్రారంభం కానుంది. ఈ ఇష్యూ వివరాలను గురువారం బ్లాక్‌స్టోన్ సీనియర్ అధికారులు అమిత్ దీక్షిత్, ముకేష్ మెహతా, ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ ఎండి రిషి ఆనంద్ మీడియాకు వెల్లడించారు. ఈ ఇష్యూలో భాగంగా రూ.1,000 కోట్ల విలువైన తాజా షేర్లను జారీ చేయడంతో పాటు ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో ప్రమోటరు బిసిపి టోప్కో 7 పిటిఇ లిమిటెడ్ రూ.2,000 కోట్ల విలువైన షేర్లను విక్రయించనుంది. ప్రస్తుతం ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్‌లో బ్లాక్‌స్టోన్ గ్రూపునకు చెందిన బిసిపి టోప్కోకు 98.72 శాతం, ఐసిఐసిఐ బ్యాంక్‌కు 1.18 శాతం చొప్పున వాటాలున్నాయి.

గూగుల్‌లో పైథాన్ టీమ్‌కు ఎసరు

- 200 మందిపై వేటు

న్యూయార్క్ : టెక్ దిగ్గజం గూగుల్‌లో ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. వ్యయ నియంత్రణలో భాగంగా పైథాన్ టీమ్ మొత్తాన్ని ఎత్తేసింది. దీంతో 200 మంది ఉద్యోగులను ఇంటికి పంపించిందని సమాచారం. వీరిలో కాలిఫోర్నియా, సన్నీవేల్‌లోని ఆఫీసుల్లోని ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఉద్యోగులు కూడా ఉన్నారు. అమెరికా వెలుపల చౌకగా ఉద్యోగులు లభిస్తుండటంతో ఈ పోజిషన్లను భారత్, మెక్సికోకు బదిలీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పైథాన్, ఫ్లట్టర్, డార్ట్‌లపై పనిచేసే బృందాల్లోని చాలా మందిపై వేటు వేసింది. వారికి కంపెనీలోనే ఇతర ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించామని గూగుల్ అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు టెక్ రంగంలోని పలు కంపెనీల్లో 70వేల పైగా ఉద్యోగాల ఊడాయి.

వెలువడినది


వెల : 20/-

నయవంచన
10 సంవత్సరాల నిరంకుశలపాలన
10 దారుణ మోసాలు

చరిత్రలో ఇప్పటివరకూ ఏ కేంద్ర ప్రభుత్వమూ చేయనంత ద్రోహం బి.జె.పి. ప్రభుత్వం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసింది. బి.జె.పి. చేసిన దారుణ ద్రోహాల్ని నిలదీయల్సింది పోయి వై.సి.పి.; టి.డి.పి., జనసేన పార్టీలు దానితోనే కుమ్మక్కయ్యాయి. దారుణంగా మోసం చేస్తున్న ఈ పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099057, 9490099059

బ్రాంచీలు
విశాఖపట్నం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కర్నూలు

పౌరసరఫరాల శాఖకు భారీగా సర్కారు బకాయిలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పౌర సరఫరాల సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతోంది. చేసిన ఖర్చులకు నిధులు రాక, ప్రభుత్వం నుంచి సహకారం లేక అప్పుల ఊబిలో చిక్కుకుపోతోంది. కనీసం ప్రభుత్వం నుండి రావాల్సిన సబ్సిడీ నిధులు కూడా రాకపోవడం గమనార్హం. అంతకు మించి భవిష్యత్తులో చేయాల్సిన ఖర్చు, అందుకు కావాల్సిన నిధులు భారీగా ఉండడంతో ఏమిచేయాలో పాలుపోని పరిస్థితికి చేరుకుంది. వచ్చే సెప్టెంబర్ వరకు ఏకంగా 34,393 కోట్లు అవసరమవుతాయని పౌర సరఫరాల సంస్థ అధికారులు చెబుతున్నారు. అయితే అంత సొమ్ము ప్రభుత్వం ఇచ్చే అవకాశం ఏలనది, అప్పులకు వెళ్లాల్సివస్తుందని అంటున్నారు.. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పలు రంగాలకు పౌర సరఫరాల సంస్థ అందించిన బియ్యం, గోధుమలు, చక్కెర, పప్పులు వంటి వాటికి ప్రభుత్వం సబ్సిడీ భరించాలి.

అయితే ఇప్పటివరకు 380 కోట్ల వరకు ప్రభుత్వం నుంచి రాలేదని అధికారులు చెబుతున్నారు. అలాగే వచ్చే సెప్టెంబర్ వరకు మరో 4251 కోట్లు ప్రభుత్వం ఇవ్వాలని వారంటున్నారు. ఇక గత బకాయిలు కూడా భారీగానే ఉన్నాయి. ఇది కాక మరో ఎనిమిది విభాగాల్లో ఏకంగా 22,019 కోట్లు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. ఇందులో బియ్యం సబ్సిడీ బకాయిలు ఏకంగా 12,083 కోట్లు వరకు ఉన్నట్లు చెబుతున్నారు.

అలాగే 2023-24 సంవత్సరానికి కేంద్ర సాయంలో రాష్ట్ర వాటా 105 కోట్లు, పిఎస్ గరీబ్ కల్యాణ యోజన కింద 4028 కోట్లు, సంస్థ తీసుకున్న వేస్ అండ్ మీన్స్ బకాయిలు 4326 కోట్లు, ఐసిడిఎస్ నుంచి 603 కోట్లు, విద్యాశాఖ నుంచి 578 కోట్లు, తుపానులు, గిరికానుక, కొవిడ్ సమయాల్లో చేసిన నిత్యావసరాల సరఫరా కింద 112 కోట్లు, ఇతర సంక్షేమ శాఖల నుంచి 183 కోట్లు రావాల్సి ఉందని సంస్థ అధికారులు చెబుతున్నారు.

ధాన్యం సేకరణకే రూ. 4,406 కోట్లు

కాగా ధాన్యం సేకరణ, రవాణా, ఇతర సేకరణ అంశాలకు రూ. 5,425 కోట్లు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. ఇందులో ఒక్క ధాన్యం సేకరణకే 4,406 కోట్లు కావాల్సి ఉంటుందని చెబుతున్నారు. అలాగే 2 శాతం మార్కెట్ రుసుము, కూలీలకు చెల్లింపులు, రవాణా, వడ్డీలు. మిల్లుల ఛార్జీలు, పాలనా వ్యయం, గన్నీ సంచుల కొనుగోలు, సరుకు నిల్వ వంటి ఇతర రంగాలకు మరికొంత నిధులు అవసరమవుతాయి. గత ధాన్యం సేకరణలో రైతులు, మార్కెటింగ్ శాఖ, ఇతర రంగాలకు చెల్లించాల్సింది రూ.2,318 కోట్లవరకు ఉందని అధికారులు చెబుతున్నారు.

ఇప్పటివరకు అప్పులే 36 వేల కోట్లు

మొత్తంమీద బకాయిలు రూ.34 వేల కోట్లు దాటిపోవడంపై పౌర సరఫరాల సంస్థ ఆందోళన వ్యక్తం చేస్తోంది. అలాగే సంస్థ ఇప్పటివరకు తీసుకున్న అప్పులే 36 వేల కోట్ల వరకు ఉన్నాయి. ఈ రుణాలపై ప్రతి నెలా ఏకంగా 280 కోట్ల రూపాయలను వడ్డీగా చెల్లించాల్సి వస్తోంది.